

## అదరగొట్టిన సమంత

టాలీవుడ్ అగ్ర హీరోయిన్ సమంత మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తరుచూ తన రొటీన్ లైఫ్ ఫొటోలను అభిమానులతో పంచుకునే సమంత తాజాగా విడుదల చేసిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో పెద్ద రచ్చనే లేపుతున్నాయి. ప్రస్తుతం మలేసియాలో ఓ గ్రాండ్ రిసార్ట్‌లో వేకేషన్ ఎంజాయ్ చేస్తున్న సమంత అక్కడ ఓ చిన్న పాండ్‌లో బికినిలో స్విమ్ చేస్తూ దిగిన ఫొటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయగా క్షణాల్లోనే తెగ వైరల్‌గా మారాయి.

మరిన్ని సినీ ముచ్చట్లు సినిమా పేజీలో

## యూట్యూబర్ షణ్ముఖ్‌కు నోటీసులు జారీ



వివరాలు 2 లో..

WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఫిబ్రవరి 25, 2024 | సంపుటి - 20 | సంచిక 165 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ఫర్నిచర్ లో రాయల్ క్వాలిటీలో క్రెడిబుల్

### ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న రాయల్ ఓక్ టెక్స్ టైల్స్

### దేశవ్యాప్తంగా 166 ,రాష్ట్రంలో 25 స్టోర్లు

### అంతర్జాతీయ వెరైటీలతో కొత్తగూడెంలో కొత్త స్టోర్

### స్టోర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కూనంనేని



**ఖమ్మం బ్యూరో: ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్ ):**
ప్రముఖ ఫర్నిచర్ సంస్థ రాయల్ ఓక్ క్వాలిటీలో రాష్ట్ర,దేశ,ప్రపంచ స్థాయిలో ఎంతో క్రెడిబిలిటీ సాధించిందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావు కితాబిచ్చారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కొత్తగూడెం కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సంస్థ 25 వ స్టోర్ ను శనివారం ఆయన ముఖ్యాతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక, లగ్జరీ సమర్థవంతమైన ఫర్నిచర్ తో కూడిన ఈ తరహా అంతర్జాతీయ స్థాయి సంస్థ తన బ్రాంచిని స్థానికంగా ప్రారంభించడం జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఇందుకు గాను రాయల్ ఓక్ బృందానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.అనంతరం సంస్థ చైర్మన్ విజయ సుబ్రమణ్యం మాట్లాడుతూ కస్టమర్లకు సరసమైన ధరలలో నాణ్యమైన ఫర్నిచర్ అందించాలన్నదే రాయల్‌ఓక్ ప్రత్యేక నిబద్ధతని తెలిపారు. తరువాయి 2లో..

# మహాజాతర విజయవంతం

## మేడారానికి భక్తులు వస్తూనే ఉంటారు

- అధికారులు కూడా ఇక్కడే ఉంటారు
- తక్కువ సమయంలో విజయవంతం చేశాం
- మీడియా సమావేశంలో మంత్రి సీతక్క

**ములుగు,ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):**
చిన్నచిన్న ఘటనలు మినహా జాతర విజయవంత మైందని మంత్రి సీతక్క అన్నారు. అమ్మవార్ల వన ప్రవేశం కాసేపట్లో జరుగనుంది. వనప్రవేశం పూర్తయినా భక్తుల రద్దీ కొనసాగుతుందని చెప్పారు. ఆదివారం వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని వివరించారు. 4వేల మంది పారిశుధ్య సిబ్బంది విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు. జాతరకు నిధులిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, క్యాబినెట్ మంత్రులకు, సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. 02



మేడారం మహా జాతర విజయవంతమైంది. నాలుగు రోజుల్లో కోటి నలభై లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం వరకు మరింత పెరిగే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. మేడారం జాతర ముగియ నుండడంతో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. తక్కువ సమయంలోనే జాతరకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. శుక్రవారం వరకు 10వేల బస్ ట్రిప్పులు నడిచాయి. గుండె సమస్యతో వృద్ధురాలు, మరో యువతి జాతరలో మృత్యువాత పడ్డారని, మద్యం సేవించి జంపన్న వాగులో పడి ఓ వ్యక్తి మృతి చెందినట్లు వివరాలను వెల్లడించారు.

## స్టేట్ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా చిన్నారెడ్డి

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**హైదరాబాద్,ఫిబ్రవరి24(ఆర్ఎన్):**
తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల కోలాహలం కొనసాగుతోంది. తాజాగా ప్రణాళిక సంఘాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డికి స్టేట్ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ బాధ్యతల్ని అప్పగించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో చోటే దక్కని వారికి నామినేటెడ్ పోస్టులను ఖరారు చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. వనపర్తి నియోజకవర్గం నుంచి ముందుగా చిన్నారెడ్డి పేరును ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చే సమయంలో ఆ సీటును మెఘారెడ్డికి కేటాయించింది. చిన్నారెడ్డికి రాజ్యసభ సీటు ఇస్తారని జోరుగా ప్రచారం సాగింది. కానీ అనూహ్యంగా స్టేట్ ప్లానింగ్ కమీషన్ వైస్ చైర్మన్ బాధ్యతల్ని కట్టబెట్టింది కాంగ్రెస్ పార్టీ.మూడు రోజుల క్రితమే ఆర్థిక సంఘాన్ని కూడా నియమించింది సీఎం రేవంత్ సర్కార్. తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ గా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను ప్రభుత్వం నియమించింది. కమిషన్ సభ్యులుగా ఎం. రమేశ్, సంకేపల్లి సుధీర్ రెడ్డి, మాలోత్ నెహ్రూ నాయక్‌లను నియమించారు. వీరు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు.

## పాక్‌పై ఇరాన్ సైనిక దాడి

### రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం




**బలూచిస్తాన్,ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):**
ఇరాన్ పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాకిస్థాన్ భూభాగంలో ఇరాన్ మరోసారి సైనిక దాడిని నిర్వహించింది. ఇరాన్ సైనిక బలగాలు ప్రముఖ 'జైష్ అల్ అదిల్' మిలిటెంట్ గ్రూప్ కమాండర్ ఇస్మాయిల్ షాబక్ష్ పాకిస్తాన్ భూభాగంలో హత్య చేశారు. తరువాయి 2లో..



## కాంగ్రెస్ గూటికి డిప్యూటీ మేయర్ శ్రీలత

### బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా

**హైదరాబాద్,ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):**
జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆ పార్టీకి.. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. బీఆర్ఎస్ నాయకులు వరుసగా పార్టీని వీడటం గమనార్హం. ఫిబ్రవరి 13న తార్నాక డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన విషయం తెలిసింది. గత కొంత కాలంగా బీఆర్ఎస్‌తో అసంతృప్తిగా ఉన్న డిప్యూటీ మేయర్ శ్రీలత రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆ పార్టీలోకి చేరనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేతలకు రాజీనామ సమర్పించినట్లు తెలుసుంది. శ్రీలతతో పాటు బీఆర్ఎస్ నాయకులు మరో ఆరు మంది కాంగ్రెస్‌లోకి చేరనునట్లు సమాచారం.లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపునుంచి బరిలో నిలిచేందుకు శ్రీలత సిద్ధమైనట్లు సమాచారం. అందులో భాగంగానే సికింద్రాబాద్ టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తున్నపట్టికీ.. దీనిపై ఎలాంటి స్పష్టత రాలేదు. భవిష్యత్తులో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. 02

## తిరుపతి అభివృద్ధికి టీటీడీ సంపూర్ణ సహకారం

### టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి వెల్లడి



**అమరావతి,ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):**
తిరుపతి అభివృద్ధికి టీటీడీ సంపూర్ణ సహకారం అందిస్తుందని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడారు. తిరుపతి ఆవిర్భావ దినోత్సవాన్ని మూడోసారి నిర్వహించుకుంటున్న తరుణంలో అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. తిరుపతి నగరాన్ని కూడా తిరుమల తరహాలో సుందరంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఆధ్యాత్మిక వాతావరణం కూడా ఉండాలన్న ఉద్దేశంతోనే టీటీడీ ద్వారా తిరుపతిని కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు.తిరుపతి అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. తిరుపతిని ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని ఆయన చెప్పారు. ప్రపంచ నలుమూలల నుంచి, దేశ నలుమూలల నుంచి తిరుమలకు తిరుపతి మీదుగా వెళ్తారన్నారు. ఈ కారణంగానే తిరుపతిలో మంచి వాతావరణం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు.

## ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

### భక్తులతో నిండిన ట్రాక్టర్ ట్రాలీ బోల్తా

### ఏడుగురు చిన్నారులు సహా 15 మంది మృతి

**కాసిగంజ్,ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):**
ఉత్తరప్రదేశ్‌లోని కాస్‌గంజ్ జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. పాటియాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని దర్యాగంజ్‌లోని చెరువులో భక్తులతో నిండిన ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడిరది. ఈ ప్రమాదంలో 7 మంది చిన్నారులు సహా 15 మంది మరణించారు. ట్రాక్టర్ ట్రాలీలో 30 మందికి పైగా భక్తులు ప్రయాణిస్తున్నారు. ఈ భక్తులందరూ మాఘ పౌర్ణమి సందర్భంగా కదర్‌గంజ్ ఘాట్‌లో గంగాస్నానం చేసి తిరిగి వస్తున్నారు. ట్రాక్టర్ ట్రాలీ ఒక్కసారిగా బోల్తా పడడంతో పెను ప్రమాదం జరిగింది. ఘటన అనంతరం డీఎం, ఎస్పీ సహా సీనియర్ పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తరువాయి 2లో..


## ప్రజాప్రతినిధుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

### వీఐపీల డ్రైవర్లకు ఫిట్ నెస్ పరీక్ష నిర్వహిస్తాం

### మంత్రి పొన్నం కీలక ప్రకటన

**హైదరాబాద్,ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):**
చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా గెలిచిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఊహించని రీతిలో కారు ప్రమాదానికి గురై మరణించింది. ఈ ఘటన అందరినీ దిగ్భ్రాంతి గురి చేసింది. తన తండ్రి సాయన్న మరణించిన సంవత్సరానికి ఆమె కూడా ప్రాణాలు వదలటం మరింత కలిచివేసింది. అయితే ఈ ప్రమాదానికి కారణం. తరువాయి 2లో..

## ముంబయి ఇండియన్స్ సూపర్ విక్టరీ




వివరాలు స్పోర్ట్స్ పేజీలో

# అభ్యర్థుల ఎంపికపై బీజేపీ ఫోకస్

### 100 మంది అభ్యర్థులతో తొలి జాబితా సిద్ధం!

### ఫిబ్రవరి 29 విడుదల చేసేందుకు సన్నాహాలు

కేంద్రంలో ముచ్చటగా మూడోసారి అధికార పగ్గాలు చేపట్టాలన్న లక్ష్యంతో సార్వత్రిక ఎన్నికలకు కమలనాథులు సన్నద్ధమవుతున్నారు. ఎన్డీయే కూటమి 400 సీట్లు, సొంతంగా బీజేపీ 370 సీట్లలో విజయం సాధిస్తుందని ఆ నేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు. ఆ దిశగా సార్వత్రిక ఎన్నికలకు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు.

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):**
రానున్న లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మార్చి నెలలో విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అభ్యర్థుల ఎంపికపై బీజేపీ అగ్రనాయకత్వం ఫుల్ ఫోకస్ చేసింది. 100 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. తొలి జాబితా విడుదలకు సంబంధించి ముహూర్తం కూడా ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 29 నాడు బీజేపీ కేంద్ర నాయకత్వం సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచే తమ పార్టీకి చెందిన 100 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించిందట. తరువాయి 2లో..

## బీజేపీ సొంతగా 370 సీట్లు సాధించలేదు

### వచ్చే నెలలో ఎన్నికల షెడ్యూల్

02

### ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, నినాదం న్యూస్**
బీజేపీ మరోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేస్తోంది. ఈసారి బీజేపీనే స్వతహాగా 370 సీట్లను సాధిస్తుందని, ఎన్డీయే కూటమి 400కి మించి సీట్లను గెలుస్తుందని ప్రధాని మోడీతో పాటు కేంద్ర నాయకత్వం చెబుతోంది.ఇదిలా ఉంటే ఓ జాతీయ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 370 సీట్ల సంఖ్య కేవలం పార్టీ కార్యకర్తలకు బీజేపీ నిర్దేశించిన లక్ష్యం మాత్రమే అని అన్నారు. అయితే, ఇది బీజేపీకి ప్రతిష్టాత్మక లక్ష్యమని చెప్పారు.



# ఫర్నిచర్ లో 'రాయల్' క్వాలిటీలో క్రెడిబుల్

**మొదటిపేజీ తరువాయి**

ఆకర్షణీయత, అధిక–నాణ్యతగల విస్తృత శ్రేణి ఫర్నిచర్ కలెక్షన్ నిజంగా అసాధారణమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని ఆయన వివరించారు. ఇందుకోసం తమ బృందం అవిశ్రాంతంగా కృషి చేస్తుందిని చెప్పారు. కొత్తగూడెం,దాని పరిసర ప్రాంతాలు రియల్ ఎస్టేట్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దరిమిలా, స్థానికంగా అనేక మంది డెవలపర్‌లు భారీగా పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను గమనిస్తూ తాము తమ స్టోర్ కోసం కొత్తగూడెంను ఎంచుకున్నట్లు ఛైర్మన్ వివరించారు.తమ స్టోర్ భారతదేశంతో పాటు అమెరికా, ఇటలీ, టర్కీ, మలేషియా తదితర అనేక దేశాలలో విస్తరించి ఉందన్నారు.మేనేజింగ్ డైరెక్టర్ మథన్ సుబ్రమణ్యం మాట్లాడుతూ నాణ్యత,వినియోగదారుని సంతృప్తి కోసం తాము ఎల్లపుడూ అంకిత భావం తో పనిచేస్తామని తెలిపారు. ఈ బ్రాండ్ 5 మిలియన్లకు పైగా కస్టమర్ బేస్ యొక్క జీవనశైలి అవసరాలను తీర్చుతోందన్నారు. రాయల్ ఓక్ దేశవ్యాప్తంగా 200 ల స్టోర్ లను దాటి ప్రస్తుతం బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, ముంబై, కోల్‌కతా, చెన్నై, న్యూఢిల్లీ, ఈశాన్య నగరాలతోపాటు అహ్మదాబాద్ వంటి 117 ఆపై మరిన్ని నగరాల్లో తమ కార్యకలాపాలు నిర్వహిస్తుందోని పేర్కొన్నారు. అంతకు ముందు అతిథులు,ప్రముఖులకు ఫ్రాంచైజ్ బాధ్యులు కిరణ్ ఛబ్రియా, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర స్థాయి బాధ్యులు అంగర నాగేంద్ర బాబులు ఘనంగా స్వాగతం పలుకగా,ప్రత్యేక పూజలు నిర్వహించి , లాంఛనప్రాయంగా రిబ్బన్ కత్తిరించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని అతిథులు ప్రారంభించారు.

# పాక్‌పై ఇరాన్ సైనిక దాడి

**మొదటిపేజీ తరువాయి**

2012లో ఏర్పాటైన 'జైష్ అల్ అదిల్'ని ఉగ్రవాద సంస్థగా ఇరాన్ గుర్తించింది. గత కొన్ని సంవత్సరాలుగా 'జైష్ అల్ అదిల్' ఇరాన్ భద్రతా దళాలపై అనేక దాడులు జరిపింది. డిసెంబరులో సిస్తాన్–బలూచిస్తాన్‌లోని ఒక పోలీసు స్టేషన్‌పై దాడి చేయగా. దాదాపు 11 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయినందుకు జైష్ అల్–అద్ల్ బాధ్యత వహించాడు. ఉగ్రవాద సంస్థకు చెందిన రెండు ప్రధాన కార్యలయాలపై డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ పాకిస్థాన్‌లు పరస్పరం దాడులు జరిపాయి. పాకిస్తాన్, ఇరాన్‌ల భద్రతా సహకారాన్ని విస్తరించడానికి పరస్పరం అంగీకరించాయని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఈ ఒప్పందాన్ని పాక్ విదేశాంగ మంత్రి జలీల్ అబ్బాస్ జిలాండ్ అతని ఇరాన్ కౌంటర్ హోస్సేన్ అమీర్–అబ్దొల్లాహియాన్ పాక్ విదేశాంగ కార్యాలయంలో ప్రకటించారు. ఇరు దేశాలు తమ తమ ప్రాంతాల్లో ఉగ్రవాదంపై పోరుకు, పరస్పరం ఆందోళనలు తగ్గించుకునేందుకు అంగీకరించాయని ఆయన తెలిపారు. హమాస్–ఇజ్రాయెల్ ఘర్షణలతో ఇప్పటికే ఉద్రిక్త సమయంలో ఇరాన్–పాక్ ఘర్షణపై ఆందోళన వ్యక్తమవుతోంది.

# యూట్యూబర్ షణ్ముఖ్‌కు నోటీసులు జారీ

**హైదరాబాద్,ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):**

డ్రగ్స్ కేసులో యూట్యూబర్ షణ్ముఖ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. షణ్ముఖ్ తీసుకున్న డ్రగ్ టెస్ట్‌కు సంబంధించిన నివేదిక పదిరోజుల్లో రానుంది. నివేదిక ఫలితం ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. షణ్ముఖ్ యూట్యూబ్‌లో సాఫ్ట్‌వేర్ డెవలపర్, సూర్య వంటి వెబ్ సిరీస్‌లతో మంచి గుర్తింపు పొందాడు. బిగ్ బాస్ తెలుగు 5 రన్నరప్‌గా నిలిచారు. షణ్ముఖ్ జస్వంత్‌పై డ్రగ్స్ కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరుకావాలని నార్సింగి పోలీసులు సీఆర్‌పీసీ 41 కింద నోటీసులు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. షణ్ముఖ్ తీసుకున్న డ్రగ్ టెస్ట్ రిపోర్టు పదిరోజుల్లో రానున్నాయి. రిపోర్టు ఫలితాల ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.గంజాయితో పట్టుబడిన షణ్ముఖ్ జస్వంత్ న్యాయపరమైన చిక్కుల్లో పడ్డాడు. ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతని సోదరుడు సంపత్ వినయ్‌ని పట్టుకునేందుకు పోలీసులు అతని ఇంటికి వెళ్లగా ఈ ఘటన చోటుచేసుకుంది. సోదాల్లో షణ్ముఖ్ వద్ద 16 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతని సోదరుడితో పాటు అతడిని అరెస్టు చేశారు.

# కాంగ్రెస్ గూటికి డిప్యూటీ మేయర్ శ్రీలత

**మొదటిపేజీ తరువాయి**

మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి, ఆయన కోడలు రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి ముఖ్యమంత్రిని కలిశారు. త్వరలో వీరిద్దరూ బీఆర్‌ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ చేరనున్నట్లు సమాచారం. ఇక ఇప్పటికే పట్నం మహేందర్ రెడ్డి సతీమణి వికారాబాద్ జెడ్పీ ఛైర్మన్ పట్నం సునీతారెడ్డి కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ క్రమంలోనే త్వరలో మరింత మంది కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు క్యూ కట్టనున్నారు.

# లాస్య నందిత మరణ వార్త విని షాక్ అయ్యా

## చంద్రబాబు ఎమోషనల్ ట్వీట్

**అమరావతి :** రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణ వార్త విని షాక్ కు గురి చేసింది అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తండ్రి సాయన్న చనిపోయిన ఏడాదిలోపే ఆమె మృతి చెందడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. ఆమె ముందు ఉజ్వల భవిష్యత్తు ఉండగా.. విధి మరొకటి తలచింది అన్నారు. లాస్య నందిత కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలియజేస్తున్నాను అని ఆయన తెలిపారు. అయితే, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత ఇవాళ తెల్లవారుజామున పటాన్ చెరు దగ్గరలోని ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో సంఘటన ప్రదేశంలోనే మృతి చెందారు. లాస్య నందిత మృతిపై ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి.. అలాగే, మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మాల్లారెడ్డి లు సంతాపం వ్యక్తం చేశారు.

# మహా జాతర విజయవంతం

**మొదటిపేజీ తరువాయి**

మూడు రోజుల్లో దాదాపు కోటి మందికి పైగా భక్తులు సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్నారని అంచనా. తెలంగాణ గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మను దర్శించుకుని నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజు దాదాపు 20 లక్షల మంది భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకోనున్నారని భావిస్తున్నారు. అడవి బిడ్డల జాతరలో అన్నీ తానై నిర్వహించిన మంత్రి సీతక్క జాతర సక్సెస్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. చివరిరోజు సమ్మక్క, సారలమ్మలు వన ప్రవేశానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సమ్మక్క, సారలమ్మ గద్దెలపై కొలువుదీరడంతో శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే వెల్లువలా తరలివచ్చి, భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గంటల తరబడి క్యూలో నిలబడి మరీ అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. పసుపు, కుంకుమ, ఒడిబియ్యం, నిలువెత్తు బంగారం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. కన్నెపల్లి నుంచి సారలమ్మను తీసుకురావడంతో మేడారంలో మహాజాతర ప్రధాన ఘట్టం ఆవిష్కృతమవుతుంది. ములుగు జిల్లా మేడారానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామంలోని చిన్న ఆలయంలో ప్రతిష్టించిన సారలమ్మను జాతరలో మొదటి రోజు సాయంత్రం మేడారంలోని గద్దె వద్దకు చేరుస్తారు. మధ్యాహ్నమే కన్నెపల్లికి చేరుకున్న వడ్డెలు రెండు గంటల పాటు పూజలు చేస్తారు. కన్నెపల్లి గ్రామ ఆడపడుచులు హారతులు ఇచ్చి అమ్మవారిని మేడారానికి సాగనంపుతారు. సారలమ్మ గద్దె పైకి రాకముందే ఏటూర్‌నాగారం మండలంలోని కొండాయి నుండి గోవిందరాజులను, పూనుగొండ్ల నుంచి పగిడిద్ద రాజును అటవీ మార్గం మీదుగా కాలినడకన మేడారానికి తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్టిస్తారు. సారలమ్మ సహా వీరిని తీసుకువచ్చే ముగ్గురు వడ్డెలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. అనంతరం వారి వారి గద్దెలపై ప్రతిష్టింపజేస్తారు. రెండోరోజు సమ్మక్క తల్లి సాయంత్రం గద్దెపైకి వస్తుంది. మొదటగా గిరిజన పూజారులు మేడారం సమీపంలోని చిలుకల గుట్టకు వెళ్ళి వెదురు కర్రలు తీసుకొచ్చి గద్దెలపై పెట్టి పూజిస్తారు. ఆ తర్వాత సమ్మక్క పూజా మందిరం నుంచి పసిడి కుండలను తెచ్చి గద్దెలపై నెలకొల్పుతారు. తర్వాత మళ్ళీ చిలుకల గుట్టకు వెళ్తారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో సమ్మక్కను గద్దెపైకి తీసుకువచ్చే మహాఘట్టం మొదలవుతుంది. తల్లి రూపాన్ని చేతపట్టుకున్న మరుక్షణమే ప్రధాన వడ్డె తన్మయత్వంతో పరుగు పరుగున గుట్ట దిగుతాడు. జిల్లా కలెక్టర్, జిల్లా




ఎస్పీ తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపి వనదేవతకు ఆహ్వానం పలుకుతారు. సమ్మక్క రాకతో మేడారం మొత్తం శివసత్తుల పూనకాలతో హోరెత్తి ఊగిపోతుంది. దారి పొడవునా భక్తుల జన ప్రవాహం సాగుతుంది..అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడంలో భాగంగా జంతు బలులు ప్రారంభమవుతాయి. కుంకుమ భరణిని గద్దెలపైకి చేర్చిన తర్వాత మహా జాతర లాంఛనంగా ప్రారంభమవుతుంది. గద్దెలపైకి సమ్మక్క–సారమ్మ వన దేవతలు ఆసీనులైన మూడో రోజు భక్తులు పోటెత్తుతారు. ముందుగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించిన అమ్మవార్లను దర్శించుకుంటారు. కానుకలు చెల్లిస్తారు. వన దేవతలను ఆడపడుచులుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, చీరె, సారె, పెడతారు. ఒడిబియ్యం పోస్తారు. తలనీలాలు సమర్పించుకుంటారు. ఎత్తు బంగారం నైవేద్యాలుగా పెడతారు. మేడారం మహాజాతరలో నాలుగోరోజు సమ్మక్కను చిలుకల గుట్టకు, సారలమ్మను కన్నెపల్లికి, గోవింద రాజును కొండాయికి, పగిడిద్ద రాజును పూనుగొండ్లకు కాలనడకన తీసుకెళ్తారు. ఇలా దేవతలు వన ప్రవేశం చేయడంతో మహాజాతర ముగుస్తుంది. సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల సమయంలో ఈ క్రతువు ముగుస్తుంది. సమ్మక్క చిలుకల గుట్టపైకి, సారలమ్మ కన్నెపెల్లికి తరలివెళ్ళిన తర్వాత భక్తులు తిరుగు పయనమవుతారు. మళ్ళీ రెండేళ్ళపాటు భక్తులు తల్లుల రాక కోసం వేచి చూస్తుంటారు.

# అభ్యర్థుల ఎంపికపై బీజేపీ ఫోకస్

**మొదటిపేజీ తరువాయి**

ఈ జాబితాలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్లు కూడా ఉండే అవకాశమున్నట్లు సమాచారం. బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ఫిబ్రవరి 29న సమావేశమై..అభ్యర్థుల తొలి జాబితాపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది. అదే రోజు తొలి జాబితా విడుదల కానున్నట్లు తెలుస్తోంది. 543 లోక్‌సభ నియోజకవర్గాల్లో 370 స్థానాల్లో విజయం సాధించాలని, ఎన్డీయే కూటమి 400 స్థానాల్లో విజయం సాధించాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో బీజేపీ కేంద్ర నాయకత్వం వచ్చే గురువారం విడుదల చేయనున్న తొలి జాబితా రాజకీయ వర్గాల్లో ఆసక్తిరేపుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుతం యూపీలోని వారణాసి నియోజకవర్గానికి ప్రాతినిధ్యంవహిస్తున్నారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాని ఇక్కడి నుంచి విజయం సాధించారు. 2014లో ప్రధాని మోదీకి 3.37 లక్షల మెజార్టీ దక్కగా.. 2019 ఎన్నికల్లో అంతకు మించి 4.8 లక్షల మెజార్టీతో మోదీ విజయం సాధించారు. బీజేపీ వృద్ధనేత ఎల్కే అద్వానీ గతంలో ప్రాతినిధ్యంవహిస్తూ వచ్చిన గుజరాత్‌లోని గాంధీ నగర్ నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో అమిత్ షా పోటీ చేసి గెలిచారు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ 370 స్థానాల్లో గెలిచే లక్ష్యంతో పనిచేయాలని గత వారం పార్టీ శ్రేణులకు ప్రధాని నరేంద్ర మోదీ దిశానిర్దేశం చేశారు. రాబోయే 100 రోజులు చాలా కీలకమని స్పష్టంచేశారు. ఈ 100 రోజుల్లో ప్రతి ఓటరు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుడు, ప్రతి సామాజికవర్గానికి చెందిన వ్యక్తి దగ్గరకు వెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్కరి నమ్మకాన్ని చూరగొనాలని.. ఎన్డీయే సీట్లు 400, ఒక్క బీజేపీ సీట్లు 370ని అధిగమించాలని పార్టీ జాతీయ సమ్మేళనంలో ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. అధికార భోగాలు అనుభవించేందుకు కాదు.. దేశానికి సేవ చేసేందుకే మూడోసారి ప్రధాని పీఠంపై కూర్చోవాలని ఉవ్విళ్లూరుతున్నట్లు మోదీ పేర్కొన్నారు.

# ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి**

సహాయక చర్యలు ప్రారంభించారు. పోలీసులు, స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను జిల్లా సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రమాద స్థలం నుంచి మృతదేహాలను బయటకు తీశారు. సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద ఘటనపై ప్రత్యక్ష సాక్షులు మాట్లాడుతూ.. ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడడంతో ఒక్కసారిగా అరుపులు వినిపించాయి. ట్రాలీలో ప్రయాణీస్తున్న వారిలో ఎక్కువగా మహిళలు, పిల్లలున్నారు.మృతుల్లో 8 మంది మహిళలు, 7 మంది చిన్నారులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను తొలుత జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కొంత మంది భక్తుల పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని మరో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన తర్వాత బాధితుల కుటుంబ సభ్యులు రోదనలతో మిన్నంటాయి.కస్గంజ్ రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే క్షతగాత్రులకు తగు చికిత్స అందించాలని జిల్లా అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. కస్గంజ్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత హృదయ విదారకరమని తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతిని చెప్పారు. క్షతగాత్రులందరికీ ఉచిత వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగం అధికారులను ఆదేశించారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని శ్రీరాముడిని ప్రార్థిస్తున్నానని సీఎం యోగి చెప్పారు.ట్రాక్టర్ ట్రాలీలో 30 మంది ప్రయాణిస్తున్నట్లు కస్గంజ్ డీఎం సుధా వర్మ తెలిపారు. 15 మంది చనిపోయారు. క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు. మరికొంత మంది చెరువులో చిక్కుకుపోయి ఉంటారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకోసం ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు చొప్పున ప్రభుత్వం పరిహారం ప్రకటించింది.

# త్వరగా యాదాద్రి పనుల పూర్తి

## అధికారులకు భట్టి ఆదేశాలు

**నల్లగొండ :** యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర మంత్రుల బృందం పవర్‌ప్లాంట్‌ను సందర్శించింది. బేగం పేట నుంచి హెలికాప్టర్లో విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్, ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు చేరుకున్నారు. వీరికి సీఎండీ రిజ్వీ, కలెక్టర్ హరిచందన, ఎస్పీ చందన దీప్తి స్వాగతం పలికారు. ముందుగా ఎa`లాంట్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఎండీ గెస్ట్ హౌస్‌లో ఉన్నతధికారులతో ప్రాజెక్టు పనులపై రివ్యూ చేశారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ..పెండిరగ్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ప్రాజెక్టు పనులకు సంబంధించి నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# ఢిల్లీ, గుజరాత్‌లలో ఆప్ కాంగ్రెస్ ఒప్పందం

## ఢిల్లీలో 3 సీట్లకు కాంగ్రెస్ పోటీ

## గుజరాత్‌లో ఆప్‌కు రెండు సీటు కేటయింపు

**న్యూఢిల్లీ:** ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్, ఆమ్ఆద్మీపార్టీ(ఆప్)ల మధ్య సీట్ల పంపిణీ ఖాయమైంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఢల్లీలో రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఈ మేరకు రెండు పార్టీల మధ్య సీట్ల పంపకం కూడా పూర్తయిందని ఆ పార్టీ నేతలు శనివారం మీడియా సమావేశంలో వెల్లడిరచారు. పొత్తులో భాగంగా ఢల్లీలోని 7 సీట్లలో నాలుగింటిలో ఆప్, మూడిరటిలో కాంగ్రెస్ పోటీ చేయనుంది.న్యూఢల్లీ, దక్షిణ ఢల్లీ, పశ్చిమ ఢల్లీ, తూర్పు ఢల్లీల్లో ఆప్ పోటీ చేయనుండగా చాందినీ చౌక్, నార్త్ ఈస్ట్ ఢల్లీ, నార్త్ వెస్ట్ ఢల్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేయనున్నారు. 2014,2019 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా బీజేపీ ఢల్లీలోని మొత్తం ఏడు సీట్లను కైవసం చేసుకోవడం విశేషం. కేవలం ఢల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా కొన్ని సీట్లను ఆప్‌కు ఇచ్చేందుకు కాంగ్రెస్ ఓకే చెప్పింది.ఇందులో భాగంగా హర్యానాలో ఒకటి, గుజరాత్‌లో రెండు సీట్ల నుంచి కూడా పొత్తులో భాగంగా ఆప్‌కు కాంగ్రెస్ ఆఫర్ చేసింది. ఈ వారంలోనే ఇండియా కూటమిలోని మరో ప్రధాన పార్టీ సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)తో కాంగ్రెస్ సీట్ల పంపకం ఖరారైన విషయం తెలిసిందే. పొత్తులో భాగంగా యూపీలో ఎస్పీ 63, కాంగ్రెస్ 17 చోట్ల పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. అయితే కూటమిలోని మరో పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్ మాత్రం పశ్చిమబెంగాల్‌లోని మొత్తం 42 సీట్లలో తామే పోటీ చేస్తామని చెబుతుండడం ఇండియా కూటమి నేతలను కలవరానికి గురిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీ.. ప్రతిపక్షాల ఇండియా కూటమిలో భాగంగా పలు రాష్ట్రాల్లో సీట్ల పంపకంపై కసరత్తు చేస్తోంది. ఇప్పటికే.. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ, ఢల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీతో సీట్ల సర్దుబాలు కొలిక్కి వచ్చిన విషయం తెలిసిందే. అదే విధంగా గురుజరాత్‌లో సైతం కాంగ్రెస్ పార్టీ ఆప్‌తో సీట్ల పంపకాన్ని ఫైనల్ చేసింది. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ, ఆప్ పొత్తులో భాగంగా పోటీ చేయనున్నాయ. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ.. ఆప్‌కు రెండు సీట్లను ఆఫర్ చేసింది. ఈ మేరకు ఇరు పార్టీలు అధికారికంగా ప్రకటించాయి. అయితే కాంగ్రెస్, ఆప్ పొత్తుపై పలువురు నేతలు స్పందిస్తున్నారు. తాజాగా అహ్మద్ పటేల్ కూతురు ముంతాజ్ పటేల్ ఎక్స్ ' ట్విటర్' వేదికగా స్పందించారు. 'భారుచా జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ కేడర్‌కు క్షమాపణలు తెలుపుతున్నా. కాంగ్రెస్, ఆప్ పొత్తులో భాగంగా భారుచా లోక్‌సభ స్థానం పొందలేక



పోయాం. మీ నిరాశను నేను పంచుకుంటాను. మనమంతా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం. 45 ఏళ్ల అహ్మద్ పటేల్ వారసత్వాన్ని వృథా కానివ్వం' అని ఆమె తెలిపారు. గుజరాత్‌లో పొత్తులో భాగంగా భారుచా లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ.. ఆప్‌కు కేటాయించింది. ఈ క్రమంలో మంతాజ్ ఖాన్ ఆ స్థానంపై ఆశపెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంనే ఆమె తన జిల్లా కేడర్‌కు క్షమాపణలు చెప్పినట్లు చర్చ జరుగుతోంది. మరోవైపు.. అహ్మద్ పటేల్ కుమారుడు ఫైసల్ కూడా స్పందించారు. 'నేను మరోసారి కాంగ్రెస్ అధిష్టానాన్ని కలిసి మాట్లాడుతా. నామినేషన్ వేయడానికి ఇంకా చాలా సమయం ఉంది. అహ్మద్ పటేల్ కుటుంబానికి ఉన్న సెంటిమెంట్‌ను అధిష్టానం అర్థం చేసుకుంటుందని ఆశిస్తున్నా'అని తెలిపారు. 'పార్టీ నిర్ణయంపై కార్యకర్తలు, నేను సంతోషంగా లేము. ఈ నిర్ణయం తీసుకోకూడదని మేము కోరుకున్నాము. కానీ.. కాంగ్రెస్ హైకమాండ్ తీసుకుంది. కావున మేము దాన్ని అనుసరిస్తాం. పార్టీ నిర్ణయాన్ని నేను, కార్యకర్తలం అనుసరిస్తాం?' అని పేర్కొన్నారు.

# టిడిపి,జనసేన తొలిజాబితా విడుదల

**94 టిడిపి,24 జనసేన అభ్యర్థులకు చోటు**

**జనసేనకు 3 లోక్‌సభ స్థానాల కేటాయింపు**

**యువత,మహిళలకు పెద్దపీట వేసిన టిడిపి**

**అమరావతి :** తెలుగుదేశం, జనసేన పార్టీ ల తరపున శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది. తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఒకే వేదికపై నుంచి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. తొలి విడతగా 94 చోట్ల పోటీ చేసే తెదేపా అభ్యర్థుల పేర్లను చంద్రబాబు వెల్లడిరచారు. పొత్తులో భాగంగా జనసేన 24 అసెంబ్లీ స్థానాలు, 3 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనుంది. ఇందులో 5 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను పవన్ ప్రకటించారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు కుప్పం, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ హిందూపురం, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేస్తుండగా, జనసేన ముఖ్య నేత నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి బరిలో నిలబడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలిసి విడుదల చేససిన తొలి విడత అభ్యర్థుల జాబితాలో చాలా విశేషాలు ఉన్నాయంటున్నాయి ఆపార్టీ వర్గాలు. ఇందులో టీడీపీ 94 మందికి ఈ లిస్ట్‌లో చోటు కల్పించగా... 24 స్థానాల్లో పోటీ చేయబోతున్న జనసేన కేవలం ఐదుగురు పేర్లు మాత్రమే వెల్లడిరచింది. మిగతా వారి వివరాలు త్వరాలనే చెబుతామంటున్నారు పవన్ కల్యాణ్.

94 మందితో కూడిన టీడీపీ మొదటి జాబితా పరిశీలిస్తే జాగ్రత్తగా జాబితా విడుదల చేసినట్లు చెబుతున్నారు. అన్ని సామాజిక వర్గాలకు, గతంలో హామీ ఇచ్చినట్టు యువతకు కూడాచోటు కల్పించారు. మహిళలకు తగిన స్థాయిలో స్థానం ఇచ్చారు. టీడీపీ ప్రకటించిన జాబితాలోని 94 మందిలో 23 మంది కొత్తవారికి పోటీ చేసే అవకాశం కల్పించింది. చాలా వేదికలపై యువతు చోటు కల్పిస్తామని చంద్రబాబుతోపాటు లోకేష్ కూడా చెప్పారు. ఈసారి రాజకీయం మనదేనంటూ యువతను ప్రోత్సహించారు. అన్నట్టుగానే ప్రస్తుతం విడుల చేసిన జాబితాలో 23 మందికి స్థానం కల్పించారు. ఈ జాబితాలో 25 నుంచి 35 ఏళ్లు ఉన్న వాళ్లు ఇద్దరు ఉన్నారు. 36 నుంచి 45 మధ్య వయసు కలిపిన నేతలు 22 మంది ఉన్నారు. 46 నుంచి 60 ఏళ్ల వయసు ఉన్న వాళ్లు 55 మందికి చోటు దొరికింది. 60 ఏళ్లకు పైబడిన వాళ్ల సంఖ్య 20గా ఉంది. మొదటి జాబితాలో ప్రకటించిన లిస్ట్‌లో 13 మంది మహిళలకు చోటు దక్కింది. ఈ జాబితాలో పీజీలు చదివిన వారు 28 మంది ఉంటే... డిగ్రీ చదివిన వాళ్లు 50 మంది ఉన్నారు. డాక్టర్లు ముగ్గురు, పీహెచ్‌డీలు చేసిన వాళ్లు ఇద్దరు. ఒకరు ఐఏఎస్ ఆఫీసర్ ఉన్నారు. ఈ జాబితా తయారీలో చాలా అధునాతనమైన పద్దతులను ఉపయోగించి అభ్యర్థులను ఎంపిక చేశామంటున్నారు చంద్రబాబు. కోటీ 3 లక్షల 33 వేల మంది కిపైగా అభిప్రాయాలు తీసుకొని వడపోత జరిగిందన్నారు.

జనసేన అభ్యర్థులు..

- నెల్లిమర్ల– లోకం మాధవి
- అనకాపల్లి– కొణతాల రామకృష్ణ
- రాజానగరం– బత్తుల బలరామకృష్ణ
- కాకినాడ రూరల్– పంతం నానాజీ
- తెనాలి– నాదెండ్ల మనోహర్

తెదేపా అభ్యర్థుల జాబితా..

- ఇచ్ఛాపురం– బెందాళం అశోక్
- టెక్కలి–అచ్చెన్నాయుడు
- ఆమదాలవలస–కూన రవికుమార్
- రాజాం–కోండ్రు మురళి
- కురుపాం – తొయ్యక జగదీశ్వరి
- పార్వతీపురం – విజయ్ బోనెల
- సాలూరు – గుమ్మడి సంధ్యారాణి
- బొబ్బిలి–ఆర్‌ఎస్‌వీకేకే రంగారావు (బేబి నాయన)
- గజపతినగరం – కొండపల్లి శ్రీనివాస్
- విజయనగరం – అదితి గజపతిరాజు
- విశాఖ ఈస్ట్ – వెలగపూడి రామకృష్ణబాబు
- విశాఖ వెస్ట్ – పీజీవీఆర్ నాయుడు
- అరకు – సియ్యారి దొన్ను దొర
- పాయకరావుపేట – వంగలపూడి అనిత
- నర్సీపట్నం – చింతకాయల అయ్యన్నపాత్రుడు
- తుని–యనమల దివ్య
- పెద్దాపురం – నిమ్మకాయల చినరాజప్ప
- అనపర్తి – నల్లిమిల్లి రామకృష్ణ రెడ్డి
- ముమ్మిడివరం – దాట్ల సుబ్బరాజు
- పి.గన్నవరం – రాజేశ్ కుమార్
- కొత్తపేట – బండారు సత్యానంద రావు
- మండపేట – జోగేశ్వరరావు
- రాజమండ్రి సిటీ – ఆదిరెడ్డి వాసు
- జగ్గంపేట – జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ)
- ఆచంట – పితాని సత్యనారాయణ
- పాలకొల్లు – నిమ్మల రామానాయుడు
- ఉండి – మంతెన రామరాజు
- తణుకు – అరిమిల్లి రాధాకృష్ణ
- ఏలూరు – బడేటి రాధాకృష్ణ
- చింతలపూడి – సొంగ రోషన్
- తిరువూరు – కొలికపూడి శ్రీనివాస్
- నూజివీడు – కొలుసు పార్థసారథి
- గన్నవరం – యార్లగడ్డ వెంకట్రావు
- గుడివాడ – వెనిగండ్ల రాము
- పెడన – కాగిత కృష్ణ ప్రసాద్
- మచిలీపట్నం – కొల్లు రవీంద్ర
- పామర్రు – వర్ల కుమార రాజ
- విజయవాడ సెంట్రల్ – బోండ ఉమ
- విజయవాడ ఈస్ట్ – గద్దె రామ్మోహన రావు
- నందిగామ – తంగిరాల సౌమ్య
- జగ్గయ్యపేట – శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య
- తాడికొండ – తెనాలి శ్రవణ్ కుమార్
- మంగళగిరి – నారా లోకేశ్
- పొన్నూరు – ధూళిపాళ్ల నరేంద్ర
- వేమూరు(ఎస్సీ) – నక్కా ఆనంద్‌బాబు
- రేపల్లె – అనగాని సత్యప్రసాద్
- బాపట్ల – వి.నరేంద్ర వర్మ
- ప్రత్తిపాడు(ఎస్సీ) – బూర్ల రామాంజినేయులు
- చిలకలూరిపేట – ప్రత్తిపాటి పుల్లారావు
- సత్తెనపల్లి – కన్నా లక్ష్మి నారాయణ
- వినుకొండ – జీవీ ఆంజనేయులు
- మాచర్ల – జూలకంటి బ్రహ్మానందరెడ్డి
- యర్రగొండపాలెం (ఎస్సీ) – గూడూరి ఎరిక్సన్ బాబు
- పర్చూరు – ఏలూరి సాంబశివరావు
- అద్దంకి – గొట్టిపాటి రవికుమార్
- సంతనూతలపాడు (ఎస్సీ) – బొమ్మాజి నిరంజన్ విజయ్‌కుమార్
- ఒంగోలు – దామచర్ల జనార్దనరావు
- కొండపి – డోలా బాల వీరాంజనేయ స్వామి
- కనిగిరి – ముక్కు ఉగ్రనరసింహారెడ్డి
- కావలి – కావ్య కృష్ణారెడ్డి
- నెల్లూరు సిటీ – పి. నారాయణ
- నెల్లూరు రూరల్ – కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
- గూడూరు (ఎస్సీ) – పాశం సునీల్‌కుమార్
- సూళ్లూరుపేట (ఎస్సీ) – నెలవేల విజయశ్రీ
- ఉదయగిరి – కాకర్ల సురేశ్
- కడప – మాధవిరెడ్డి
- రాయచోటి – మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- పులివెందుల– మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి
- మైదుకూరు – పుట్టా సుధాకర్ యాదవ్
- ఆళ్లగడ్డ – భూమా అఖిలప్రియ
- శ్రీశైలం – బుడ్డా రాజశేఖర్‌రెడ్డి
- కర్నూలు – టీజీ భరత్
- పాణ్యం – గౌరు చరితా రెడ్డి
- నంద్యాల – ఎన్‌ఎండీ ఫరూక్
- బనగానపల్లి – బీసీ జనార్దనరెడ్డి
- డోన్ – కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి
- పత్తికొండ – కేఈ శ్యాంబాబు
- కోడుమూరు – బొగ్గుల దస్తగిరి
- రాయదుర్గం – కాలవ శ్రీనివాసులు
- ఉరవకొండ – పయ్యావుల కేశవ్
- తాడిపత్రి – జేసీ అస్మిత్ రెడ్డి
- శింగనమల (ఎస్సీ) – బండారు శ్రావణి శ్రీ
- కల్యాణదుర్గం – అమిలినేని సురేంద్రబాబు
- రాప్తాడు – పరిటాల సునీత
- మడకశిర (ఎస్సీ) – ఎం.ఈ. సునీల్‌కుమార్
- హిందూపురం – నందమూరి బాలకృష్ణ
- పెనుకొండ – సవిత
- తంబళ్లపల్లె – జయచంద్రారెడ్డి

# సంపాదకీయం

## కాంగ్రెస్ ఢిల్లీ గులామీని వదులుకోవాలి !

తెలంగాణలో కాంగ్రెస్ విజయం అన్నది కేవలం కెసిఆర్ వ్యతిరేకతతోనే అని కాంగ్రెస్ నేతలు ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. అలాగే ప్రజాసంక్షేమంతో పాటు అభివృద్ధి పనులను పరుగులు పెట్టించాలి. నిర్ణయాలు త్వరితంగా తీసుకుంటూనే.. వాటి అమలును కూడా వేగవంతం చేసుకోవాలి. ఈ క్రమంలో కాంగ్రెస్ పెద్దలను అతిగా ఇక్కడ జోక్యం చేసుకోకుండా చూసుకోవాలి. గత వాసనలు వదిలించుకుంటే తప్ప ఇక్కడి రేవంత్ ప్రభుత్వం నిలదిక్కుకోలేదు. ఇక్కడి నిరుద్యోగ యువత, కళాకారులు, మేధావులు, జర్నలిస్టులు, సబ్బండ వర్గాలు తెలంగాణ ఏర్పాటుకు పోరాడారు. ఎందరో ఆత్మార్పణం చేశారు.. వారి పోరాటంతో తెలంగాణ సాకారమయ్యింది. అయితే అది తన ప్రతిభ వల్లనే అని, తను మృత్యుముఖంలోకి వెళ్లి వచ్చానని ప్రకటించుకోవడంతో పాటు, పదేళ్ల పాటు కెసిఆర్ నిరంకుశంగా పాలించారు. విర్రవీగిన పాపానికి మూల్యం చెల్లించారు. దాని ఫలితమే కరిమింగిన వెలగపండులాగా ఇప్పుడు అప్పుల కుప్పలు బయటపడ్డాయి. నాయకుల అవినీతి బయటపడుతోంది. ఈ విషయాలను గుర్తించి ఇచ్చిన హామీల అమలు కోసం చేసే కార్యక్రమంలో కాంగ్రెస్ పెద్దలను పదేపదే పాల్గొనేలా చేయడం వల్ల ప్రజల్లో విమర్శలపాలు కాకతప్పదు. కేవలం ఇక్కడి ప్రజలే తమ హీరోలుగా కార్యక్రమాలతో ముందుకు సాగాల్సి ఉంది. అదే రేవంత్ ప్రభుత్వానికి శ్రీరామరక్ష కానుంది. మల్లికార్జున ఖర్గే మొదలు, రాహుల్, సోనియా, ప్రియాంకలను పార్టీపరంగా ఢిల్లీకి వెళ్లి కలవడం వేరు..అదే పనిగా వారే ఇక్కడి కార్యక్రమాలను నిర్దేశించేలా చేసుకోవడం వల్ల ముప్పు ఉంటుందని గుర్తించాలి. గతంలో ప్రతిపనికి ఢిల్లీకి వెళ్లిన కారణంగానే కాంగ్రెస్ భ్రష్టుపట్టి, ప్రాభవం కోల్పోయింది. గతానుభవాలను బట్టి నడుచుకోవాల్సి ఉంది. అందుకే తెలంగాణ పాలనలో వారికి దూరంగా నిర్ణయాలు జరగాలి. వారి ప్రమేయం పెరిగితే మొదటికే మోసం జరగగలదు. ఇప్పటికే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఢిల్లీ నుంచి పాలన అన్న విమర్శలు వస్తున్నాయి. రేపటి సిలిండర్, గృహజ్యోతి పథకాలను కూడా ఇక్కడి సామాన్యులతో ప్రారంభించి ఉంటే మరింతగా రేవంత్ ప్రతిభ పెరిగేది. ఎందుకంటే ఇండియా కూటమిలో లుకలుకలు ఇక్కడ ప్రభావం పడకుండా చూసుకోవాలి. అవకాశం వస్తే మింగేద్దామన్న రీతిలో బిజెపి, బిఆర్ఎస్ కాచుకుని ఉన్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలలో తాము 400కి పైగా సీట్లు గెలుచుకుని తీరతామని బీజేపీ ప్రకటిస్తోంది. వారసత్వ రాజకీయాలను గట్టిగా వ్యతిరేకిస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఖర్గే ఉన్నా పెత్తనం సోనియా, రాహుల్‌దేనని తెలిసిందే. ఇప్పటికే కూటమి నుంచి నితీశ్ వైదొలిగారు. నీరసపడిన కాంగ్రెస్ ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. యూపిలోని అమేథీని ఇప్పటికే కోల్పోగా, రాయబరేలిలో కూడా విజయం కష్టమే. కాంగ్రెస్ ముక్త రాజకీయాలను మోడీ బలంగా తీసుకుని వెళుతున్నారు. కాంగ్రెస్ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కనీసం 50కి పైగా సీట్లనైనా కైవసం చేసుకోగలదా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. 2014 లోక్‌సభ ఎన్నికలను తీసుకుంటే.. కేవలం 44 సీట్లు మాత్రమే కాంగ్రెస్‌కు దక్కాయి. కాంగ్రెస్ స్వతంత్ర భారత సార్వత్రిక ఎన్నికల్లో ఇంత తక్కువ సీట్లను మాత్రమే గెలుచుకోవడం అదే మొదటిసారి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో కూడాకాంగ్రెస్ పరిస్థితి మెరుగు పడలేదు. 2014లో కంటే కేవలం 8 సీట్లు మాత్రమే అదనంగా గెలుచుకోగలిగింది.. కేరళ, తమిళనాడులో అధికార పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటీ చేయడం వల్లే 2019లో 52 సీట్లను కాంగ్రెస్ గెలుచుకోగలిగింది. 2024 సార్వత్రిక ఎన్నికలలో సైతం కేరళ, బహుశా తెలంగాణ మినహా మరే రాష్ట్రంలోనైనా కాంగ్రెస్ గెలుచుకోగల సీట్ల సంఖ్య రెండంకెలలో ఉండటమనేది కష్టమని ఒపీనియన్ పోల్స్ దాదాపుగా అన్నీ ఘోషిస్తున్నాయి. 2014లోనూ, 2019లోనూ కేంద్రంలో బీజేపీ అధికారానికి రావడానికి కాంగ్రెస్ స్వయంకృత రాజకీయాలే కారణం. ఈ నిజాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు త్వరగా గుర్తించాలి. ఇక్కడ కాంగ్రెస్ ముసుగు ఉన్నా ప్రజలు మాత్రం కేవలం కెసిఆర్, బిజెపి వ్యతిరేకతతో గెలిపించారని తెలుసుకోవాలి. అలా తెలుసుకుని తమ రాజకీయాలన్నీ ఉద్యమ పోరాటాల చుట్టూ సాగించాలి. అప్పుడే తెలంగాణలో మెరుగైన ఫలితాలు వస్తాయి. ఎందుకంటే ఇప్పటికే బిజెపి బిఆర్ఎస్ వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరం చేసింది. బిఆర్ఎస్ ఒక్కసీటు గెల్చినా దేశానికి లాభం లేదని వాదిస్తోంది. బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లేనని వాదిస్తోంది. కవితకు సిబిఐ సమన్లు పంపడం ద్వారా బిఆర్ఎస్‌తో ఎలాంటి పొత్తు లేదని చెబుతోంది. కర్నాటక పరిస్థితులు వేరు. తెలంగాణ ప్రజలు వేరు. తెలంగాణలో ప్రజలు సెంటిమెంట్‌కు విలువనిస్తారు. అది చేజారకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిఎం రేవంత్ రెడ్డికి, ఆయనతో పాటు అధికారం పంచుకున్న బృందానికి ఉంది. ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు, పోరాటయోధులను ఆలంబనగా చేసుకుని వారి కార్యక్రమాలు సాగాలి. మేధావుల సూచనలు,సలహాలు తీసుకోవాలి. గృహజ్యోతి, సిలిండర్ పథకాలకు కూడా వీరినే హీరోలుగా తీసుకుని అమలు చేయాలి. అంతేగానీ ప్రియాంక రాకవల్ల మైలేజీ వస్తుందని అనుకుంటే పొరపాటే. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వాటిని సత్వరంగా పరిష్కరించే క్రమంలో సొంతంగా నిర్ణయాలు ఉండాలి. అదేపనిగా ఢిల్లీ యాత్రలను మానుకోవాలి. అవసరమైతే లోపాయకారిగా హాట్‌లైన్‌లో మాట్లాడుకోవాలి. అప్పుడే రేవంత్‌పై ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. కెసిఆర్ చేసిన తప్పులను చేయకుండా ముందుకు సాగాలి. అన్ని వర్గాలకు తాము అండగా ఉన్నామని చెప్పడం వేరు..ఆచరించి చూపడం వేరు. రైతుబంధు, కాళేశ్వరం,గొర్రెల పథకంలో దుబారాను, అవినీతిని బయటపెట్టి నిలదీయగలిగితే ప్రజలు హర్షిస్తారు. అదేపనిగా విమర్శలతో కాలం గడిపితే కూడా ప్రజలు ఆదరించారు. ఈ జాగ్రత్తలు తీసుకుని ముందుకు సాగితేనే రేవంత్ రెడ్డి సమర్థమైన సిఎంగా రాణిస్తారు.

# అమరావతిపై ఇక దాగుడుమూతల తగవు

### పంతాలకు పోతే నష్టపోయేది ఎపి ప్రజలే
### రాజధాని కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలి



అమరావతి,ఫిబ్రవరి24 : అమరాతి విషయంలో సిఎం జగన్ తప్పటడుగులు వేశారని కోర్టులు, కేంద్రం చెప్పినా జగన్ ప్రభుత్వం మాత్రం తప్పుదిద్దుకునే ప్రయత్నాల్లో లేదు. విశాఖ రాజధాని అని చెబుతున్నవారు మూడేళ్ల క్రితమే ఆ పని చేసివున్నా ఈ పాటికి ఎపికి ఓ రాజధాని అనేది ఉండేది. విశాఖను కూడా రాజధాని చేసుకుంటే అడ్డుకునే వారు ఉండేవారు కాదు. కానీ మూడు రాజధానుల పేరుతో ఆడిన నాటకాలు ఎపి పురోభివృద్ధిని దెబ్బతీసాయి. రాజధాని అన్నది లేకుండా చేశాయి. అందుకే దానిని సరిదిద్దు కోవాలని వివిధ పార్టీల నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇంకా దీనిని కొనసాగించడం వల్ల లాభం లేదన్న విషయం గత నాలుగేళ్లుగా అయినా సిఎం జగన్‌కు అర్థం అయివుండాలని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మూడు రాజధానులతో ప్రజలను గందరగోళంలోకి నెట్టేశారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా రాజధాని అమరావతి నిర్మాణానికి దోహదపడి ఉంటే బాగుండేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఎన్నికల వేళ దీనిపై ప్రజలు నిలదీయాలని అన్నారు. ఈ విషయాన్ని తేలికగా తీసుకోవద్దన్నారు. రాజధాని లేని రాజ్యం లాగా ఆంధ్రపద్రేవ్ కొనసాగడం ఎంతమాత్రం సరికాదన్నారు. గత ప్రభుత్వంపై కక్షతో ఇలాంటి కీలక విషయంలో తీసుకున్న నిర్ణయాలు ప్రజల భవిష్యత్‌ను అంధకారంలో పడేశాయని అన్నారు. అమరావతి కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. అమరావతి రాజధాని కోసం కేంద్రంతో పోరాడాలని కాంగ్రెస్ నేతలు వైఎస్ షర్మిల, తులసిరెడ్డిలు కూడా డిమాండ్ చేశారు. తాము అమరావతికి కట్టుబడి ఉంటామని అన్నారు. అమరావతిని పక్కన పెట్టడంతో ఎపికి పెట్టుబడులు వెనక్కి పోయాయని టిడిపి నేతలు ధూళిపాళ్ల నరేంద్ర, ప్రత్తిపాటి పుల్లారావులు అన్నారు. రైతుల ఆందోళనతో జై అమరావతి నినాదం హోరెత్తింది.. అమరావతే తమ అంతిమ లక్ష్యం అంటూ అక్కడి రైతులు, మహిళలు, కూలీలు ఉద్యమ పిడికిలి బిగించారు. ఎన్ని అవమానాలు ఎదురైనా.. అడ్డంకులు కల్పించినా.. కేసులు పెట్టినా అడుగులు వెనకకు పడవంటూ తెగేసి చెప్పారు. రైతులు, మహిళలు దీక్ష చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని నినదించారు. ఏకైక రాజధానిగా అమరావతినే కొనసాగించాలన్న డిమాండ్‌తో ఉద్యమిస్తున్న రైతులు, మహిళలు అదే పట్టుదల కొనసాగిస్తున్నారు. ఈ ఉద్యమ లక్ష్యాన్ని గుర్తించి ప్రభుత్వం తక్షణం తన విధానాన్ని సమీక్షించుకోవాలని ఆయా పార్టీల నేతలు సూచించారు. అమరావతి రాజధాని గ్రామం వెలగపూడిలో దీక్ష కొనసాగిస్తున్నారు. అమరావతి ప్రజాదీక్ష పేరుతో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వైసీపీ మినహా అన్ని రాజకీయ పక్షాలు మద్దతు తెలిపాయి. అలానే ప్రజా, కులసంఘాలు తమ మద్దతు తెలియజేశాయి. ప్రభుత్వం మూడురాజధానుల బిల్లుల్ని మళ్లీ తేస్తే.. తాడోపేడో తేల్చుకునేవరకూ విశ్రమించబోమని రైతులు తేల్చిచెప్పారు. అమరావతి సాధన ప్రతిజ్ఞ..పాలనా రాజధానిగా అమరావతిని ప్రకటించే వరకు తమ పోరు ఆపేది లేదని దళిత జేఏసీ నేతలు చెప్పారు. రైతులు, మహిళలు తలపెట్టిన దీక్షలకు అన్ని పార్టీలకు చెందిన మహిళా నేతలు తమ మద్దతు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా పంతాలకు పోకుండా చూడాల్సి ఉంది. ఇకపోతే ప్రబుత్వం కూడా ఖచ్చింతంగా నిర్ణయం ప్రకటించాలి. రోజుకో మాట మాట్లారాదు. మంత్రులు ఒకమాట, సజ్జల ఒకమాట మాట్లాడుతూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. తాము విశ్శాఖకే కట్టుబడి ఉన్నామంటున్న వారు మిగతా విషయాలు మాట్లాడకుండా రాజధానిని తరలించే ప్రయత్నాలు చేయాలి.

# రాజ్యసభకు తిరిగి ఎన్నిక

### అధికులకు క్రిమినల్ చరిత్ర


న్యూఢిల్లీ : రాజ్యసభకు తిరిగి ఎన్నికైన వారికి క్రిమనల్ చరిత్ర ఉందని తేలింది. 2004 నుంచి 2019 మధ్య తిరిగి ఎన్నికైన 23 మంది ఎంపిల్లో 12 మందిపై క్రిమినల్ కేసులున్నాయని ఎన్నికల సంబంధిత డేటాను విశ్లేషించే సంస్థ 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్' (ఎడిఆర్) వెల్లడించింది. 12 మందిలో తొమ్మిది మంది ఎంపిలపై హత్య, హత్యాయత్నం, దోపిడీ సహా తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయని పేర్కొంది. 2004-2019 మధ్య అభ్యర్థుల ఎన్నికల అఫిడవిట్‌లను విశ్లేషించి ఈ నివేదికను రూపొందించినట్లు తెలిపింది. జాబితాలో చేర్చబడిన 23 మంది ఎంపిలలో 52 శాతం మంది తమపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, 39 శాతం మంది ఎంపిలపై తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోద య్యాయని పేర్కొంది. పార్టీల వారీగా గణాంకాలను కూడా ఈ నివేదికలో సమర్పించారు. బిజెపికి తిరిగి ఎన్నికైన 17 మంది ఎంపిలలో ఏడుగురు (41 శాతం), ముగ్గురు కాంగ్రెస్ (100 శాతం) ఎంపిలు క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారు. ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) నుండి ఎన్నికైన ఒకరు, శివసేనకు చెందిన ఓ ఎంపిలు తమపై ఉన్న క్రిమినల్ కేసులను అఫిడవిట్‌లో ప్రకటించారు. తిరిగి ఎన్నికైన ఎంపిలలో నలుగురు తమ విద్యార్హతలను 10వ తరగతి, 12వ తరగతి మధ్య ఉన్నట్లు ప్రకటించగా, 18 మంది గ్రాడ్యుయేషన్, అంతకంటే ఎక్కువ విద్యార్హత ఉన్నట్లు తెలిపారు. వారిలో ఒకరు డిఎ÷-లోమా హోల్డర్ అని ప్రకటించారు. ఈ ఎంపిలలో 19 మంది వయస్సు 51 నుండి 80 సంవత్సరాల మధ్య ఉండగా, నలుగురి వయస్సు 40 నుండి 50 ఏళ్ల మధ్య ఉంది. తిరిగి ఎన్నికైన 23 మంది ఎంపిలలో కేవలం ముగ్గురు మాత్రమే మహిళలు ఉన్నారు. 2004లో ఈ ఎంపిల సగటు ఆస్తి విలువ రూ.1.52 కోట్లు ఉండగా, 2009 నాటికి రూ.3.46 కోట్లుకి చేరుకుంది. 2014లో రూ.9.85 కోట్లు, 2019లో రూ.17.51 కోట్లకు చేరుకున్నట్లు నివేదిక తెలిపింది. 2004 నుండి 2019 మధ్య వీరి సగటు ఆస్తి వృద్ధి రేటు రూ.15.98 కోట్లుగా ఉంది.

## ఢిల్లీకి తెలంగాణ బిజెపి నేతలు

హైదరాబాద్ : ఢిల్లీకి తెలంగాణ బీజేపీ నేతలు వెళ్లనున్నారు. సీట్ల కేటాయింపులపై చర్చించనున్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్, డీకే అరుణ, ఈటల తదితరులు సాయంత్రం బీజేపీ అగ్రనేతలతో సమావేశం కానున్నారు. పార్లమెంట్ అభ్యర్థుల ఎంపికపై అధిష్టానంతో బీజేపీ నేతలు చర్చించనున్నారు. మార్చి రెండో వారంలో అభ్యర్థుల ప్రకటన చేయాలని బీజేపీ భావిస్తోంది. హైకమాండ్ వద్ద ఒక్కో నియోజకవర్గం నుంచి మూడు పేర్లతో లిస్ట్ రెడీ చేయనున్నారు. సిట్టింగ్‌లు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయంకు మళ్ళీ అవకాశం లభించనుంది. మల్కాజ్‌గిరి నియోజక వర్గానికి బీజేపీలో తీవ్ర పోటీ నెలకొంది. మల్కాజ్‌గిరి సీటును ఈటల, చాడా సురేష్ రెడ్డి, పన్నాల హరీష్ రెడ్డి, వీరేందర్ గౌడ్, కూన శ్రీశైలం గౌడ్ తదితరులు ఆశిస్తున్నారు. ఖమ్మం సీటును పీవీ రమేష్, గల్లా సత్యనారాయణ, రంగా కిరణ్‌లు ఆశిస్తున్నారు. చేవెళ్ళ నుంచి కొండా విశ్వేశ్వరెడ్డి, భువనగిరి నుంచి బూర నర్సయ్య గౌడ్ పోటీ దాదాపు ఖరారు అయ్యారు. బీఆర్ఎస్‌తో పొత్తుపై హైకమాండ్ నుంచి క్లారిటీ తీసుకోవాలని రాష్ట్ర బీజేపీ నేతలు భావిస్తున్నారు.

# ప్రవేశ పరీక్షల కాలం ఇది


### సబ్జక్టుపై పట్టు సాధిస్తేనే సీటు సాధ్యం



హైదరాబాద్ : ఈ పోటీ ప్రపంచంలో ఉన్నత విద్య కోర్సులను ఉత్తమ విద్యాసంస్థల్లో చదివితేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. అందుకే చాలా మంది అత్యుత్తమ విద్యాసంస్థల్లో చదువుకోవాలని పాఠశాల స్థాయి నుంచే కలలు కంటారు. వీటిని నిజం చేసుకోవాలంటే ఏదో ఒక పోటీ పరీక్షలో ఉన్నతమైన ర్యాంకు సాధించక తప్పదు. కొన్ని రోజుల తేడాతో అనేక పరీక్షలన్నీ వేసవి కాలంలో ఒకేసారి ఉంటాయి. ముందస్తు ప్రణాళికలు లేకుంటే విద్యార్థులు మంచి మార్కులు సాధించడం కష్టంగా మారుతుందని నిపుణులు అంటున్నారు. ఇప్పటికే అనేక సెట్‌లకు సంబంధించిన నోటిఫికేషన్లు విడుదల య్యాయి. వీటిలో దేనికి సన్నద్ధం కావాలో విద్యార్థులు ముందుగా నిర్ణయించుకోవాలి. పదో తరగతి వారికి పాలిటెక్నిక్, టీఎస్ ఆర్‌జేసీ, ఇంటర్ పూర్తి చేసిన వారికి సెట్ తదితర పరీక్షలు ఉండగా డిగ్రీ వారికి ఐసెట్, ఎడ్‌సెట్, లాసెట్, ఓయూ, కేయూ సెట్, కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన సెట్, బీటెక్, బీ ఫార్మసీ పూర్తి చేసిన వారికి పీజీఈసెట్ తదితర పోటీ పరీక్షలుంటాయి. ఇంటర్‌తో యూజీడీపీఈడీ (అండర్‌గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్), డిగ్రీ పట్టాతో బీపీఎడ్ కోర్సులకు సంబంధించిన ప్రవేశ పరీక్షలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది. దీని కోసం వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. న్యాయశాస్త్రంలో ఆసక్తి ఉన్న వారు చేసే లాసెట్ అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్రంలోని లా కళాశాలల్లో ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సులో ప్రవేశాలకు సంబంధించిన లాసెట్, పీజీ లాసెట్ షెడ్యూల్ విడుదలైంది. దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరిస్తారు. వివిధ సెట్లకు షెడ్యూల్‌ను కూడా అధికారులు విడుదల చేశారు. దీని కోసం వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

## మార్చి 2న పాక్‌లో కొత్త ప్రభుత్వం?

ఇస్లామాబాద్: పాక్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు పాకిస్థాన్ ముస్లిం లీగ్‌నవాజ్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీల మధ్య అధికార పంపిణీకి ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. వచ్చే నెల 2 నాటికి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మార్చి 9లోగా అధ్యక్ష ఎన్నికలు నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందుతున్నాయి. గతంలో మూడుసార్లు ప్రధానిగా పనిచేసిన నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్‌నవాజ్ కు మాజీ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీకి చెందిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ మద్దతు ఇస్తోంది. మాజీ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మళ్లీ ప్రధాని పదవిని చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. షెహబాజ్‌ను ప్రధాని పదవికి నామినేట్ చేయాలని ఆయన అన్నయ్య అయిన నవాజ్ నిర్ణయించారు. పార్లమెంట్‌లో తమ పార్టీకి పూర్తిస్థాయి మెజారిటీ లేనందున ప్రభుత్వాన్ని నడపడానికి నవాజ్ సుముఖంగా లేనట్టు పార్టీ వర్గాలు రెండు పార్టీలు ఇమ్రాన్‌ఖాన్ మద్దతు గల అభ్యర్థుల కంటే తక్కువ సంఖ్యలో సీట్లు గెలుచుకున్నాయి. కొత్తగా ఎన్నికైన అసెంబ్లీలు ఈ నెల 29న ప్రమాణం చేస్తాయని, రెండో తేదీన కొత్త ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని అంచనాగా న్యూస్ ఇంటర్నేషనల్ తెలిపింది. తొమ్మిదో తేదీ లోగా అధ్యక్ష ఎన్నికలు నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నారని వెల్లడించింది.




## జులై 1 నుంచి కొత్త క్రిమినల్ చట్టాల అమలు



న్యూఢిల్లీ: బ్రిటిష్ కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్(ఐపిసి), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్(సిఆర్‌పిసి) స్థానంలో కొత్త క్రిమినల్ చట్టాలుజులై 1వ తేదీ నుంచి అమలులోకి వస్తాయని ప్రభుత్వం శనివారం ప్రకటించింది. దేశ క్రిమినల్ జసిస్సిస్టమ్‌ను పూర్తిగా ప్రక్షాళన చేసే కొత్త క్రిమినల్ చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష అధినియం జులై 1 నుంచి అమలులోకి రానున్నట్లు ప్రభుత్వం తెలిపింది. కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఈ మేరకు మూడు నోటిఫికేషన్లను శనివారం విడుదల చేసింది. ఇందులో కొత్త చట్టాలకు సంబంధించిన అంశాలను ప్రభుత్వం పొందుపరిచింది. భారతీయ సాక్ష సంహిత, 2023, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత బిల్లు, 2023, భారతీయ న్యాయ సంహిత, 2023 బిల్లును పార్లమెంట్ గత ఏడాది డిసెంబర్ 21న ఆమోదించింది. గత ఏడాది డిసెంబర్ 25న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయడంతో ఈ బిల్లులు చట్టరూపం దాల్చాయి. ఈ చట్టాలు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, 1872, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1977, ఇండియన్ పీనల్ కోడ్‌లను భర్తీ చేయనున్నాయి. ఈ మూడు కొత్త చట్టాలు ఉగ్రవాదం, మూక హత్య, జాతీయ భద్రతకు ముప్పు తీసుకువచ్చే నేరాలకు మరింత కఠినమైన శిక్షలను వేయనున్నట్లు నిపుణులు తెలిపారు. భారతీయ న్యాయ సంహితలో 20 కొత్త నేరాలను చేర్చగా ఐపిసిలో ఉన్న 19 నిబంధనలను కొత్త చట్టంలో తొలగించడం జరిగింది. 33 నేరాలలో జైలు శిక్షను పెంచడం జరిగింది. 83 నిబంధనలలో జరిమానా శిక్షను పెంచగా 33 నేరాలలో తప్పనిసరి కనీస శిక్షను ప్రవేశపెట్టడం జరిగింది. ఆరు నేరాలలో శిక్షగా సమాజ సేవను ప్రవేశపెట్టడం జరిగింది. కొత్త క్రిమినల్ చట్టాలలో ప్రతిపాదించిన ప్రధాన మార్పులలో చిన్నారి(చైల్డ్)కి నిర్వచనం ఇవ్వడం, జెండర్‌కి ఇచ్చిన నిర్వచనంలో ట్రాన్స్‌జెండర్‌ను చేర్చడం, డాక్యుమెంట్‌కు సంబంధించిన నిర్వచనంలో ఎలెక్ట్రానిక్, డిజిటల్ రికార్డులను చేర్చడం, చరాస్తికి చ్చిన నిర్వచనంలో అన్ని రకాల ఆస్తులను చేర్చడం వంటివి ఉన్నాయి. రాజ్యసభలోక్రిమినల్ చట్టాలను ప్రవేశపెట్టిన సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ కొత్త చట్టాలు అమలులోకి వచ్చిన తర్వాత వాయిదాల మీద వాయిదాలు పడే శకం పోయి మూడేళ్లలో తీర్పు వెలువడే వ్యవస్థ ఏర్పడుతుందని తెలిపారు.

# సంతోషం అంతా మన చేతుల్లోనే!

తిరుమ : సంతోషంగా ఉండటమనేది మనం ఎంత సంపాదించామనే దానిపై ఆధారపడి ఉండదు. సంతోషమన్నది మన మానసిక ప్రవర్తనను బట్టి ఉంటుంది. మనస్సులో ఆనందంగా ఉండాలన్న సంకల్పం ఉంటే అందుకు అడుగు పడుతుంది. ప్రతి విషయానికి ఆందోళన చెందితే...డబ్బు, స్వార్థం కోసం తంటాలు పడితే ఆనందం ఆవిరైపోయింది. ఎన్ని ఆధునిక పరికరాలు మన వద్ద ఉన్నాయనే దానిపైనా ఉండదు. అవసరాన్ని బట్టి భారమైన విషయాల్ని తేలిగ్గా భావించాలి. జీవితంలో చేసిన తప్పులన్నీ క్షమించేయాలి. స్నేహితులతో, కుటుంబ సభ్యులతో తగవులు మానాలి. మనం మానవ మాత్రులమని గుర్తించాలి. బాధ కలిగించే సంఘటనలు జీవితంలో ఎన్నో జరుగుతాయి. పగలు, ప్రతీకారాలు సంతోషాన్నివ్వవు. పగ అంటే తలపై ఎంతో భారంతో ఒక కొండ పైకి ఎక్కుతున్నట్టే! బరువంతా దింపుకొంటే కొండ ఎక్కడం తేలిక. అవసరాన్ని బట్టి మన డబ్బు, శారీరక శ్రమ, మానసిక శ్రమ, మన సమయాన్ని ఇతరులకివ్వాలి. ఇతరుల విజయం, సంతోషం కోసం పాటుపడాలి. అనాథలకు సేవ చేయడంలో సంతోషం దాగి ఉంటుంది. 'సొంత లాభం కొంత మానుకు పొరుగు వానికి తోడు పడవోయ్... అన్న గురజాడ మాటలను చేతల్లో చూపెడితే సంతోషం జాడ తెలుస్తుంది. ఇతరులు సంతోషం కోసం చెట్టు ఫలాలిస్తుంది. ఇతరుల సంతోషం కోసం ఆవు పాలిస్తుంది. ఇతరుల సంతోషం కోసం నది నీరిస్తూ ప్రవహిస్తుంది. అందుకే, ఇతరులు సంతోషం కోసం కొంతైనా మనిషన్న వాడు కృషిచేయాలి. అప్పుడే మానవ జన్మకు సార్థకత.



ఆధ్యాత్మికం

## వైభవోపేతంగా ద్వాదశ జ్యోతిర్లింగాల శివ పడి పూజ

### -వందలాదిగా పడిపూజలో పాల్గొన్న శివ మాలదారులు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని నల్లగుట్టలో వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద వైభవోపేతంగా ద్వాదశ జ్యోతిర్లింగాల శివ పడిపూజ ఆలయ కమిటీ నిర్వహిస్తున్నారు. ఈ శివ పడిపూజ వేడుకలకు వందలాదిమంది శివమాల ధారణ భక్తులు పాల్గొని ద్వాదశ జ్యోతిర్లింగాల శివ పడిపూజను అంగరంగ వైభవంగా కొనసాగిస్తున్నారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ పరిసరాలన్నీ శివనామ స్మరణతో మారుమోగిపోతున్నాయి. ఈ ఉత్సవాలకు పలువు వివిధ పార్టీలకు చెందిన నేతలు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహిస్తున్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ నిర్మాణ శంకుస్థాపనలో పాల్గొన్న పుప్పాల భాస్కర్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ సూరారం 129 డివిజన్ వైష్ణవి నగర్ లో నూతనంగా చేపడుతున్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ హాజరై కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణం అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ నిర్మాణం లో స్థానిక ప్రజల సహకారం ఎంతో అవసరమని అందుకు స్థానిక ప్రజలు ముందుకు రావాలని ఆయన వివరించారు. స్థానిక నాయకులు యాది రెడ్డి, అప్పారావు, సురేష్, కాలనీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రకాశం పంతులు నగర్ ఏఎంఎస్ స్కూల్లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్) :**
విద్యార్థులకు జాతీయస్థాయి ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ క్రీడలు సాంస్కృతిక వేడుకలు ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి ఏఎంఎస్ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. గాజులరామారం125 డివిజన్ ప్రకాశంపంతులు నగర్ లో గల ఏ ఎం ఎస్ స్కూల్ లో కరస్పాండెంట్ ఇమ్రాన్ నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ వేడుకలలో ఆయన స్థానిక డివిజన్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థులు వారి ఇండ్ల నుండి ప్రత్యేకంగా తయారు చేయించుకుని తీసుకువచ్చిన వివిధ రకాల ఆహార పదార్థాలను హాజరైన ముఖ్య నేతలు పరిశీలించి డబ్బులు పెట్టి కొని వాటి రుచులను చూసి ఆనందించారు. చిన్న వయసు నుండి విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను వింటూ పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేస్తున్న వివిధ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న విద్యార్థులను ఈ సందర్భంగా విజయ్ రామ్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, సుంకరి శివ ముదిరాజ్, సాజిద్ ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అఖండ దీపం ప్రారంభం



**అల్వాల్ ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్) :**
బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో పౌర్ణమి పురస్కరించుకొని అఖండ దీపం ను ప్రారంభించిన ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైచర్ ఆలయ సిబ్బంది. అనంతరం ఆయన మాట్లాడుతూప్రతిరోజు భక్తులు అఖండ దీపం లో నూనెను పోసి ఎప్పుడు వెలిగే విధంగా చూసుకోవాలని ఆయన భక్తులను కోరారు. తదనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రఘు పంతులు సురేందర్ రెడ్డి శివ రామకృష్ణ, రామచంద్రరావు రామారావు, రామ్, భక్తులు రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఉత్తమ పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానం

**అల్వాల్, ఫిబ్రవరి 24. (నినాదం.న్యూస్):**
జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆధ్వర్యంలో శనివారం ఉత్తమ పారిశుద్ధ్య సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్వాల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో చెత్త వేసే ప్రాంతాలను తొలగించినందుకుగాను అధికారులు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎం హెచ్ ఓ మంజుల, సానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ లతో పాటు పలువురు సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ లని ప్రశంసాపత్రాలతో సన్మానించారు. ప్రజాదర్బార్ ఈ కార్యక్రమంలో కౌసర్, శ్రీనివాస్, వెంకటేష్, నాసర్, సతీష్, నాగేష్, భాస్కర్, ఆర్పి భాగ్యలక్ష్మి, స్వచ్ వర్కర్స్ ఆంజనేయులు, యూసుఫ్ లు ఉన్నారు.



# శివనామస్మరణతో మార్మోగిన నల్లగుట్ట

### హాజరైన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ నల్లగుట్ట శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవస్థానం (చిన్న శ్రీశైలం) ఆవరణలో దూదిమెట్ల సోమేశ్ యాదవ్ శివ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వాదశ జ్యోతిర్లింగ 23వ శివ పడి పూజా మహోత్సవానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివుడి ఆజ్ఞ లేనిది చీమైనా కుట్టదని, ఆ దేవదేవుడి కరుణా కటాక్షాలతో గత 23 సంవత్సరాలుగా నిర్విరామంగా శివ మహా పడిపూజ కార్యక్రమం ఇంతటి వైభవోపేతంగా నిర్వహించడం ఎంతో సంతోషకరమని, ఆ మహాదేవుడి కరుణతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. అనంతరం అడిగిన వెంటనే దేవాలయ అభివృద్ధిలో భాగంగా రోడ్డు నిర్మాణం చేపట్టినందుకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ను శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవస్థానం (చిన్న శ్రీశైలం) వ్యవస్థాపక ధర్మకర్త దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. దేవాలయ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద వివరించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.





## కాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకి వినతిపత్రం

**అల్వాల్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్) :**
మచ్చ బొల్లారం డివిజన్లోని సామల లక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు. మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా సీసీ రోడ్డు, డ్రైనేజీ, సిసి కెమెరాలు ఏర్పాటు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించారని కాలనీవాసులు తెలిపారు. ఈ యెక్క కార్యక్రమంలో సామాల లక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జీ కే హనుమంత్ రావు, ప్రసాద్ , రాకేష్ కుమార్, మల్లేష్ యాదవ్, నామదాసు, తిరుపతిరావు, ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

**కాప్రా, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):**
ఎ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని హెూమి జె బాబా కమ్యూనిటీ హాల్ వద్ద రూ 51 లక్షతో, శ్రీనివాస్ నగర్ గ్రౌండ్ వద్ద రూ 40 లక్ష లు, అంజనా క్లాసిక్ ఓక్ వ్యాలీ స్కూల్ వద్ద రూ 64 లక్ష లతో శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి తో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని, అన్ని డివిజన్ లలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఎఈ కీర్తి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి , కార్యదర్శి కుమార స్వామి , సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కైప శిరీష రెడ్డి, సీనియర్ నాయకురాలు షేర్ మణెమ్మ, 1969 ఉద్యమకారులు లక్ష్మి నారాయణ, మాజీ అధ్యక్షులు బేతాళ బాలరాజు, మురళి పంతులు, ఎస్ ఎ రహీమ్, మాట్ల గిరి, చిన్న రావు, రాజీ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ప్రమోద్, ఆంద్రూస్, కృష్ణ, నారా జనార్ధన్, సాయి రెడ్డి, నరసింహ, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



### టివిఆర్ మోడల్ హై స్కూల్

## అపురూప కాలనీలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని టివిఆర్ మోడల్ హైస్కూల్లో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి పాఠశాలలో చదువుతున్న ఒకటి రెండవ తరగతుల విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సహకారంతో తయారుచేసిన ప్రాజెక్టు నమూనాల ప్రదర్శన చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఏర్పాటు చేసిన నమూనాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల చిన్నారులు తయారుచేసిన సాంఘిక శాస్త్రంలోని పాఠ్యాంశాలలో చిత్రాలను చూసి ఎలా తయారు చేయాలో సబ్జెక్ట్ టీచర్స్, తల్లిదండ్రుల సహకారంతో తయారుచేసి చూపించారు. పూర్వం వాడిన పనిముట్లను, బోరింగ్ హ్యాండ్ పంప్ ద్వారా నీటి వాడకం ,నీటి బావులు, ఇండియాగేట్, తాజ్ మహల్, చార్మినార్, కుతుబ్మినార్, శ్రీరామ మందిరం, వంటి నమూనాలతొ పల్లె వాతావరణాన్ని కళ్ళకు కట్టినట్లు నమూనాల రూపంలో ప్రదర్శించారు. చిన్నారులు తయారుచేసిన నమూనాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తమ పిల్లలు చేసిన నమూనాలను చూసి తల్లిదండ్రులు సంతోషించారు. నిష్ణాతులుగా తీర్చిదిద్దిన యాజమాన్యాన్ని టీచర్స్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. చిన్నారుల ప్రతిభను వెలికి తీసిన అధ్యాపక బృందాన్ని టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్స్ సురా రవిచంద్ర రెడ్డి, దీప్తి రెడ్డి లు అభినందించారు.




## మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సభ్యులు





**మల్కాజిగిరి, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):**
క్యాథలిక్ అసోసియేషన్ ఆఫ్ హైదరబాద్ సభ్యులు, ఆల్ మల్కాజిగిరి పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు, మేడ్చల్ ఎమ్మెల్యే చామకుర మల్లారెడి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజిగిరి అసెంబ్లీ నుండి అధ్యదిక మెజారిటీ తో గెలిచిన ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, మీకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కర దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాథలిక్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షులు జాన్ బాస్కో, ప్రధాన కార్యదర్శి లియో లెవీస్, ప్రకాశం, డేవిడ్, జోసెఫ్ డేవిడ్, లియోనార్డ్ , మహేష్, ఆర్ జే మోహన్ బిషఫ్ ఆనంద్, పాస్టర్ నహుం, సల్మాన్, ఆల్ మల్కాజిగిరి పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు, క్యాథలిక్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):**
మల్కాజ్ గిరి ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో నేరేడ్ మేట్ డివిజన్ ఎంప్లాయ్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని తన క్యాంప్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని పలు సమస్యలపై వినతి పత్రంను అందజేశారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ , కమ్యూనిటీ హాల్ నిర్మాణం, చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి, డ్రైనేజీ పై కప్పు ఏర్పాటు చేయాలని పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైన త్వరలో సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీ కే హనుమంత్ రావు, మధుసూదన్ రెడ్డి, కృష్ణా రెడ్డి, ప్రసాద్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన అసోసియేశన్, ఆలయ కమిటీ చైర్మన్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ రావినారాయన నగర్ నూతన కమిటీ ఏర్పాటైన సందర్భంగా రావి నారాయణరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సాతాల గోపాల్, దేవాలయ చైర్మన్ బోదాస్ నరసింహ, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్, ఆర్గనైజర్ ఎస్. ప్రసాద్ లు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని అప్పుడే అభివృద్ధి వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ నవాబు, నగేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు

## మల్లికార్జున స్వామి జాతరకు హాజరుకావాలని కొలన్ హనుమంత రెడ్డికి ఆహ్వానం




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్, గాజుల రామారం డివిజన్ సరిహద్దుల్లో ఉన్న రాజీవగాంధీ నగర్, మెట్టుకానిగూడలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతరకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని నూతన ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.పండు యాదవ్, శ్రీశైలం యాదవ్, మహేష్ యాదవ్, రాధాకృష్ణ యాదవ్, కిషోర్, శివ, వినయ్, సంపత్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

## అర్కిడ్స్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల విజ్ఞానశాస్త్ర ప్రదర్శన

**జవహర్ నగర్ ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్) :**
మున్సిపల్ కార్పొరేషన్ లోని ఆర్కిడ్స్ కాన్సెప్ట్ స్కూల్ లో విజ్ఞాన ప్రదర్శన నిర్వహించడం జరిగిందని సైన్స్ తోనే విప్లవాత్మక మార్పులు జరుగుతాయని ప్రిన్సిపల్ కర్నాటి కవిత అన్నారు, శనివారం ఆర్కిడ్స్ కాన్సెప్ట్ స్కూల్ లో నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శన సందర్భంగా మీడియాతో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విజ్ఞానశాస్త్ర ప్రదర్శన సైన్స్ ఫెయిర్ సాధారణంగా విద్యార్థులు వారు సృష్టించిన విజ్ఞానశాస్త్ర ప్రాజెక్ట్ ఫలితాలను నివేదిక ప్రదర్శన బోర్డు, నమూనాల రూపంలో ప్రదర్శించే ఒక పోటీ. విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు గ్రేడ్ పాఠశాలల, ఉన్నత పాఠశాలల లోని విద్యార్థులు విజ్ఞాన, లేదా సాంకేతిక కార్యకలాపాలలో పాల్గొనేలా చేస్తాయన్నారు . ఈ ప్రదర్శన విద్యార్థులు సంవత్సరమంతా చేసిన పనిని ప్రదర్శించడానికి అవకాశం కల్పించే ఒక వేదికని . ఇది విద్యార్థులలో ప్రేరణ కల్పిస్తుందని , తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకునే పరిపుష్టిగా ఉంటుందని .విద్యార్థులు తాము చేసిన పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల ఆ భావనలపై అవగాహన పెరుగు తుందని . అనేక నమూనాల ప్రదర్శనను చూచిన విద్యార్థులకు తాముకూడ ఇలాంటి ప్రదర్శనలో భాగస్వాములు కావాలన్న భావన కలుగుతుందని, ఆర్కిడ్స్ కాన్సెప్ట్ స్కూల్ ను సందర్శించిన వారికి విజ్ఞానశాస్త్రం ఏమిచేయగలదో అర్థమవుతుందని .అనేక ఎగ్జిబిషన్ కంటెంట్లో భాగంగా పరిశోధనలోని పదార్థాలు, సాధనాలు నమూనల నేపథ్యము విజ్ఞానశాస్త్ర ప్రదర్శన ముందు ఆకర్షణీయంగా ప్రదర్శించవచ్చని ఇదిపనుల పరిధిని, ఒక ప్రయోగంలో జరిగినసంఘటనల వివరాలను చూపుతుందని . ప్రదర్శించబడిన కంటెంట్తో, సైన్స్ ఎగ్జిబిషన్నను చూసే సందర్శకులు విద్యార్థులు చేసిన పని యొక్క దృఢమైన, సంభావిత దృష్టాంతాన్ని కలిగి ఉంటారని పేర్కొన్నారు, కరస్పాండెంట్ కర్నాటి మధు పాల్గొన్నారు.



## నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో చిలకల భూషయ్య



**పాలేరు ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కి నేలకొండపల్లి మండలం అరేగూడెం, గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలకల భూషయ్య రేస్ లో ఉన్నట్లు సమాచారం,రాష్ట్రంలో మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాలను ఏర్పాటు చేయటం జరుగుతుందని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రకటించడంతో పాటు బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియమించిన నేలకొండపల్లి మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్ ఏర్పాటు చేసి నేలకొండపల్లి మార్కెట్ కమిటీ బిసి సామాజిక వర్గానికి కేటాయించింది. గత కొన్ని సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో 50 ఏళ్లుగా కొనసాగుతున్న చిలకల భూషయ్య కి నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దక్కనుందనీ విశ్వసనీయ సమాచారం..? నియోజకవర్గంలో 3 మండలాలకు గాను నేలకొండపల్లి, కూసుమంచి, ముదిగొండ మండలాల పరిధిలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ ఉంది. అదే విధంగా నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అతి పెద్ద నామి నేటెడ్ పదవి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేలకొండపల్లి మండలానికి కమ్మ సామాజిక వర్గానికి కేటాయించింది. అనివార్య కారణాలవల్ల ఆరు నెలల్లోని ఆ పదవి నీ కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. అయితే ఈసారి నేలకొండపల్లి మండలానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి చిలకల భూషయ్య కే కేటాయించాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు.

## ప్రవేశ పరీక్షను నిర్భయంగా రాసి ఉత్తీర్ణత సాధించి విశ్వ విజేతలుగా నిలవండి


### -టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్



**జమ్మికుంట ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రతిభ పాఠశాల, కళాశాల సిఓఈ లు సుమారు 34 ఉండగా 2024 - 25 విద్యా సంవత్సరం కొరకు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కోసం విద్యార్థిని/ విద్యార్థులు మొదటి స్క్రీనింగ్ టెస్ట్ ఫిబ్రవరి 4 న రాసి అందులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ/ విద్యార్థులు ఫిబ్రవరి 25 న ఆదివారం ఉదయం 10 నుండి 1 గంటల వరకు రెండవ స్క్రీనింగ్ టెస్ట్ కు సంబంధించిన హాల్ టికెట్స్ డౌన్ లోడ్ చేసుకొని అందులో ఎక్కడైతే పరీక్ష సెంటర్ పడినదో అక్కడికి ఒక గంట ముందు హాజరై పరీక్షలు నిర్భయంగా రాసి విశ్వ విజేతలుగా నిలవాలని టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఓఈ ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థిని విద్యార్థులు తమ వెంట పరీక్ష ప్యాడు, హాల్ టికెట్, బ్లాక్/ బ్లూ పెన్ తీసుకొని ఎలాంటి భయాందోళనకు లోనూ కాకుండా ప్రశాంతంగా రెండవ స్క్రీనింగ్ టెస్ట్ రాసి ఉత్తీర్ణత సాధించాలని వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి ఒక లక్షా ఇరవై ఐదు వేల రూపాయలు వెచ్చించి నిపుణులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్య, మెరుగైన భోజనం, మౌలిక సదుపాయాల ప్రభుత్వమే కల్పిస్తుందని తెలిపారు.కాబట్టి విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గుట్ట రాజరాజేశ్వర స్వామి రోడ్డును కలిపే 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి

### -కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల పట్టణంలోని ఎల్ ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి రోడ్ ను కలిపే 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ రాశారు. జగిత్యాల మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా క్రమబద్ధంగా నిర్మాణాలు చేపడంతోపాటు, రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం గతంలో మాస్టర్ ప్లాన్ ఆమోదించిందని లేఖలో పేర్కొన్నారు.మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా తులసి నగర్, ధరూర్ క్యాంప్ అంతర్గాం వైపు నుండి నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలను బీట్ బజార్ వైపు వెళ్లకుండా ఎల్.ఎల్ గార్డెన్ నుంచి గుట్ట రాజ రాజేశ్వర స్వామి రోడ్డును లింక్ చేసే విధంగా 60 ఫీట్ల రోడ్డు విస్తరణ ఆమోదించారన్నారు.రోడ్డు విస్తరణ కోసం గతంలో జగిత్యాల మున్సిపల్ వైపు నుండి ఏ విధమైన రోడ్డు నిర్మాణ కార్యక్రమాన్ని రోడ్డు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన పెగ్ మార్కింగ్ చేయబడ లేకపోవుటచే ఒక విధంగా మున్సిపల్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం వహించారన్నారు.ప్రతిపాదిత రోడ్డుకు ఆటంకాలు ఏర్పరిచే విధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టబడుట కూడా జరిగిందన్నారు. గతంలో మాస్టర్ ప్లాన్లు ఆమోదించిన 60 ఫీట్ల రోడ్డు అలైన్మెంట్ కు సంబంధించి పెగ్ మార్కింగ్ చేపట్టడంతో భవిష్యత్తులో అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా,రోడ్డు నిర్మాణంతో ప్రజలకు సౌకర్యం ఒనగూరుతుందని రాసిన లేఖలో తెలిపారు. తక్షణమే 60 ఫీట్ల రోడ్డు విస్తరణ ప్రతిపాదిత పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు.

## బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా భోగ విజయభాస్కర్



**కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్ ):** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా భోగ విజయభాస్కర్ నియామకం జరిగింది. ఈ మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్ గౌడ్ శనివారం నియామక ప్రకటన విడుదల చేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా భోగ విజయభాస్కర్ మాట్లాడుతూ ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గంలో తనకు అవకాశం కల్పించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ , జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కి, బిజెపి నాయకత్వానికి, శ్రేణులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. తనపై నమ్మకంతో కార్యదర్శి పదవి అప్పగించినందుకు బిజెపి ఓబీసీ మోర్చా బలోపేతానికి, పార్టీ పటిష్టతకు శాయశక్తుల కృషి చేస్తానని భోగ విజయభాస్కర్ ఈ సందర్భంగా తెలిపారు.

## బండి సంజయ్ పాదయాత్రను విజయవంతం చేయండి

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** పిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అనే నినాదంతో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.రేపు హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం నుండి బండి సంజయ్ పాదయాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు. మంగళవారం సాయంత్రం భీమదేవరపల్లి మండలంలోని మల్లారం మీదుగా కొత్తకొండ, గట్లనర్సింగాపూర్, వంగర, ముల్కనూర్ నుండి ఎల్కతుర్తి మండలానికి పాదయాత్ర కొనసాగనున్నట్లు తెలిపారు. మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పబ్లిక్ మీటింగ్ లో ఎంపీ బండి సంజయ్ పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# మోడీ నిరంకుశ విధానాలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం

**పాలేరు ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** ఢిల్లీ రైతు ఉద్యమం మీద కాల్పులు జరిపినందుకు నిరసనగా సిపిఐఎం నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు అధ్యక్షతన, జరిగిన నిరసన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల మీద పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు అనేక వ్యయ ప్రయాసలకు తట్టుకుని పంటలు పండిస్తే, పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేస్తానని మోడీ గతంలో హామీ ఇచ్చారన్నారు. ఆ హామీని అమలు చేయాలని రైతులు మళ్లీ చలో ఢిల్లీ పిలుపునిచ్చి శాంతియుతంగా ప్రదర్శన చేస్తుండగా వారి మిద మోడీ ప్రభుత్వం కక్షగట్టి కాల్పులు జరిపిందని మండిపడ్డారు, ప్రధాని మోడీ నిరంకుశ విధానాలలో భాగంగా రైతులపై జరిపిన కాల్పులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బుధవారం జరిగిన పోలీసు కాల్పుల్లో యువరైతు శు భకరన్ సింగ్ మృతి చెందటం పట్ల ఆయన ఆవేదన



వ్యక్తం చేశారు. మోడీ ధమనకాండ వల్ల అనేకమంది రైతులు గాయపడ్డారన్నారు. విచక్షణారహిత ప్రభుత్వ నిర్బంధాన్ని సిపిఎం మండల కమిటీ నుండి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. లక్కింపూర్ కేరిలో నిర్లక్ష్యంగా రైతులపైకి కారు నడిపి అనేకమంది మరణానికి కారణమైన కేంద్ర మంత్రి కొడుకును శిక్షించకుండా మోడీ సర్కారు కాపాడుతున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైతుల మీద గుదిబండగా తెచ్చిన విద్యుత్తు బిల్లు 2020 ని వెంటనే ఉపసంహరించుకోవాలని, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నా పట్టించుకోని మోడీ, ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఆ చట్టాన్ని ఉపసంహరించికోవాలని డిమాండ్ చేశారు. రైతులు కొనసాగిస్తున్నది న్యాయమైన ఉద్యమనీ కేంద్ర ప్రభుత్వం మోసపూరిత విధానాలకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమన్నారు. మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు మళ్లీ మొదలైన ఈ ఉద్యమంలో నేలకొండపల్లి రైతులందరూ పార్టీలకతీతంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బెల్లం లక్ష్మి, ఏటుకూరి రామారావు, మందడపు మురళీకృష్ణ, మంకెనపల్లి నరసింహారావు, ఏలూరి కోదండ రామారావు, కె.వి చారి చావా రామయ్య, యేసు, సామల మల్లికార్జునరావు, పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడదకు పులితో ఉపశమనం

- రైతు ఆలోచనను ఫాలో అవుతున్న ఆయా గ్రామాల ప్రజలు



**పాలేరు ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతులకు ఎన్నో సమస్యలు ఎదురవుతాయి. అందులో ఒకటి పక్షులు కాగా మరొకటి కోతులు. తోటలు, పంట పొలాల్లో వేసిన పంటను నాశనం చేయడం సర్వసాధారణమైంది. ఇక చాలా జిల్లాల్లో కోతుల బెడద రైతులను తీవ్రంగా వేధిస్తోంది. పంట పొలాల నుండి కోతులను తరిమికొట్టేందుకు వారి చేయని ప్రయత్నాలు ఉండవు.పడని పాట్లు ఉండవు.ఈ నేపథ్యంలోనే కోతులు, పక్షులు బెడద నుండి పంటలను రక్షించడం కోసం ఖమ్మం జిల్లాకు చెందిన ఓ రైతు ఆలోచన అదుర్స్ అంటుంది. అతని ఆలోచన సత్ఫలితాలను ఇచ్చింది. నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన యడవల్లి తిరుపతి రావు గౌడ్ అనే కౌలు రైతు తన మామిడి తోటలోకి కోతులు రాకుండా పులి బొమ్మను ఉపయోగిస్తున్నారు. అంతకుముందు పిల్లలు ఆడుకునే సమయంలో పులి బొమ్మను చూసిన కోతులు దూరంగా వెళ్లాడాన్ని గమనించాడు.దీంతో పదిహేను వందల రూపాయలు పెట్టి పెద్ద పులి బొమ్మను కొని పొలంలో కాపలా పెట్టాడు. అచ్చం పెద్దపులి లానే ఉన్న బొమ్మను చూసి కోతులు భయంతో అటు వైపు రావడమే మానేశాయి. తిరుపతి రావు గౌడ్ ఆలోచనను పలువురు అభినందిస్తున్నారు. కోతులను వెళ్లగొట్టేందుకు తాము ఎన్నో ప్రయత్నాలు చేసి విసిగిపోయామని తోటి రైతులు చెప్పుకొచ్చారు. తిరుపతి రావు ఫార్ములాను అందరూ ఫాలో అవుతున్నారు.పాలేరు నియోజకవర్గంలోని దాదాపు అన్ని గ్రామాల్లోనూ ప్రస్తుతం పులి బొమ్మలు దర్శనమివ్వడం గమనార్హం.

# ఆధార్ అప్డేట్ పేరుతో ప్రజలను నిలువు దోపిడీ

- రూ.250 ఇస్తేనే..ఆధార్ అప్డేట్లి
- మండలంలో ఆధార్ కేంద్రం లేకనే కారణమా..?లి
- ఏకంగా జిల్లా కేంద్రం నుంచి వచ్చి వసూళ్లు..
- ఉదయం 7 గంటలకే షురూ..
- దళారులకు జిల్లా కలెక్టర్ చెక్ పెట్టేనా..




**ఆళ్లపల్లి ఫిబ్రవరి 24 నినాదం న్యూస్:** గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆదివాసులకు ఆధార్ కార్డు యొక్క అప్డేట్ విషయంలో కొంతమంది ప్రవేటు వ్యక్తులు జిల్లా కేంద్రాల నుండి వచ్చి అప్డేట్ పేరుతో వారి ఇష్ట రాజ్యాంగ డబ్బులు దండుకుంటున్న వైనం ... మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతమైన ఆళ్లపల్లి మండల కేంద్రంలోని కొందరు ప్రైవేటు వ్యక్తులు గ్రామాలలోకి ప్రజల వద్దకు తెల్లవారుజామున ఉదయం ఏడు గంటలకి వచ్చి ఆధార్ అప్డేట్ 250రూ చేస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతూ వారి ఫోన్ నెంబర్ తీసుకొని లింక్ చేస్తామని చెప్పి రెండు మూడు రోజుల తర్వాత అప్డేట్ చేస్తామని చెప్పి వారు వచ్చి పోయిన రావణ సౌకర్యం చార్జీస్ ఒక మనిషి దగ్గర 50రూ అలా ప్రజల వద్ద నుంచి వసూలు చేస్తూ 300 నుంచి నాలుగు వందలు రూ డబ్బులు దండుకుంటున్నారు. ఆధార్ కేంద్రం లేకపోవడంతో దళారుల హవ జోరుగా కొనసాగుతుంది ఆధార్ సర్వీస్ కేంద్రం లేకపోవడంతో మండల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఆధార్ కార్డు అప్డేట్ చేసేందుకు, కార్డులో తప్పుగా నమోదైన పేర్లలో మార్పులు ఫోన్ నెంబర్ జత చేయడం, ఉమ్మడి జిల్లా మండలాల పేర్లను తొలగించి నూతన జిల్లా మండలాల పేర్లు నమోదు చేసుకునేందుకు, ఆధార్ కార్డు అవసరం కావడం, బ్యాంకు లావాదేవీలు ఆధార్ కార్డు సంబంధించి అనేక విషయాల్లో ఆళ్లపల్లి మండలంలో ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని ఆధార్ అప్డేట్ కొరకు 60 కిలోమీటర్ల కొత్తగూడెం, ఇల్లందు పట్టణాల్లోని మీ సేవల దగ్గరకు వెళ్తు ఇబ్బందులు పడుతున్నారు ఇదే అదునుగా కొత్తగూడెం, పాల్వంచ నుంచి కొందరు ప్రైవేట్ వ్యక్తులు గ్రామాలలోకి వచ్చి ఆధార్ అప్డేట్ పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు .ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రియాంకఅలా స్పందించి ఆళ్లపల్లి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

## అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమాన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఎన్నిక



**పాలేరు ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** అపరమేదావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమాన సంఘం ఆధ్వర్యంలో నేలకొండపల్లిలో జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన అవిటి మధును ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా నేలకొండపల్లి మండలం చెరువు మాధవరం గ్రామానికి చెందిన కల్లూరు వెంకటాచారిని ప్రధాన కార్యదర్శిగా నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామానికి చెందిన జడ కోటేశ్వరరావుయాదవ్ ను కోశాధికారిగా నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ ను ఎన్నుకున్నారు. ప్రచార కార్యదర్శిగా నేలకొండపల్లి మండలం మంగాపురంతండా గ్రామానికి చెందిన భూక్య కృష్ణ నాయక్, సంయుక్త కార్యదర్శిగా ఖమ్మం పట్టణానికి చెందిన పెంబుల పాపారావును, ముఖ్య సలహాదారులుగా మధిర కు చెందిన వ్యాపారవేత్త కనమర్లపూడి బద్రీనాథ్, నేలకొండపల్లి మండలం బుద్ధారం గ్రామానికి చెందిన గుండేటి శ్రీనును, ముదిగొండ మండలం పమ్మి గ్రామానికి చెందిన కందుల కిరణ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూరేపల్లి, జ్ఞానరత్నం , ఉత్తమ సామజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, పసుమర్తి గురునాథం, మారేపల్లి చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు

## జీళ్లచెరువు వేంకటేశ్వరుడి సన్నిధిలో ప్రసాద్ రెడ్డి దంపతుల పూజలు

- 108 జంటల నడుమ వైభవంగా స్వామి వారి కళ్యాణ వేడుక



**పాలేరు ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్) :** కూసుమంచి మండలంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని జీళ్ల చెరువు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మీ దంపతులు శనివారం హాజరయ్యారు. చెరువు స్వర్ణ ఆధ్వర్యంలో 108 జంటల నడుమ ప్రసాద్ రెడ్డి దంపతులు విశేష పూజలు గావించారు. అనంతరం అన్నదానం నిర్వహించగా,సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పీ పీ జూకూరి గోపాలరావు, బజ్జూరి వెంకటరెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రవి, ఎండీ.హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, సుధాకర్ రెడ్డి, లింగా రెడ్డి, చాట్ల సత్యనారాయణ, భీష్మాచారి, దేవస్థానం చైర్మన్ వీరబాబు, నారాయణాచార్యులు పాల్గొన్నారు. నేలకొండపల్లి మండలంలోని కోరట్ల గూడెంలో వనదేవతలు సమ్మక్క, సారక్కల గద్దెల వద్ద పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మీ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడి గుడిలో కాళీమాతకు కూడా మొక్కుకున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి

### -జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** సామాజిక బాధ్యతతో అర్హులైన ప్రతీ ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం సమావేశ మందిరంలో క్యాంపస్ అంబాసిడర్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కళాశాల, విద్య సంస్థలలో చదువుతున్న 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరి పేరును ఓటరుగా నమోదు చేయించాలని, మంచి వ్యక్తికి ఓటు వేసే విధంగా కృషి చేయాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అంబాసిడర్లు కృషి వలన 0.86 శాతం నుండి 3.85 శాతం వరకు యువత పేర్లు నమోదు చేయడం జరిగిందని, ప్రస్తుతం 2.85 శాతం ఉందని, 4 శాతం వరకు నమోదుకు తీసుకురావాలని అన్నారు. యువత ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా మంచి వ్యక్తికి ఓటు వేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ బి.ఎస్.లత మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థి చరిత్ర, ప్రజాస్వామ్యంలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజా స్వామ్యం పరిపుష్టి చేయాల్సిన బాధ్యత యువత పై ఉందన్నారు. అర్హులైన వారి పేర్లను నమోదు చేయాలని అన్నారు. ఇంఛార్జి జగిత్యాల ఆర్డీఓ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ఎన్నికలు సజావుగా నడిచే విధంగా, ఎతికల్ ఓటింగ్ జరిగే విధంగా పాటుపడాలని అన్నారు. అంతకుముందు స్వీప్ నోడల్ అధికారి కె.లక్ష్మి నారాయణ జిల్లాలోని 28 డిగ్రీ, 75 జూనియర్ కళాశాలలు, 6 ప్రొఫెషనల్ కళాశాలల్లో అంబాసిడర్ లను నియమించడం జరిగిందని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో మెంటర్లు, కళాశాలల అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నగరపాలక సంస్థకు మరో అవార్డు

- పే జల్ సర్వేక్షన్ లో మరో జాతీయ స్థాయి అవార్డు
- మార్చి 5 వ తేదీన అవార్డు స్వీకరణకు మేయర్ యాదగిరి సునీల్ రావు కు న్యూ డిల్లీకి రావాలని ఆహ్వానం పంపిన ప్రభుత్వం
- ఈ అవార్డుతో దేశ స్తాయిలో 3 రాష్ట్ర స్థాయి లో 3 మొత్తం 6 అవార్డు లు దక్కించుకున్న కరీంనగర్ నగరపాలక సంస్థ
- నగరపాలక సంస్థ అవార్డులు రావడం మా పాలకవర్గం పనితీరుకు నిదర్శనం మేయర్ యాదగిరి సునీల్ రావు

కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్ ) జాతీయ స్థాయిలో రాష్ట్ర స్థాయిలో ఏ అవార్డులు ప్రకటించినా కరీంనగర్ నగరపాలక సంస్థకు అవార్డు రావడం మా పాలకవర్గం పని తీరుకు నిదర్శనం అని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. పే జల్ సర్వేక్షన్ లో మరో జాతీయ స్థాయి అవార్డు రావడం గర్వకారణం అని తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఖాతాలో మరో జాతీయ స్థాయి అవార్డు చేరింది. ఆజాదిక అమృత్ మహోత్సవ్ లో బాగంగా గతంలో దేశ స్థాయి లో నిర్వహించిన ప్రత్యేక సర్వేలో కరీంనగర్ నగరపాలక సంస్థ కు మరో పే జల్ సర్వేక్షన్ అవార్డును ప్రకటించింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్టర్ ఆఫ్ హౌజింగ్ ఆండ్ అర్బన్ ఎఫ్ఫైర్స్ శాఖా ఈ అవార్డు స్వీకరణకు మేయర్ యాదగిరి సునీల్ రావు కు ఆహ్వానం అందించింది. న్యూ డిల్లీలో మార్చి 5 వ తేదీన ఈ అవార్డును మేయర్ కు అందించనుంది. ఇప్పటికే గతంలోనే జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో కలిపి 5 అవార్డులు రాగా పే జల్ సర్వేక్షన్ అవార్డుతో నగరపాలక సంస్థ ఖాతాలో మరో అవార్డు చేరి మొత్తం 6 అవార్డులు దక్కించుకుంది. ఇప్పటికే మెరుగైన స్వచ్ఛ్ సర్వేక్షన్ ర్యాంకులతో పాటు సఫాయి మిత్ర సురక్షా చాలేంజ్ 4 కోట్ల నగదు అవార్డు, వాటర్ ప్లెస్ అవార్డు, 3 హరితహారం అవార్డు రాగా మరో పే జల్ సర్వేక్షన్ అవార్డు కూడ దక్కించుకుంది. గతంలో నగరపాలక సంస్థ పరిదిలో ప్రజలకు కల్పించిన మౌలిక సదుపాయాలు, పార్కులు, జంక్షన్ల సుందరీకరణ, డివైడర్స్ అభివృద్ధి, మెరుగైన పారిశుధ్యం, ప్రజలకు కలుపించిన జీవన ప్రమాణాలు, ప్రజలకు అందిస్తున్న ప్రతి రోజు మంచి నీరు మరియు త్వరలో అందించ బోయే 24 గంటల మంచి నీటి సరఫరా లాంటి పారామీటర్స్ అంశాల పై ప్రత్యేక బృందం నగరంలో సర్వే చేసి పే జల్ సర్వేక్షన్ అవార్డు కు కరీంనగర్ ను ఎంపిక చేసింది. మన రాష్ట్రం లో గ్రేటర్ హైదరాబాద్ తో పాటు కరీంనగర్, వరంగల్, ఖమ్మం నగరాలకు అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, కరీం నగర్ నగరపాలక సంస్థ అవార్డు ల పంట పండటం మా పాలకవర్గం పనితీరుకు నిదర్శనం అన్నారు. చిత్తశుద్ధితో పారదర్శకంగా ప్రజలకు మా పాలకవర్గం ఎన్నో సేవలు అందిస్తుందన్నారు. పెద్దలు వినోద్ కుమార్, మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహకారం తో నగరపాలక సంస్థ పరిదిలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించి వారి జీవన ప్రమాణాలు రేటును పెంచామన్నారు. నగరంలో సుందరమైన రోడ్లు నిర్మాణం చేయడంతో పాటు డివైడర్లను నిర్మాణం చేసి పార్కులు, జంక్షన్లను సుంధరంగా తీర్చిదిద్దామన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**చింతపల్లి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
ఎన్నికల సమయంలో తమ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద శని వారం జరిగిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందన్న భయం ప్రతిపక్ష నాయకుల కళ్లలో ప్రస్ఫుటంగా కనిపిస్తుందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తుందని, మరో రెండు గ్యారెంటీలు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు 500 రూపాయలకే సిలిండర్ ను పంపిణీ చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్ళినా గాని, తమ ప్రభుత్వం ఇచ్చిన మాటను నెరవేర్చడానికి కృషి చేస్తుందన్నారు. రైతుబంధు డబ్బులు రానివారందరికీ పదిహేను రోజులలో



డబ్బులు చెల్లించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. రైతుబంధు డబ్బులు తమ ప్రభుత్వం ఇవ్వదని, ప్రతిపక్ష నాయకులు పనిగట్టుకుని చేస్తున్న చెత్త ఆరోపణలు ప్రజలు నమ్మరాదని ఆయన కోరారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని రాబోయే కాలంలో నగదుతోపాటు తులం బంగారం అందజేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలలో లబ్ధి పొందడానికి ప్రజలు దళారులను ఆశ్రయించరాదని ఆయన కోరారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన 50 మంది మహిళలకు ఆయన కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ,తాసిల్దార్ ఎండి శంషుద్దీన్ ,ఎంపీడీవో సుజాత, ఎంపీటీసీలు నల్లవెల్లి సదానందం, చెట్టుపల్లి కృష్ణమ్మ రాములు, కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఎండి జహంగీర్, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతం సంజీవరెడ్డి, జంగిటి నరసింహా రవి నాయక్, హరి నాయక్, కొండూరు పవన్ కుమార్, స్థానిక మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కాయితి జితేందర్ రెడ్డి, ఎరుకల వెంకటయ్య గౌడ్, ఉప్పు శ్రీశైలం, కంబాలపల్లి యాదగిరి, గునమోని కొండల్,డిప్యూటీ తాసిల్దార్ ఎండి,అర్షద్ , ఆర్ ఐ.యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
మండల కేంద్రానికి చెందిన ఒక పత్రికా విలేఖరి వనమాల వెంకటేష్, మాధవి దంపతుల కుమార్తె చిన్నారి చైత్ర, ప్రథమ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని శ్రీ సాయి సుమంగళీ గార్డెన్లో శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని చిన్నారి చైత్ర ను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు డి .సంజీవరెడ్డి ,ముచ్చర్ల యాదగిరి ,కొండూరు పవన్ కుమార్, అంగిరేకుల గోవర్ధన్, జంగిటి నరసింహ, ఎరుకల వెంకటయ్య గౌడ్, హరి నాయక్, రవి నాయక్, ఎండి జాంగిర్, ఎండి రియాజ్ పాషా ఎస్ కే .సలీం పాషా, కాసారపు శ్రీనివాస్, రామిని నగేష్, కడారి రవికాంత్, గుణమోని కొండల్, కంబాలపల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్షరాభ్యాస వేడుకలు



**చింతపల్లి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
మండలంలోని వర్కాల గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం అక్షరాభ్యాస్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుగుణ చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు.అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు పుణ్యాలు ,హెల్పర్ శారద, చిన్నారుల తల్లులు ,తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలంగాణ వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షులు సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం కోదాడ తేజ విద్యాలయలో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలలో భాగంగా సైన్స్ సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మానవ వికాస వేదిక అధ్యక్షులు సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు చక్కటి సందేశం ఇస్తు, శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి సైన్స్ ఎలా నేర్చుకోవాలి , సైన్స్ ఉపయోగాలు వాటిని విద్యార్థులు తెలిపారు. చిన్నతనం నుంచే ప్రశ్నించే తత్వం, ప్రతిదానికి కారణాన్ని తెలుసుకునే తత్వం అలవర్చుకోవాలన్నారు .పాఠం విని బయట వాతావరణం లో పరీక్షించుకోవాలి అన్నారు. అనంతరం పిల్లలు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపల్ రమా సోమిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మంత్రి ప్రగధ వేణుగోపాల్ ,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ..

- రవీంద్రభారతి హైస్కూల్‌లో ఘనంగా సూపర్ పాలన దినోత్సవం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ పట్టణంలోని రవీంద్ర నగర్‌లో గల రవీంద్ర భారతి హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే సాధించలేనిది ఏమీ ఉండదని రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు.విద్యార్థులు ఈరోజు ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి విద్యార్థులకు బోధించడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. ఈ పాఠశాలలో చదివిన చాలా మంది విద్యార్థులను కలెక్టర్లుగా,డాక్టర్లుగా, ఇంజనీర్లుగా అయ్యారని వారి విధంగానే మీరందరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. విద్యార్థులు ఉపాధ్యా య వృత్తిని చేపట్టి వివిధ అధికారుల పాత్ర పోషించారు. ఎంఈఓగా నవ్య, డీఈవోగా సిహెచ్ పల్లవి, కలెక్టర్ కే.ప్రణీత, ఆర్జెడిగా రేణుక,విద్యాశాఖ మంత్రిగా ఈ.అక్షయ,



సీఎంగా ఎంచందన, అధికారుల పాత్ర పోషించారు. అనంతరం సెల్ఫ్ గవర్నమెంట్ పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర భారతి స్కూల్ కస్పాండెంట్ కందుల మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రమాదేవి, రామ్ రెడ్డి,వెంకట్ రెడ్డి, వేణుగోపాల్, లక్ష్మణ్, ఆసిఫ్, విజయలక్ష్మి, పద్మ, రాజ్యం, మౌనిక, సుమతి, దీపిక, లలిత, జ్యోతి, అనిత, సునీత తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఐ సెయింట్ పాల్స్ చర్చి శత సంవత్సర వేడుకలు..

- పరకాలలో భారీ ర్యాలీ

**పరకాల, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
పరకాల పట్టణ కేంద్రంలో సిఎస్ఐ సంస్థను స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా. శత సంవత్సరాల వేడుకలు సీఎస్ఐ సెయింట్ పాల్స్ చర్చి వారి ఆధ్వర్యంలో ఘనంగా పరకాల అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్ కూడలి వరకు అందరు కలిసి భారీగా ర్యాలీతో పరకాల సిఎస్ఐ సెంట్ పౌల్స్ చర్చి వరకు ర్యాలీ నిర్వహించారు, అదేవిధంగా పెద్దలు మరియు కరీంనగర్ అధ్యక్ష మండలం రెవ, రూబెన్ మార్క్ బిషప్ తండ్రిగారు పాల్గొని డిజె సౌండ్ సిస్టం పాటలతో డ్యాన్సులు వేస్తూ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గత సంవత్సరాల ఎన్నో ఏండ్ల నుండి నడిపిస్తున్న సంస్థను స్థాపించిన కాలం నుండి నేటి వరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఘనత సిఎస్ఐ సమస్త ఎన్నో వివిధ కార్యక్రమాలు చేపట్టిందని రేవ కె. రూబేన్ మార్క్ తండ్రి ర్యాలీలో చెప్పడం జరిగింది. భారీ ర్యాలీలో సంఘ పెద్దలు మరియు పెద్ద



ఎత్తున సి ఎస్ ఐ పరకాల పట్టణం మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన సంఘం యొక్క గ్రామాల నుండి వచ్చిన పాస్టర్లు, స్త్రీల మైత్రి, యూత్, చిన్నపిల్లలు పాల్గొని సంతోషాలతో పాటలు పాడుతూ కోలాటాలతో నృత్యం చేస్తూ ఆనందాలతో వెల్లువిరిసింది. పరకాల సెంట్ ఫాల్స్ చర్చి పెద్ద సంఘం కింద వివిధ గ్రామాల నుండి వచ్చిన చర్చి సంఘం అందరూ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.

## ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు...

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
ప్రపంచ ప్రింటర్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ లో అచ్చు యంత్రం కనుగొన్న జాన్ గూటెన్ బెర్గ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తాము ఉపాధి పొందుతూ మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రింటింగ్ వృత్తినే నమ్ముకుంటూ అనేక ఏళ్లుగా జీవనం సాగిస్తున్నామని నేడు రోజు రోజుకీ పెరుగుతున్న ధరలతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ప్రభుత్వాలు తమకు రాయితీలు కల్పించి ఆదుకోవాలని అన్నారు. ఈ వృత్తిపై అనేక మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు అందించి ప్రింటర్ల



సంక్షేమానికి కృషి చేయాలి అన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకుని అంతర్జాతీయ ప్రింటర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోదాడ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి సుంకు శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు సూరపరెడ్డి చంద్రారెడ్డి,మైలారి శెట్టి రమేష్,దాసరి శ్రీనివాస్,మాడూరి వెంకటేశ్వరరావు,జీవన్ బొడ్డుగోపాల్,శరత్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి టాలెంట్ టెస్ట్ పోస్టర్ విడుదల

**పరకాల, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
నడికుడ మండలం రాయపర్తి ప్రభుత్వ హైస్కూల్లో ఈనెల 26వ తారీకు జరిగే పరకాల మరియు నడికుడ మండలాల టెన్త్ టాలెంట్ టెస్ట్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పోస్టల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎస్ఎఫ్ఐ టెన్త్ టాలెంటేషన్ నిర్వహిస్తుందని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా మన పరకాల మరియు నడికుడ మండలాలలో నిర్వహిస్తున్నామని ఈ టెన్త్ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో బోర్డ్ ఎగ్జాం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టడానికి అలాగే వారి



సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపయోగపడుతుందని కావున విద్యార్థులందరూ నిరంతరం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినాదంతో ముందుకు సాగుతున్న ఎస్ఎఫ్ఐ నిర్వహించే టెన్త్ టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ . స్టాలిన్.విద్యార్థులు పాల్గొన్నారు

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి



**చింతపల్లి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
మండలంలోని సాయి సుమంగళి గార్డెన్స్ లో శనివారం జరిగిన ఒక దినపత్రిక విలేకరి వనమాల వెంకటేష్ ,మాధవి ల కూతురు చైత్ర మొదటి పుట్టిన రోజు వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరటి మల్లేష్, తిరుమణి పాపయ్య, బాదేపల్లి నిరంజన్, వీరమల్ల వెంకటయ్య, జూలురు శ్రీధర్,గంటెల ఆంజనేయులు, ఆరెకంటి రాధాకృష్ణ, సిమర్ల కృష్ణ యాదవ్,మునగాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో 10 విద్యార్థుల వీడ్కోలు వేడుక



**ఆర్మూర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
ఆర్మూర్, బ్రాహ్మణపల్లి రహదారి క్రాసింగ్ వద్ద ఉన్నటువంటి అల్ఫోర్స్ నరేంద్ర పాఠశాల యందు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని విద్యార్థులు ప్రాథమిక దశ నుండే అన్ని విషయాల పట్ల పట్టు సాధించాలని తద్వారా సమాజంలో ఉత్తమమైన స్థానాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా ఉపాధి అవకాశాలను చాలా సులభంగా సద్వినియోగం చేసుకోగలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి, అన్నారు.' ఆర్ డెంట్, పేరుతో నిర్వహించబడిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాతా విగ్రహానికి పూల మాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదివి పదవ తరగతిలో మంచిర్యాంకులు సాధించాలని పదవ తరగతి మీ భవిష్యత్తుకు ఒక మలుపుగా ఉంటుందని అందరూ చక్కగా చదివి పరీక్షలు ధైర్యంగా ఎదుర్కోవాలని అందరూ మంచి గా కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న విద్యాసాగర్ రావు



**చింతపల్లి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్లో శనివారం జరిగిన పత్రికా విలేకరి వనమాల వెంకటేష్ మాధవి ల కూతురు చిన్నారి చైత్ర పుట్టినరోజు వేడుకల్లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉజ్జిని విద్యాసాగర్ రావు పాల్గొని చైత్రను ఆశీర్వదించారు. ఆయన వెంట ప్రముఖ వ్యాపారి వరికుప్పల వెంకట్రాములు, ఆదిరాళ్ల కృష్ణయ్య, యాదగిరి ,వేణు, రాజు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ పీఏసీఎస్ ఇంచార్జీ చైర్మన్‌గా బుడిగం నరేష్

- నియామక పత్రం అందజేసిన డిసీఓ పద్మ...



**కోదాడ, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
కోదాడ పీఎస్ ఏఎస్ ఇంచార్జీ చైర్మన్‌గా బుడిగం నరేష్ కు డిసిఓ పద్మ శనివారం నియామక పత్రం అందజేశారు. ఇటీవల చైర్మన్‌గా ఉన్న ఆవులు రామారావు పై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో చైర్మన్ పదవి ఖాళీ అయింది. పరిపాలన వ్యవహారాల నిమిత్తం తిరిగి కొత్త చైర్మన్ నియామకం అయ్యే వరకు వైస్ చైర్మన్ నరేష్ కు ఇన్చార్జి చైర్మన్ గా నియామకం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కమతం వెంకటయ్య, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో మార్చి 3వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి అదనపు కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో సమన్వయ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 5 సంవత్సరముల లోపు 62071 మంది చిన్నారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. మార్చి 3వ తేదీన పోలియో చుక్కలు వేసేందుకు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం చేపట్టినందున సంబంధిత అధికారులు సమన్వయంతో విజయం సాధించాలన్నారు. ప్రధానంగా మురికివాడలు లక్ష్యంగా పెట్టుకోవాలని బస్టాండ్ రైల్వే స్టేషన్ వంటి ప్రధాన కేంద్రాలలో పోలియో చుక్కలు వేసేందుకు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. పల్స్ పోలియో చుక్కల విశిష్టతపై విస్తృత ప్రచారం చేపట్టాలని గ్రామాలలో పట్టణాలలో ర్యాలీలు నిర్వహించాలని ఫ్లెక్సీల ద్వారా ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి మూడో తేదీన ఉదయం 7గంటల నుండి పల్స్ పోలియో కార్యక్రమం మొదలవుతుందని సాయంత్రం 6 గంటల వరకు నిరంతరంగా కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో రమాదేవి, జిల్లా వైద్య శాఖ అధికారి అంబరీష, మున్సిపల్ కమిషనర్ రవీందర్, విద్యాశాఖ ఏసీఈ అధికారి శ్రీరాములు, డివిజనల్ పంచాయతీ అధికారి గంగా భవాని, విద్యుత్ శాఖ ఏడిఈ ఇందిర, పల్స్ పోలియో ఇమ్యునైజేషన్



అధికారి డాక్టర్ విజయకుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డా.బిలోజి నాయక్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులుగా డా.బిలోజి నాయక్ ను నియమించారు. రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షులు డా.జె.కళ్యాణ్ నాయక్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. 2024కు సంబంధించిన నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. అందులో బిలోజి నాయక్ కు రాష్ట్ర ఉపాధ్యక్షుల హోదాను కట్టబెట్టారు. నిజామాబాద్ కు చెందిన బిలోజి నాయక్ వైద్యునిగా అందరికీ సుపరిచితుడు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపినా బీజేపీ కార్యవర్గం అవకాశం ఇవ్వలేదు. రాష్ట్ర కమిటీలో అవకాశం ఇవ్వడం పట్ల బిలోజి నాయక్ రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి అభినందనలు

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**



రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా నియమతులైన డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు డా.జిల్లెల్ల చిన్నారెడ్డి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా నియామకం కావడం హర్షనీయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు 40 యేళ్ళ సుదీర్ఘ రాజకీయ జీవితం లో మచ్చలేని నాయకుడిగా పేరుగాంచిన డా. జిల్లెల్ల చిన్నారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి క్యాబినెట్ హోదాతో కూడిన సముచిత స్థానాన్ని కల్పించి గౌరవించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియామకం కావడం వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు నిస్తుందని ఆయన ఆశ భావం చేశారు రాజకీయంగా ఎంతో అనుభవం గల చిన్నారెడ్డి రాష్ట్ర క్యాబినెట్లో స్థానం దక్కడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జంపాల వెంకటమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం పెరుమండ్లగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన పిడుగు చిన్న కొమ్మురమ్మ కుంటంబసభ్యులను పరామర్శించి, తదనంతరం రాంనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బర్ల రాజు కుమారడు బర్ల గోపాల్ ఈతకు వెళ్లి చెరువులో పడి మరణించగా వారి కుటుంబ కుటుంబ సభ్యులకు, అదే గ్రామానికి చెందిన మహమ్మద్ రషీద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని మనో ధైర్యం కలిగించినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, గడ్డం శివరాం ప్రసాద్, ఐనవోలు మండలం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు



**కోదాడ, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**

ప్రపంచ ప్రింటర్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ లో అచ్చు యంత్రం కనుగొన్న జాన్ గూటెన్ బెర్గ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తాము ఉపాధి పొందుతూ మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రింటింగ్ వృత్తినే నమ్ముకుంటూ అనేక ఏళ్లుగా జీవనం సాగిస్తున్నామని కానీ నేడు రోజురోజుకీ పెరుగుతున్న ధరలతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ప్రభుత్వాలు తమకు రాయితీలు కల్పించి ఆదుకోవాలని అన్నారు. ఈ వృత్తిపై అనేక మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు అందించి ప్రింటర్ల సంక్షేమానికి కృషి చేయాలి అన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకుని అంతర్జాతీయ ప్రింటర్స్ డే శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోదాడ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి సుంకు శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు సూరపరెడ్డి. చంద్రారెడ్డి,మైలారి శెట్టి. రమేష్,దాసరి. శ్రీనివాస్,మాదూరి. వెంకటేశ్వరరావు,జీవన్, బొడ్డు. గోపాల్,శరత్ తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాలు పట్టించుకోక కూలీలుగా మారాం...

- **మా పంటలను కాపాడండి మమ్మల్ని ఆదుకోండి...**
- **ఎత్తిపోతల పథకాలను ప్రారంభించాలని రైతుల వేడుకలు...**
- **లిఫ్టులను పునరుద్ధరించి సాగునీరు అందించి రైతుల నాదుకుంటాం....**
- **నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**కోదాడ, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**

హుజూర్నగర్ నియోజకవర్గంలోని మేళ్లచెరువు మండలం నక్కగూడెం ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసి వస్తున్న మంత్రులు కిష్టాపురం గ్రామ రైతు చీమలమర్రి గోవిందరెడ్డి మిర్చి తోటలో మిర్చి ఏరుతున్న కూలీల వద్దకు మంత్రులు వెళ్లి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా కృష్ణాపురం గ్రామానికి చెందిన మహిళలు తమ పొలాలకు నీరందక పంటలు లేక 10 సంవత్సరాలుగా కూలీలుగా జీవనం వెళ్లబుచ్చుతున్నామని మాకు ఎత్తిపోతల పథకం ప్రారంభించి మరల తమ పొలాలలో పంటలు వేసుకునే విధంగా చూడాలని మంత్రులను వారు వేడుకున్నారు. ఈ సందర్భంగా నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఎత్తిపోతల పథకాలను ప్రారంభిస్తానని మారుమూల గిరిజన రైతులందరికీ ఎత్తిపోతల పథకాలను ప్రారంభించి సాగునీరు అందిస్తానని దానిలో భాగంగా నక్కగూడెం ఎత్తిపోతల పథకాన్ని 35 కోట్ల రూపాయలతో పునరుద్ధరణ పనులు చేపట్టడానికి శంకుస్థాపన చేయడం జరిగిందని మంత్రి రైతులకు, మహిళా కూలీలకు తెలిపారు. 3200 ఎకరాలు సాగునీరు అందిస్తానని మంత్రి పేర్కొన్నారు. సంతోషంతో మహిళా కూలీలు తమ ఆనందాన్ని చప్పట్ల రూపంలో వెలిబుచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, బట్టి విక్రమార్క మహిళా కూలీలతో మాట్లాడుతూ... మీరు డ్వాక్రా సంఘంలో ఉన్నారా అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్ని డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. అక్కడే ఉన్న రైతులు పిఆర్ సిమెంట్ ఫ్యాక్టరీ నుండి కృష్ణాపురం అడ్డరోడ్డు వరకు రోడ్డు నిర్మాణం కావాలని రైతులు అడిగిన వెంటనే రాష్ట్ర రోడ్డు రవాణా, సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి వారం రోజులలో టెండర్లు పిలిచి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వారికి



తెలిపారు. అక్కడినుండి బయలుదేరిన మంత్రులు పీక్లా నాయక్ తండ వద్ద రోడ్డు పక్కన మిర్చి తోటలోని తమ్మారం, చింతిర్యయాల కూలీలు నన్న బి మహాలక్ష్మి నాగరత్నం సైనా బి లతో మంత్రులు ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన చేవెళ్లలో ప్రియాంక గాంధీ చేతుల మీదుగా 200 యూనిట్ల వాడుకునే నిరుపేద కుటుంబాలకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించనున్నట్లు మంత్రులు వారికి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం మళ్లీ వచ్చినందుకు ఆనందంగా ఉందని మహిళలను రైతులను ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం తోడ్పడాలని వారి కోరారు మిగిలిన అందరూ ఆనందంగా వారికి తమ ఆనందాన్ని వెలిబుచ్చారు.

## వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసమే సంకల్పయాత్ర

- **పాలమూరుకు డీకే అరుణ జాతీయహోదా తెచ్చి ఓట్లు అడగాలి**
- **టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత**

**మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధిపొందడానికే బీజేపీ సంకల్పయాత్రలు చేపట్టిందని టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సంకల్పయాత్రలో కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్న డీకే అరుణ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చి ఎన్నికల్లో ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఈ పదేళ్లలో తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ను లక్ష్యంగా చేస్తూ, ప్రజలను మభ్యపెడుతూ యాత్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ పదేళ్ల కాలంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలో ఎందుకు ప్రయత్నించలేదన్నారు. జిల్లాలో కాంగ్రెస్ హయాంలోనే కట్టిన ప్రాజెక్టుల వల్లే సాగునీరు అందుతున్న విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగైపోతుందని, అందుకోసమే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ ను ఓడించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మరో



అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి విద్యార్థి దశ నుంచి పార్టీలో ఉండి ఒకే సిద్ధాంతం కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. బీజేపీలో సీట్లు అడుగుతున్న డీకే అరుణ, జితేందర్ రెడ్డి లు ఇప్పటివరకు ఎన్ని పార్టీల జెండాలు మార్చారో ప్రజలకు తెలుసన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ జాతీయ నాయకత్వం వివక్ష చూపిస్తుంటే ఇక్కడి నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో అధిక సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని అన్నారు. సమావేశంలో జిల్లా మీడియా సెల్ సీజే బెనహర్ , నాయకులు సాయిబాబా , లింగంనాయక్, అవేజ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ రంగనాథ స్వామివారి బ్రహ్మోత్సవాలు



**చౌటుప్పల్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**

చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రంగనాథ స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,దోసపాటి అశోక్,కొండ యాదగిరి, రోషనగారి అశోక్,ఎర్ర అంజయ్య,మెట్టు మహేశ్వర్ రెడ్డి,నెల్లంకి రాఘవేంద్ర,సిద్దిగుళ్ల లింగస్వామి బి.ఎం.కె గౌడ్ బి. ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా దొంగ అరెస్ట్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**

అంతర్ జిల్లా దొంగను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సూర్యాపేట డిఎస్పి జి. రవి తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... నల్లగొండ జిల్లా అడవి దేవులపల్లి మండలానికి చెందిన కుర్ర తుల్చ డిజె అమ్లిఫైయర్స్ , ఎలక్ట్రానిక్ పరికరాలు కలిగిన వాహనాన్ని తీసుకు వెళ్తుండగా అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసిన వస్తువులుగా నిందితుడు ఒప్పుకున్నట్లు తెలిపారు. కోదాడకు చెందిన ధరావత్ బాలకృష్ణ,గురు చరణ్ నల్లగొండ జిల్లాకు చెందిన రమావత్ వంశీలతో కలిసి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. నిందితుని వద్దనుండి 25 లక్షల విలువ గల సౌండ్ సిస్టమ్స్ సంబంధించిన ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇతర ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని త్వరలో వారిని అదుపులోకి తీసుకుంటామని అన్నారు. పట్టణ సిఐ రాజశేఖర్, ఎస్ఐలు యాకూబ్, లోకేష్, బాలకృష్ణ ,క్రైమ్ సిబ్బంది కరుణాకర్ ,కృష్ణ, సైదులు, ఆనంద్, మధు ,ఐటీ సెల్ సుధాకర్ రవి లను అభినందించి పారితోషకం అందజేశారు.

## ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**

ఎమ్మెల్సీ, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మేడారం శ్రీ సమ్మక్క-సారక్క తల్లుల దర్శనానికి వెళ్లి వస్తుండగా మార్గమధ్యలోని ఎన్ఎస్ఆర్ హోటల్ లో మర్యాదపూర్వకంగా కలిసిన వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఆర్ గ్రూప్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత నాయినేని సంపత్ రావు, గడ్డం శివరాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**

కాటారం సబ్ డివిజన్ మండలాలైన కాటారం, మహాముత్తారం, మలహర్ రావు,మహదేవ పూర్, పలిమెల మండలాల్లో శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 51 కేజీల కేకును కట్ చేసి, బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా శంకరపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేవరంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9, 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,



పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**చింతపల్లి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**



దేవరకొండ పట్టణంలో శనివారం జరిగిన వివాహ వేడుకలలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, పిఎసిఎస్. చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, అరేకంటి రాములు,రమావత్ తులిసిరాం, వడిత్య బాలు,తదితరులు ఉన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గంలో నడవాలి

- **ఎమ్మెల్యే బత్తుల**
- **ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో గిరిజనులు**
- **ఆటపాటలతో భారీ ర్యాలీ**
- **పెద్దసంఖ్యలో హాజరైన గిరిజన ప్రజాప్రతినిధులు, నేతలు**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**

గిరిజనుల ఆరాధ దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గంలో నడవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి ఉత్సవాలలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి ఆర్డీఓ కార్యాలయం మీదుగా పోస్ట్ ఆఫీస్, రాజీవ్ చౌక్, ఆర్టీసీ బస్టాండ్, శకుంతల టాకీస్ మీదుగా ఎన్ఎస్పి క్యాంపు లోగల (సంత్ సేవాలాల్ భవన్ మాజీ ఎమ్మెల్యే ధీరావత్ రాగ్య నాయక్ భవన్) వరకు సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ఆటపాటలతో నృత్యాలు చేస్తూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు తండా నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. నిర్వహించిన మహా భగ్ బండారు కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ ఆర్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామ్ చందర్ నాయక్‌లు మాట్లాడుతూ ఉత్తమ సమాజ స్థాపకుడు సంత్ సేవాలాల్ అని సేవలను కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడవాలి అన్నారు. కోయల్ రమేష్ మహారాజ్ మాట్లాడుతూ గిరిజనులంతా ఏకతాటిపై నడిచి సేవాలాల్ ఆశయాలను ఆచరణలో అమలు చేయాలన్నారు. ట్రైకా మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ దైవం సంత్ సేవాలాల్ అన్నారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ధైర్య సహాసాలకు ప్రతీకగా నిలిచిన సేవాలాల్ మహారాజ్ బంజారా గిరిజనులకు ఆదర్శమన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ చూపిన బాటలో గిరిజన యువత నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల ఎంపీపీ నందిని రవితేజ, పిడి రాజ్ కుమార్, టిపిసిసి సభ్యులు చిరుమరి కృష్ణయ్య,తహసిల్దార్ హరిబాబు,ఆర్ఐ సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు దేశిడీ శేఖర్ రెడ్డి, రవి నాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, రామకృష్ణ, బిజెపి జిల్లా నాయకులు రతన్ సింగ్ నాయక్, మాజీ సర్పంచులు నాగు నాయక్, ఉషా నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సిద్దు నాయక్, మండల విద్యాధికారి మాలోతు బాలాజీ నాయక్, మంగ్యా నాయక్, వెంకన్న, భీమ్లా నాయక్, బాలు నాయక్, లక్ష్మణ్ నాయక్, గోపి నాయక్, ఎల్ఐసి నాయకులు భీమ్లా నాయక్,బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, డిసిసి



ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, మాజీ వైస్ ఎంపీపీ బాలు నాయక్, ఎస్బిఐ మేనేజర్ నాణిక్య నాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సైదులు నాయక్, ఏఐఎఫ్బి పరాంగి రాము, బాలాజీ నాయక్, అంజిరెడ్డి, మోహన్ నాయక్, మాన్య నాయక్, భాస్కర్ నాయక్, మురళి ముదిరాజ్, డివైఎఫ్ఐ నేతలు రవి నాయక్ నాగు నాయక్ కృష్ణా నాయక్, హరి నాయక్, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలే శ్రీనివాస్, లింగా నాయక్, మంగా నాయక్, అర్జున్, డాక్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమకు అండగా ఎస్ఆర్‌కె పాల డైరీ...

- ఎస్ఆర్‌కె పాల డైరీ వ్యవస్థాపకులు బండారి మారుతి...

**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
పాడి పరిశ్రమకు అండగా ఎస్ఆర్‌కె పాల డైరీ(శివరామకృష్ణ పాల డైరీ) ఉంటుందని ఎస్ఆర్‌కె పాల డైరీ వ్యవస్థాపకులు బండారి మారుతి అన్నారు. పాల ఉత్పత్తిదారులకు అండగా శివరామకృష్ణ( ఎస్ ఆర్ కె) పాల డైరీ ఉంటుందని వ్యవస్థాపకులు బండారి మారుతి అన్నారు. జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా దాదాపు 22 కోట్ల వ్యయంతో అత్యుత్తమమైన యంత్ర సామాగ్రితో నిర్మించిన ఎస్ ఆర్ కె పాల డైరీ ని శనివారం వ్యవస్థాపకులు బండారి మారుతి, వారి కుమార్తె శివాత్మిక, కుమారుడు శివరామకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో తాను కూడా పాల వ్యాపారం చేశాని పాడి రైతుల కష్టాలు తనకు తెలుసునని, వారికి అండగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ డైరీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని పాడి రైతులు దూరప్రాంతాలకు వెళ్లకుండా వారికి అందుబాటులో ఉండే విధంగా పాల డైరీ ని ఏర్పాటు చేసి వారికి తగినంత ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బ్యాంకు తరహాలోనే ఎస్ ఆర్ కె పాల డైరీ ఆధ్వర్యంలో బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చి పాడి గేదెలను



కొనుగోలు చేసుకుని వాటి ద్వారా వచ్చే పాలను ఈ డైరీలోనే అమ్ముకునే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇండియాలో ఉన్న టాప్ టెన్ పాల డైరీలో ఎస్ఆర్‌కె పాల డైరీ ఉండాలనే ఉద్దేశంతో ఈ సంవత్సరం జమ్మికుంట మండల కేంద్రంలో పాల డైరీ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ డైరీలో నిరుద్యోగులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఎస్ ఆర్ కె నుండి వచ్చే పాల డైరీ లో అత్యధిక క్వాలిటీ అతి తక్కువ ధరలతో మిల్క్ ప్యాకెట్లు, పెరుగు, నెయ్యి లాంటి ఉత్పత్తులన్నీ త్వరలోనే బయటకు వస్తాయని, ప్రతినిత్యం 1,30,000 లీటర్ల పాలను ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు.



అనంతరం తెలంగాణ టీ ప్రోమోను విడుదల చేశారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని మండలాలలో తెలంగాణ టీ సంస్థలను ఏర్పాటు చేసి అందులో పని చేస్తున్న ఉద్యోగులను తమ సంస్థలో భాగస్వామ్యులుగా చేస్తామని మారుతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాజ్ కుమార్, రాష్ట్ర రైస్ మిల్ ఉపాధ్యక్షులు మోహన్ రావు, జిల్లా అధ్యక్షులు నరసింహారావు, గర్రేపెల్లి రాజమౌళి, సీఈఓ కృష్ణారావు, ఏజీఎం భాస్కర్, జీఎం మధు, ఆర్ ఎం సురేష్, ముకుంద రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన టీఎన్జీఓఎస్ ఉద్యోగులు



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
జిల్లాకు విచ్చేసిన ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను ఆర్ అండ్ బీ వసతి గృహం నందు, టీఎన్జీవోస్ పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసి, ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఉద్యోగులకు సంబంధించిన పిఆర్సి మరియు పెండింగ్ సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించుటకు కృషి చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రులకు ఎంప్లాయ్ జే ఏ సి జిల్లా చైర్మన్ అలుక కిషన్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ లు ధన్యవాదాలు తెలిపారు.

## పలు కుటుంబాలకు పరామర్శ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
వీణవంక మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించిన హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. రెడ్డి పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అజ్జు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రెడ్డిపల్లి ఎంపిటిసి లక్ష్మీ భూమయ్య లను పరామర్శించారు. రోడ్డు ప్రమాదం గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట పాడి సాయినాథ్ రెడ్డి, పోతుల నర్సయ్య, అడిగొప్పల సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, సుమన్ తదితరులున్నారు.

## గ్రామదేవతలే గ్రామానికి శ్రీరామరక్ష..

- బ్రాహ్మణపల్లిలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన.
- బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి

**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
గ్రామదేవతలే గ్రామానికి శ్రీరామరక్ష అని ప్రతి గ్రామంలో ఒక గ్రామ దేవత ఉంటుందని ఆ గ్రామదేవతదే ఆ గ్రామాన్ని కాపాడతాయని భారతదేశ సంప్రదాయంలో భాగంగా గ్రామ దేవతలను పూజించడం మన ఆనవాయితీ అని ఆనవాయితీని కొనసాగిస్తూ బ్రాహ్మణపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం గొప్ప శుభకార్యమని యాప్ టీవీ సీఈవో పాడి ఉదయనంద రెడ్డి అన్నారు. శనివారం వీణవంక మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో భూలక్ష్మి శ్రీలక్ష్మి బొడ్రాయి సమేత ప్రతిష్టాపన కార్యక్రమానికి పాల్గొన్న ఉదయ్ నందన్ రెడ్డి గ్రామస్తులకు గ్రామ దేవతల ప్రతిష్టాపన కార్యక్రమం కొరకు తన వంతు సహాయంగా 25 వేల ఆర్థిక సహాయాన్ని ఆ గ్రామస్తులకు అందించారు. ఈ సందర్భంగా ఉదయ్ నందన్ రెడ్డి మాట్లాడుతూ, దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని అలాంటి పల్లెల్లో గ్రామ దేవతలను ప్రతిష్టించుకుని పల్లె ప్రజలందరూ కూడా భక్తిశ్రద్ధలతో ఆ అమ్మవార్లను కొలుచుకుంటూ గ్రామం బాగుండాలని గ్రామంలో పాడిపంటలు మంచిగా పండాలని భక్తిశ్రద్ధలతో చేసే పూజలు ఎప్పటికీ వృధా కావని ఆయన అన్నారు. బ్రాహ్మణపల్లి గ్రామస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో భూలక్ష్మి మా లక్ష్మి బొడ్రాయి సమేత ప్రతిష్టాపన కార్యక్రమాన్ని



నిర్వహించడం అభినందించదగ్గ విషయమని ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఆడపడుచులు గ్రామస్తులు అందరు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషించదగ్గ విషయమని ఆయన అన్నారు. భారతదేశంలో టెక్నాలజీ ఎంత పెరిగినప్పటికీ ప్రజల్లో భక్తి భావం మాత్రం తగ్గడం లేదని ఆ భక్తి భావంతోనే భారతదేశం అన్నపూర్ణ దేశంగా ఉందని పల్లెల్లో పచ్చదనం ఉండాలంటే సమృద్ధిగా వర్షాలు పడాలని అదంతా కూడా ఆ గ్రామదేవతల ఆశీస్సులతోనే అని ఆయన అన్నారు. అనంతరం ఉదయ్ నందన్ రెడ్డిని గ్రామ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ గాజుల ప్రసన్న వీణవంక మాజీ సర్పంచ్ చెన్నాల ఐలయ్య గుడిక కుమార్ అమ్మల రాజు మహమ్మద్ హకీం రెడ్డి శరత్ రెడ్డి మండల కొమురయ్య గాజుల రాము, కడారి రాజ కొమురయ్య వినవేల రాజయ్య ఏడవెల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**జగిత్యాల, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
జగిత్యాల అర్బన్ మండలం అంబారి పేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 24వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సతీమణి రాధిక లు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలుచేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దంపతులు దావా వసంత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం రమణీయం శ్రీవిశ్వేశ్వర స్వామి కళ్యాణం



**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని బొమ్మలగుడి శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శనివారం వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య శ్రీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కమనీయం రమనీయంగా ఆలయ అర్చకులు వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శనివారం 85వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవ%శీ% ఆలయ ట్రస్టీలు అయిన కొండూరు కుటుంబ సభ్యులు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నేత్రపర్వంగా వీక్షించి మొక్కులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు ఆలయ అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల సింగిల్ విండో చైర్మన్‌పై వీగిన అవిశ్వాసం

**మల్యాల, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగ రెడ్డి పై డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం శనివారం వీగిపోయింది. మెజార్టీ డైరెక్టర్లు రామలింగారెడ్డి పై మెజార్టీ డైరెక్టర్లు అవిశ్వాసం ప్రకటిస్తూ జిల్లా సహకార అధికారి ముందు సంతకాలు చేసిన ప్రతిని అందజేశారు. దీంతో నేడు అవిశ్వాస తీర్మానం కు హాజరు కావాల్సిందిగా మల్యాల సింగిల్ విండో డైరెక్టర్లకు నోటీసులు పంపించారు అయితే శనివారం జరిగిన అవిశ్వాస పరీక్షకు డైరెక్టర్లు ఎవరు హాజరు కాకపోవడంతో అవిశ్వాసం వీగిపోయినట్లు ప్రకటించారు.అవిశ్వాసం వీగిపోవాడంతో సింగిల్ విండో చైర్మన్ గా రామలింగారెడ్డి కొనసాగుతారని జిల్లా సహకార అధికారి పేర్కొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఉత్సాహంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

**కరీంనగర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని మరియు విద్యార్థులు ప్రాథమిక దశ నుండే అన్ని విషయాల పట్ల పట్టు సాధించాలని తద్వారా సమాజంలో ఉత్తమమైన స్థానాన్ని కైవసం చేసుకోవడమే



కాకుండా ఉపాధి అవకాశాలను చాలా సులభంగా సద్వినియోగం చేసుకోగలుగుతారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డావి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ వారి ఆధ్వర్యంలో 'అతిసర్గ' పేరుతో నిర్వహింపబడిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతిమాత విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయులు భోదించిన విషయాలను సమగ్రంగా సాధన చేసి విజయానికి చేరువ కావాలని మార్గదర్శకంగా కొనసాగాలని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా బాల్య దశనుండే ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గాని అనుసరిస్తూ లక్ష్య సాధనవైపు పయనించాలని కోరారు. ఉపాధ్యాయులు వారియొక్క కృషి ఎనలేనిదని వెలకట్టలేదని అభివర్ణిస్తూ వారు బోదించిన విషయాలు చాలా శ్రేయస్సుకరంగా ఉంటాయని భవిషత్ తరాలకు ఉపకరిస్తాయని వారు చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థలో విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సాహం అందిచండంతో పాటు పారితోషికాలను కల్పించడం జరుగుతున్నదని వారు చెప్పారు. 10వ తరగతి విద్యార్థులకు ఆనవాయితిగా వస్తున్నటువంటి వీడ్కోలు వేడుకలు విద్యాసంస్థలో సాంప్రదాయంగా కొనసాగుతున్నదని అదే సాంప్రదాయాన్ని నేడు అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ నిర్వహించడం జరిగినదని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ఉత్తమంగా బోధనను అందించినందుకు జాతీయ అంతర్జాతీయ పరీక్షల గురించి తెలియజేసినందుకు 10వ తరగతి విద్యార్థులు విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు, అహర్నిషలు కృషిచేస్తున్న పలువురు ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేశారు తోటి స్నేహితులతో వారి భావాలను పంచుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి హైలో హైలెస్సారే, మధుసూదన కృష్ణ, స్నేహం కావాలి మనకు, స్నేహ బంధం కొనసాగాలి ఎల్లప్పుడు, సొగసుచూడతరమా నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ప్రముఖ వ్యాపారి రావికంటి నరసింహమూర్తి మృతి

- మూర్తి మృతితో జమ్మికుంటలో విషాదం



**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణానికి చెందిన రావికంటి నరసింహమూర్తి (64) అనే వ్యాపారి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. జమ్మికుంట పట్టణంలో రావికంటి నరసింహమూర్తి గత 20 సంవత్సరాలుగా మణి జ్యోతి కాన్వసింగ్ నిర్వహిస్తూ ఎంతో మంది రైతులు వారికి సంబంధించిన ధాన్యాన్ని సరసమైన ధరలకు వ్యాపారులకు అమ్మిస్తూ రైతులకు అండగా నిలిచారు. మూర్తి అకస్మిక మరణంతో ఇటు వ్యాపారస్తులు అటు రైతులు శోక సముద్రంలో మునిగిపోయారు ఎవరిని నొప్పించక తన వ్యాపారాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ పదిమందికి చేదోడు వాదోడుగా ఉండే రావికంటి మూర్తి మరణాన్ని అతని సన్నిహితులు జీర్ణించుకోలేకపోయారు. మూర్తి ఆకస్మిక మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పట్టణంలోని వ్యాపారులు ఆత్మీయులు సన్నిహితులు అందరు కూడా ఘన నివాళులర్పించారు.

## ఈ నెల 26 నుండి రెండవ విడత ప్రజాహిత యాత్ర

- హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ నుండి ప్రారంభం
- బిజెపి శ్రేణులు యాత్రను సక్సెస్ చేయాలి
- బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



**కరీంనగర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రం నుండి ఈనెల 26 సోమవారం రోజున కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ రెండో విడత ప్రజాహిత యాత్రను ప్రారంభిస్తారని, హుస్నాబాద్ నియోజకవర్గం లోని బిజెపి శ్రేణులు , ప్రజలు యాత్రను సక్సెస్ చేయాలని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు కోరారు. శనివారం ఆయన కరీంనగర్లో రెండవ విడత ప్రజాహిత యాత్రను ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు సగటున 10 గ్రామాల్లో పాదయాత్ర చేసేలా రూట్ మ్యాప్ కూడా సిద్ధం చేశామన్నారు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో బండి సంజయ్ కు యాత్రకొనసాగుతుందన్నారు., 26 నుండి వచ్చే నెల 1వ తేదీ వరకు హుస్నాబాద్, హుజూరాబాద్ నియోజకవర్గాలలో ప్రజా హిత యాత్ర ను ఎంపీ బండి సంజయ్ కుమార్ కొనసాగిస్తారనన్నారు. తొలిరోజు కోహెడ మండలంలో ప్రారంభమయ్యే యాత్ర తీగలగుంటపల్లి, గోటమిట్ల, నారాయణపూర్, విజయనగర్ తోపాటు చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి, చిన్న ముల్కనూర్, చిగురుమామిడి, రేకొండ, బొమ్మనపల్లి గ్రామాల్లో ఎంపీ బండి కుమార్ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. రెండోరోజు హుస్నాబాద్ రూరల్ మండలంలోని మహ్మదాపూర్, నాగారం, పోతారం, హుస్నాబాద్, పందిళ్ల, గోవర్ధనగిరి, రామవరం, అక్కన్నపేట, అంతక్కపెట, కట్కూర్, మల్లారం, కొత్తకొండ గ్రామాల్లో యాత్ర కొనసాగుతుందని , 3వ రోజు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో, 4, 5 రోజుల్లోఇల్లందకుంట, జమ్మికుంట రూరల్, జమ్మికుంట టౌన్, హుజూరాబాద్ రూరల్ మండలాల్లో 6వ రోజు సైదాపూర్, వీణవంక మండలాల్లో ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్ర జరుగుతుందన్నారు.

## ఎన్నికల సాకుతో ఆరుగ్యారెంటీలకు ఎగనామం పెట్టొద్దు

- బీఆర్ఎస్ మునిగిపోయే పడవ కాదు
- తుఫాన్‌ను తట్టుకుని దూసుకొచ్చే పడవ
- కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్

**కరీంనగర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ని జీర్ణించుకోలేక ప్రజలకు అడ్డగోలు అబద్దాలు చెప్పి ఓట్లు దండుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని..ఎలాగూ అధికారంలోకి రామనే ఉద్దేశ్యంతో హామీలు ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని తాండ్రియల్ గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీల పేరుతో ఇంటింటికి సంతకాలు చేసిన పత్రాలు ఇచ్చారని ఇప్పటి వరకు ఒక్క గ్యారెంటీ కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదని..ఒక్క మహాలక్ష్మి హామీల్లో ఉచిత బస్సు ప్రయాణం 33శాతం మాత్రమే పూర్తి అయిందని పేర్కొన్నారు.పార్లమెంట్ ఎన్నికల



షెడ్యూల్ మరో పది రోజుల్లో వచ్చే అవకాశం ఉన్నందున సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం, ఉన్నతాధికారులతో చర్చించి ఆరు గ్యారెంటీల అమలు కోసం రెండు, మూడు రోజుల్లోగా ప్రభుత్వం జీవోలు విడుదల చేయాలని అన్నారు.మహాలక్ష్మి పథకంలో మూడు ఉప గ్యారెంటీలు ఉన్నాయని 500లకే సిలిండర్, ప్రతి మహిళలకు 2500 పెన్షన్ వంటి హామీలు ఉన్నాయని తెలిపారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు నోరుమెదపడం లేదని పేర్కొన్నారు.మేడిగడ్డ బ్యారేజ్ కు పగుళ్లు వచ్చాయనే సాకుతో ఈ యాసంగి సీజన్ లో గోదావరి నీళ్లను ఇతర ప్రాజెక్టులోకి ఎత్తిపోయకపో వడంతో రైతులు పంటల సాగుకు తగ్గించారని సాగు చేసిన పొలాలు కూడా సాగునీళ్లు అందకపోవడంతో ఎండిపోతున్నాయని పేర్కొన్నారు.మరో నాలుగు మాసాల్లో వర్షాకాలంలో గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున మేడిగడ్డ బ్యారేజ్‌ను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మునిగిపోయే పడవ అంటూ బండి సంజయ్ వ్యాఖ్యలు చేయడం సరికాదని బీఆర్ఎస్ పార్టీకి ఓటమి కొత్త కాదని..తెలంగాణ రాష్ట్రం కోసం పదవులను గడ్డిపోచల్లేక్క వదిలేసిన చరిత్ర బీఆర్ఎస్ దన్నారు.ఒక్క సారి ఓటమి రాగానే కుంగిపోమని ఓటమికి గల కారణాలను సమీక్షించుకుని తుఫాన్ లా దూసుకొస్తామని అన్నారు.ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఐదు రూపాయలు తీసుకురాని బండి సంజయ్ నోటికి ఏది వస్తే అది మాట్లాడటం ప్రజల్లో అల్లకల్లోలం సృష్టించి ఓట్లు దండుకోవడమే బండి సంజయ్ పనిగా పెట్టుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మేడ లక్ష్మీ నర్సింహరావు, సీనియర్ నాయకుడు బాపురెడ్డి, జడ్పీటీసి భూమయ్య, ఎంపీపీ రేవతి,వైస్ ఎంపీపీ కిరణ్, పీఏసీఎస్ చైర్మన్ గంగాధర్, సీనియర్ నాయకులు సాగర్ రావు, మాజీ సర్పంచ్ లు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అద్వితీయ ప్రతిభ

పాపులర్ అయిన తరువాత ఆ బాటలో ప్రయాణించడం విశేషమేమీ కాదు. దార్శనికులు మాత్రం వర్తమానంలో ఉంటూనే భవిష్యత్ వెలుగును దర్శిస్తారు. ఇలాంటి వారిలో ఒకరు అదితి సేన్ డె. 'క్వాంటమ్' అనే కాంతి మిణుకు మిణుకుమంటున్న కాలంలోనే దాని ఉజ్వల కాంతిని ఊహించింది అదితి. క్వాంటమ్ సైన్స్‌లో చేసిన కృషికి డా.అదితి సేన్ డె 'జీడీ బిర్లా అవార్డ్ ఫర్ సైంటిఫిక్ ఎక్సెలెన్స్' పురస్కారానికి ఎంపికైంది. ఈ అవార్డ్‌కు ఎంపికైన 33వ శాస్త్రవేత్త, తొలి మహిళా శాస్త్రవేత్త అదితి సేన్ గురించి.... అలహాబాద్‌లోని హరీష్‌చంద్ర రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో క్వాంటమ్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ కంప్యూటేషన్ (క్యూఐసీ)లో అదితి ప్రొఫెసర్‌గా పనిచేస్తోంది. 'క్యూఐసీ' అనేది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అత్యున్నత రూపం. ఎన్నో రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగల శాస్త్రం. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆసక్తికరమైన, ఆకర్షణీయమైన పరిశోధన రంగాలలో క్వాంటమ్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ కంప్యూటేషన్ ఒకటి' అంటుంది అదితి. కోల్‌కతాలో పుట్టి పెరిగిన అదితికి చిన్నప్పటి నుంచి గణితం ఇష్టమైన సబ్జెక్ట్. తల్లి లక్ష్మి టీచర్. తండ్రి అజిత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి. కలకత్తా యూనివర్శిటీలో అప్లాయిడ్ మ్యాథమేటిక్స్‌లో ఎంఎస్‌సీ చేసిన అదితి పోలాండ్‌లోని గడాన్స్క్ యూనివర్శిటీలో భౌతికశాస్త్రంలో పీహెచ్‌డీ చేసింది. తన థీసీస్‌కు క్వాంటమ్ ఫిజిక్స్‌కు సంబంధించిన అంశాన్ని ఎంచుకుంది. 'రెండు వేల సంవత్సరంలో నా కెరీర్‌ను మొదలు పెట్టాను. ఆ సమయంలో క్వాంటమ్ ఫిజిక్స్ ప్రారంభ దశలో ఉంది. పరిమిత సంఖ్యలో అప్లికేషన్‌లు ఉండేవి' అంటూ ఆనాటి పరిమితులను గుర్తు తెచ్చుకుంటుంది అదితి. పరిమితులు, ప్రతిబంధకాలతో పనిలేకుండా 'క్వాంటమ్ ఫిజిక్స్'పై తన ఇష్టాన్ని పెంచుకుంటూ పోయింది.

కాలంతో పాటు నడుస్తూ, ఎప్పటికప్పుడు 'క్వాంటమ్ ఫిజిక్స్'ను అధ్యయనం చేస్తూ ప్రయాణాన్ని కొనసాగించింది. క్వాంటమ్ థర్మల్ యంత్రాల రూపకల్పన(బ్యాటరీలు, రిఫ్రిజిరేటర్‌లాంటివి) నుంచి క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ అల్గారిథమ్‌ల సమర్థవంతమైన అమలు, సూటబుల్ క్వాంటమ్ సిస్టమ్స్ వరకు... ఎన్నో విషయాలపై పని చేస్తోంది అదితి. ప్రతిష్ఠాత్మక శాంతిస్వరూప్ భట్నాగర్ అవార్డ్ (2018) అందుకుంది. 2022లో ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ మెంబర్‌గా ఎంపికైంది. క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ స్పిన్‌సిస్టమ్, క్వాంటమ్ ఇన్‌ఫర్‌మేషన్ విత్ అల్ట్రా%--% కోల్డ్ గ్యాసెస్, క్వాంటమ్ కోరిలేషన్స్... మొదలైన వాటికి సంబంధించి అదితి లెక్చర్స్, టాక్స్ ఆదరణ పొందాయి. బెనర్జీ, శ్రీజన్ ఘోష్, శైలాధిత్యలతో కలిసి 'స్ప్రెడింగ్ నాన్ లోకాల్టీ ఇన్ క్వాంటమ్ నెట్‌వర్క్స్', కవన్ మోదీ, అరుణ్ కుమార్, ఉజ్వల్ సేన్‌లతో కలిసి 'మాస్కింగ్ క్వాంటమ్ ఇన్‌ఫర్‌మేషన్ ఈజ్ ఇంపాజిబుల్...మొదలైన పుస్తకాలు రాసింది. క్లాసులో పాఠం చెప్పినా, సెమినార్‌లో ఉపన్యాసం ఇచ్చినా, పుస్తకం రాసినా విషయాన్ని కమ్యూనికేట్ చేయడంలో తనదైన శైలిని ఎంచుకుంది. సంక్లిష్టమైన శాస్త్రీయ విషయాలను సులభంగా అర్థమయ్యేరీతిలో కమ్యూనికేట్ చేయడం ఆమె శైలి. 'క్వాంటమ్'పై ఆసక్తి చూపుతున్న ఈతరంలోని చాలామందికి మొదటగా గుర్తుకు వచ్చే పేరు అదితి సేన్. 'క్వాంటమ్' అనేది ఆమె ఇంటి పేరుగా మారింది. సమన్వయం చేసుకుంటూ... కెరీర్, ఫ్యామిలీలో ఏదో ఒక ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవడంపైనే మహిళా శాస్త్రవేత్తల కెరీర్ కొనసాగుతుందా, ఆగిపోతుందా అన్నట్లుగా ఉంటుంది. అయితే కెరీర్, ఫ్యామిలీని సమన్వయం చేసుకుంటూ వెళితే సమస్యలు ఉండవు. ఒక బిడ్డకు తల్లి అయిన తరువాత తిరిగి



పనిలో చేరి అద్భుతమైన శక్తిసామర్థ్యాలను చాటుకున్న మహిళా శాస్త్రవేత్తలు ఎంతోమంది ఉన్నారు.



## కూరగాయలు తినేదెలా?

నేను అన్నంలో కూరలు పలుచగా కలుపుకొంటాను. అన్నంతో సమానంగా కూరలు తినాలి అంటారు కదా. అలా అని కారం తక్కువైతే తినబుద్ధికాదు. మరి నేను కూరగాయలు తినడమెలా? కూరగాయల్లో జీర్ణశక్తికి ఉపయోగపడే పీచులు అధికంగా ఉంటాయి. కాబట్టే వాటిని తినగానే కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. అలా కాని పక్షంలో తినాల్సిన దానికన్నా కాస్త ఎక్కువే తింటాం. అందుకే అన్నంతో సమానంగా కూరగాయలు తినమని చెబుతారు. ఇలా తినడం అనేది బరువు తగ్గేందుకు, కొలెస్ట్రాల్ కరిగించుకునేందుకు, బీపీ, డయాబెటిస్ నియంత్రణకు ఉపయోగపడుతుంది. కూరగాయల్లో విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. కాబట్టి చాలా జబ్బుల నుంచి మనల్ని కాపాడతాయి. విటమిన్-ఎ, ఇ, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్, ఫోలిక్ యాసిడ్ కూరల్లో ఎక్కువగా దొరుకుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, దుంపకూరల్లాంటివన్నీ కూరల కిందికే వస్తాయి. అందులోనూ ఆకుకూరల్ని వారానికి మూడు సార్లయినా తినాల్సిందే. మైక్రో గ్రీన్స్, బేబీ స్పినాచ్ లాంటివి సలాడ్ల రూపంలో తీసుకోవచ్చు. ఆకుకూరల్ని ఊరికే పోపు పెట్టి అయినా పచ్చుకూరలా వండుకోవచ్చు. పప్పులోనూ వేసుకోవచ్చు. క్యారెట్, బీట్‌రూట్ సలాడ్, జ్యూస్‌లాగా తీసుకోవచ్చు. క్యాలీఫ్లవర్, బ్రకోలీ లాంటివి మైక్రోవేవ్ ఓవెన్‌లో బేక్ చేసి ఉప్పు, మిరియాల పొడి చల్లి కాస్త నూనె వేసి తినొచ్చు. గుమ్మడి, టమాట.. లాంటివి వెజిటబుల్ సూప్ చేసుకోవచ్చు. కూరల్లో ఉల్లి, వెల్లుల్లి కలిపితే గుండెకు మంచిది. వెజిటబుల్ స్టిర్ ఫ్రై అనే ఒక పద్ధతి ఉంది. అంటే కూరగాయల్ని కాస్త ఉడికించి తీసి, బాణలిలో కొంచెం నూనె వేసి కాస్త వేయించి తినడం. లేత చిక్కుళ్లు, క్యాబేజి, ఆలుగడ్డ, సొరకాయ, బీరకాయ ఇలా కూరగాయలన్నిటితో చేసుకోవచ్చు. వెజిటబుల్ స్టిర్ ఫ్రైకి కాస్త ప్రొటీన్ కలిపి తింటే మరింత మంచింది. అందుకే దీంట్లో ఉడకబెట్టిన శనగలు, ఎగ్‌వైట్, పనీర్, సోయా లాంటివి జోడించి చేస్తే బాగుంటుంది. కూరలు తినలేకపోతే వెజిటబుల్ ప్యూరీలు, సూప్‌లు కూడా ప్రయత్నించొచ్చు, అన్నంతో ఇష్టంలేకపోతే వామాకు, మెంతి, క్యారెట్‌లాంటి వివిధ ఆకుకూరలు, కూరగాయలతో పరాటాలు చేసుకుని తినొచ్చు. మనసుంటే మార్గం ఉంటుంది. వీటిలోనచ్చినవి ఎంచుకోవచ్చు.



## మహిళల్లో గుండెపోటు వచ్చే అవకాశం 20% ఎక్కువ...

# లక్షణాలు ఏంటో తెలుసా?



చెమటలు పట్టడం, వికారం, మైకము మరియు అసాధారణ అలసట అనేది సాధారణ గుండెపోటు లక్షణాల వలె కనిపించకపోవచ్చు, కానీ మహిళల్లో సాధారణం మరియు విశ్రాంతి సమయంలో లేదా నిద్రపోతున్నప్పుడు తరచుగా సంభవించవచ్చు, ఒక అధ్యయనం ప్రకారం.

పురుషుల మాదిరిగా కాకుండా, ఛాతీ నొప్పి, ఒత్తిడి లేదా అసౌకర్యం ఎల్లప్పుడూ తీవ్రంగా ఉండదు లేదా మహిళల్లో అత్యంత ముఖ్యమైన గుండెపోటు లక్షణం కాదు. అందుకే మహిళలు తమ ప్రత్యేక లక్షణాల గురించి తెలుసుకోవాలని, అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి కృషి చేయాలని మాయో క్లినిక్ పరిశోధకులు తెలిపారు. స్మైల్ బాగుండాలని స్టైల్ కి పోయి ప్రాణాల మీదకు తెచ్చుకున్న యువకుడు! మహిళలు గుండెపోటు యొక్క లక్షణాలను అనుభవించినప్పుడు, ఆ లక్షణాలు తరచుగా తప్పుగా అర్థం చేసుకోబడతాయి. ఎందుకంటే శ్వాస ఆడకపోవడం, వికారం/వాంతులు మరియు వెన్ను లేదా దవడ నొప్పితో సహా మహిళల లక్షణాలు తరచుగా అస్పష్టంగా ఉంటాయి. ఇతర స్త్రీలు తలతిరగడం, ఛాతీ దిగువన లేదా పొత్తికడుపు పైభాగంలో నొప్పి మరియు విపరీతమైన అలసటను అనుభవిస్తారు. "గుండె జబ్బులు అభివృద్ధి చెందడానికి ప్రమాద కారకాలను గుర్తించడం చాలా ముఖ్యం, ఆపై ఆ ప్రమాదాన్ని పెంచే ప్రవర్తనలను నియంత్రించడం" అని గుండె నిపుణులు అంటున్నారు. "అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం మరియు అధిక రక్తపోటు వంటి సాంప్రదాయిక ప్రమాద కారకాల కంటే మహిళల్లో గుండె జబ్బుల అభివృద్ధిలో కొన్ని కారకాలు మరింత ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి" అని నిపుణులు చెప్పారు. స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉన్న పురుషులకు ఈ క్యాన్సర్లు వచ్చే ఛాన్సెస్ ఎక్కువ గుండె జబ్బులను నివారించడానికి, మహిళలు మధుమేహం, ఒత్తిడి మరియు నిరాశ, ధూమపానం మరియు నిశ్చల జీవనశైలి వంటి ప్రమాద కారకాలను నియంత్రించాలి. రుతువిరతి, బ్రేక్ హార్ట్ సిండ్రోమ్ మరియు గర్భధారణ సమస్యలతో సహా కొన్ని పరిస్థితులు స్త్రీకి గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా పెంచుతాయి. మహిళలు వారి లక్షణాల ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలి, సాధారణమైనది ఏమిటో అర్థం చేసుకోవాలి మరియు లక్షణాలు తీవ్రమయ్యే ముందు చికిత్స తీసుకోవాలి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం, గర్భనిరోధక మాత్రలు మరియు ధూమపానం కలయిక యువతులలో గుండె జబ్బుల ప్రమాదాలను 20 శాతం పెంచుతుంది. పారాసిటమాల్ తరచుగా వాడితే కిడ్నీ, లివర్ రెండూ పాడవుతాయి, జాగ్రత్త! పైన పేర్కొన్న లక్షణాలు లేకుండానే స్త్రీలకు గుండెపోటు రావచ్చు. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం, కరోనరీ హార్ట్ డిసీజ్‌తో అకస్మాత్తుగా మరణించిన మహిళల్లో 64 శాతం మందికి ఎటువంటి లక్షణాలు లేవు. స్త్రీ వయస్సు మరియు కుటుంబ చరిత్ర తరచుగా ఒక కారకంగా ఉంటాయి, ప్రమాదాన్ని పెంచుతాయి. అతిగా తినడం మరియు నిశ్చల జీవనశైలిని నడిపించడం కూడా కాలక్రమేణా ధమనులు అడ్డుపడటానికి దారితీసే కారకాలు. %నానా% మహిళలు తమ కొలెస్ట్రాల్‌ను 20 సంవత్సరాల వయస్సులోపు లేదా అంతకు ముందు వారికి గుండె జబ్బు యొక్క కుటుంబ చరిత్రను కలిగి ఉంటే తనిఖీ చేయాలని సిఫార్సు చేస్తోంది. మీ రక్తపోటును క్రమం తప్పకుండా తనిఖీ చేయడం కూడా చాలా ముఖ్యం.



## జూన్‌లో ఏథేర్ ఫ్యామిలీ ఈ-స్కూటర్ రిజ్టా ఆవిష్కరణ..?!



ఎలక్ట్రిక్ టూ వీలర్స్ తయారీ సంస్థ ఏథేర్ ఎనర్జీ తన ఏథేర్ 450ఎస్, ఏథేర్ 450ఎక్స్ స్కూటర్లను అప్ డేట్ చేసింది. రేర్‌లో క్రోమ్ ఫినిష్‌తో బెల్ట్ కవర్‌పై న్యూ ఏథేర్ లోగో వస్తుంది. బెల్ట్ కవర్ సాయంతో వర్షాకాలంలో డర్ట్, బురద నుంచి రక్షణ లభిస్తుంది. ఇకప్రస్తుతం మార్కెట్లో ఏథేర్ మూడు స్కూటర్లు అమ్ముడవుతున్నాయి. వాటిల్లో 450ఎక్స్, 450ఎస్, 450 అపెక్స్ ఉన్నాయి. 450ఎస్ స్కూటర్ రూ.97,547, (ఎక్స్ షోరూమ్), 450ఎక్స్ రూ.1.26 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతున్నాయి. లిమిటెడ్ ఎడిషన్‌గా ఆవిష్కరించిన 450 అపెక్స్ రూ.1.89 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. ఏథేర్ ఈ స్కూటర్ ఇంటి వద్ద 6.36 గంటల్లో 80 శాతం చార్జింగ్ అవుతుంది. రీ జనరేటివ్ బ్రేకింగ్ సిస్టమ్ గల కోస్టింగ్ రీగెయిన్ ఫీచర్ లభిస్తుంది. ఎటువంటి యాక్సిలరేషన్ లేకుండా స్లోప్, ప్లేన్ రోడ్డుపై వెళుతుంది. త్వరలో ఫ్యామిలీ ఎలక్ట్రిక్ స్కూటర్ 'రిజ్టా' ఆవిష్కరించేందుకు ఏథేర్ సిద్ధం అవుతున్నది. ప్రస్తుత మోడల్ స్కూటర్ల కన్నా తక్కువ ధరకే లభిస్తుంది. 450ఎక్స్ మాదిరిగా సింగిల్ చార్జింగ్‌తో 120 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఈ ఈ-స్కూటర్‌ని వచ్చే జూన్‌లో దేశీయ మార్కెట్లో ఆవిష్కరించేందుకు ప్లాన్ చేస్తున్నది. టీవీఎస్ ఐ-క్యూబ్, బజాజ్ చేతక్ ఈ-స్కూటర్‌లతో ఏథేర్ రిజ్టా పోటీ పడుతుంది.

## 7 రోజులుగా టాటా స్టాక్ పరుగులు.. లాభాల సునామీ.. మీ దగ్గర ఉందా..?




ఇటీవల దేశీయ స్టాక్ మార్కెట్లలో భారీ ర్యాలీ కొనసాగుతోంది. ఈ క్రమంలో చాలా మంది పెట్టుబడిదారులు తమకు నచ్చిన, దీర్ఘకాలిక వ్యూహాల కోసం అనేక ప్రముఖ కంపెనీల్లో తమ డబ్బును పెట్టుబడిగా పెడుతున్నారు. ఈ క్రమంలో టాటా గ్రూప్ లోని అనేక కంపెనీల మార్కెట్ క్యాప్ భారీగా పెరగటం పెట్టుబడిదారులను ధనవంతులుగా మార్చేసింది. వాస్తవానికి అనేక టాటా స్టాక్స్ గత కొన్ని వారాలుగా పరుగులు తీస్తూ లాభాల పంట పండిస్తున్నాయి. తాజాగా ఈ జాబితాలో టాటా ఇన్వెస్ట్మెంట్స్ కంపెనీ షేర్లు కూడా వచ్చి చేరాయి. ఇది మ్యూచువల్ ఫండ్స్, బాండ్స్, వెంచర్ క్యాపిటల్ ఫండ్ యూనిట్లలో కూడా పెట్టుబడి పెడుతుంది. సిమ్టో ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ, టాటా అసెట్ మేనేజ్‌మెంట్, టాటా ట్రస్టీలు కంపెనీకి అనుబంధ సంస్థలుగా ఉన్నాయి. టాటా గ్రూప్ కంపెనీ టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ షేర్ల పెరుగుదల శుక్రవారం ఆగిపోయింది. వారం చివరి ట్రేడింగ్ రోజున ఈ షేరు 2.28% పడిపోయి రూ.6,814.05 వద్ద ముగిసింది. దీనికి ముందు ఏడు ట్రేడింగ్ సెషన్లలో కంపెనీ షేర్ విలువ ఒక్కొక్కటి 36.15 శాతం మేర పెరిగాయి. దీంతో స్టాక్ తన కొత్త 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.7,115కి చేరుకుంది. టాటాలకు చెందిన ఈ మల్టీబ్యాగర్ గడచిన ఏడాది కాలంలో పెట్టుబడిదారులకు 250 శాతం రాబడిని అందించింది. డిసెంబర్ త్రైమాసికంలో టాటా ఇన్వెస్ట్‌మెంట్స్ నికర లాభంలో 54.19 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ త్రైమాసికంలో లాభం రూ.53.24 కోట్లు కాగా.. క్రితం ఆర్థిక సంవత్సరంలో రూ.34.53 కోట్లుగా ఉంది. బ్రోకరేజ్ సంస్థ ఆనంద్ రాఠీ ప్రకారం స్టాక్ సపోర్ట్ రేటు రూ.6,700గా నిర్ణయించగా.. బ్రేకౌట్ రూ.7,000 వద్ద ఉంచింది. ఈ క్రమంలో షేర్ ధర ఒక్కొక్కటి స్టాక్ రూ.7,200 వరకు పెరగవచ్చని పేర్కొంది. అలాగే రామచంద్రన్ మాట్లాడుతూ టాటా ఇన్వెస్ట్‌మెంట్‌లు బుల్లిష్‌గా ఉన్నాయన్నారు. తదుపరి బ్రేక్‌అవుట్‌తో రోజువారీ చార్ట్‌లో రూ.7,663 వద్ద చాలా ఓవర్‌బాట్ ఉందన్నారు. టాటా ఇన్వెస్ట్‌మెంట్స్ లో రిజిస్టర్ చేయబడిన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ. ఇంతకుముందు దీని పేరు ది ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా. కంపెనీ ప్రధానంగా ఈక్విటీ షేర్లు, ఈక్విటీ సంబంధిత సెక్యూరిటీల వంటి దీర్ఘకాలిక పెట్టుబడుల్లో డబ్బును ఉంచుతుంది. డిసెంబర్ 2023 నాటికి ప్రమోటర్లు కంపెనీలో 73.38 శాతం వాటాను కలిగి ఉన్నారు.

## త్వరలో భారత్ మార్కెట్లోకి వివో వీ30 అండ్ వివో వీ30 ప్రో.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో వీ30, వివో వీ30 ఫోన్లను భారత్ మార్కెట్లో త్వరలో ఆవిష్కరించనున్నది. భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్న వివో వీ30 సిరీస్ ఫోన్లు మూడు కలర్ ఆప్షన్లలో లభిస్తాయి. అండమాన్ బ్లూ, క్లాసిక్ బ్లాక్, పికాక్ గ్రీన్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. వివో వీ30 ప్రో సిరీస్ ఫోన్ ట్రిపుల్ రేర్ కెమెరా కలిగి ఉంటుంది. వివో వీ30 ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతో 3డీ కర్వ్‌డ్ అమోలెడ్ స్క్రీన్ కలిగి ఉంటుంది. 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. వివో వీ30 ప్రో ఫోన్ 50-మెగా పిక్సెల్స్ రేర్ కెమెరా సెటప్ కలిగి ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ కెమెరా వస్తుంది. 80 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతోపాటు యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. గతేడాది డిసెంబర్‌లో చైనా మార్కెట్లో ఆవిష్కరించిన వివో ఎస్18 ప్రో ఫోన్ రీ బ్రాండెడ్ వర్షన్‌గా వివో వీ30 ప్రో వస్తున్నది. ఈ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 9200 ం ఎస్వోసీ చిప్‌సెట్ కలిగి ఉంటుందని తెలుస్తున్నది.




# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు..

స్టాక్ మార్కెట్లు ఫ్లాట్ గా ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 15 పాయింట్లు నష్టపోయి 73,142 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 4 పాయింట్ల తగ్గి 22,212 వద్ద ముగిసింది. బీఎస్ఈ 30 ఇండెక్స్ లో బజాజ్ ఫిన్ సర్వ్, టైటాన్, ఎంఅండ్ఎం, నెస్లే ఇండియా, రిలయన్స్, హిందుస్థాన్ యూనిలివర్, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, ఎల్అండ్ టీ, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, హెచ్ డీఎఫ్సీ బ్యాంక్ లాభాల్లో ముగిశాయి. పవర్ గ్రిడ్, కొటాక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ, బ్యాంక్, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఐటీసీ, ఎస్బీఐఎన్, జేఎస్ డబ్ల్యూ స్టీల్, టీసీఎస్ భారతీ ఎయిర్ టెల్, ఏసియన్ పెయింట్స్, మారుతీ, హెచ్ సీఎల్ టెక్ నష్టాల్లో ముగిశాయి. ఎర్ర సముద్రాన్ని చుట్టుముట్టిన



భౌగోళిక రాజకీయాల కారణంగా బలహీనమైన డిమాండ్ ఉన్నప్పటికీ చమురు ధరలు పెరుగుతూనే ఉన్నాయి. గాజా యుద్ధంలో పాలస్తీనియన్లకు మద్దతునిచ్చేందుకు ఇరాన్-అలీన హౌతీలు యెమెన్ సమీపంలో దాడులను పెంచారు. భారతీయ మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నాలుగేళ్లలో నిర్వహణలో ఉన్న ఆస్తులను రెట్టింపు చేసి డిసెంబర్‌లో రూ. 50 లక్షల కోట్లకు చేరుకుంది. 2030 నాటికి రెట్టింపుగా రూ. 100 లక్షల కోట్లకు చేరుతుందని యాక్సిస్ క్యాపిటల్ అంచనా వేసింది. హెల్త్‌కేర్ పబ్లిక్ ఇష్యూకి బిడ్డింగ్ రెండవ రోజు ఫిబ్రవరి 23న ఇప్పటివరకు దాదాపు 61 శాతం సబ్‌స్క్రైబ్ అయింది.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీశ్ బాబు

**సిర్పూర్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
అధికారులు సమన్వయంతో పనిచేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కౌటాల మండల కేంద్రంలోని శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యుత్ శాఖలో ఫిర్యాదులు అధికంగా వాస్తున్నాయని ట్రాన్స్కో అధికారులు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండి పని చేయాలని ఆయన సూచించారు. వేసవికాలం సమీపించిన నేపథ్యంలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యవసాయానికి ప్రాజెక్టులు చాలా అవసరమని, నియోజకవర్గంలో కేవలం వర్షాధారం మీదనే వ్యవసాయం చేస్తున్నారు కాబట్టి ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా సుముఖంగా ఉందని తెలిపారు. నిర్మాణం కోసం తనవంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు. కౌటాల




మండలంలో మిర్చి సాగు అధికంగా ఉండడంతో నియోజకవర్గంలో మిర్చి యార్డు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇంతవరకు రెండో విడత గొర్రెల పెంపకం జరగలేదన్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించాలని సూచించారు. మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులకు పంపాలని ఎంపిడివోను ఆదేశించారు. పోడు భూముల విషయంలో అటవీ శాఖ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. అదేవిధంగా వచ్చే సర్వ సభ్య సమావేశంలో మైనింగ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు సూచించారు.

**ఎమ్మెల్యేకు సన్మానం**

సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ను మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ విశ్వనాథ్, ఎంపీటీసీలు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మంతయ్య, ఎంపీడీవో నస్రుల్లా ఖాన్, పంచాయతీ కార్యదర్శులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం మొదటిసారిగా సర్వసభ్య సమావేశానికి హాజరైన సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బసర్కారు విశ్వనాథ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాంతయ్య, తహసిల్దార్ పుష్పలత, ఎంపీడీవో నసురుల్లా ఖాన్, ఏవో రాజేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు వినోష్, పృథ్వి, పంచాయతీరాజ్ ఏఈ మక్బూల్ హుస్సేన్, ఏపీవో పూర్ణిమ, ట్రాన్స్కో సబ్ ఇంజనీర్ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసి సభ్యులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

- జిల్లా మహిళా సాధికారిక కోఆర్డినేటర్ దయా అరుణ...




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
విద్యార్థినిలుఅన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి అని జిల్లా మహిళా సాధికారిక కోఆర్డినేటర్ ద యా అరుణ తెలియజేశారు. ఈ మేరకుమహిళా సాధికారిత ఆధ్వర్యం లో శనివారం రాఘవపూ ర్ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కాలేజీలో బేటి బచావో బేటి పడావో గురించి వి ద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మానికిజెండర్ స్పెషలిస్ట్ స్వప్న హాజరై మాట్లా డుతూమహిళలకు,అలాగే బాలికలచదువు యొక్క ప్రాముఖ్యత గురించి,సఖి,అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ తెలి యజేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కాలేజ్ ప్రిన్సిపాల్ ఆఫ్రొజబీన్, సిబ్బంది, మ హిళ సభ్యులు,విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు.

## ఘనంగా దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు



**మంథని, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలు మంథని చౌరస్తాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ మాట్లాడుతూ ఆపద సమయంలో ఆదుకునే ఆపద్బాంధవుడు, పేద ప్రజల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, ఏ అవసరం ఉన్న ఫోన్ కాల్‌తో సమస్యను పరిష్కరించే ధీరుడు, ముఖ్యంగా హాస్పిటల్ సంబంధించిన సమస్యలను ఫోన్ ద్వారా నిమిషాల్లోనే డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందుతుందని, రానున్న రోజులలో రాష్ట్రంలో అత్యున్నత స్థానంలో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెంటరి రాజు, ఎంపీపీ కొండ శంకర్ , ఐలి శ్రీనివాస్,మంథని సత్యం,ఒడ్నాల శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు,మహిళలు నాయకులు, దుదిల్ల కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు...

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
సైబర్ నేరాల పట్ల విద్యార్థులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని,అదేవిధంగా తల్లిదండ్రులకు బంధువులకు సైబర్ నేరాలపై సూచనలు చేస్తు వారిని ఎప్పటికప్పుడు నిత్యం అప్రమత్తంగా ఉండేలా గమనిస్తు ఉండాలని బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్ అన్నారు.నెన్నెల మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సైబర్ నేరాల నివారణకు అవగాహన ఒక్కటే మార్గమని,చదువుకున్న వారు,సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కూడా సైబర్ మోసాలకు గురవుతున్నారని ఆయన అన్నారు.నేటి కాలంలో విద్యార్థులే సైబర్ వారియర్స్ లా ఒక్కొక్కరు10మంది బంధుమిత్రులకు,తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారు మోసపోకుండా చూడాలని కోరారు.ముఖ్యంగా అపరిచిత ఫేస్ బుక్,వాట్సప్,వీడియో కాల్స్ కు అసలు స్పందించవద్దని,అంతేకాకుండా లాటరీ వచ్చిందని కొంత సొమ్ము ట్యాక్సుల రూపేనా చెల్లించాలని వచ్చే కాల్స్ కి,ఉత్తరాలకి స్పందించవద్దని కోరారు.అపరిచిత యాప్స్,వెబ్సైట్స్ అందించే ప్రకటనలు నమ్మవద్దని,వారిచ్చే మోసపూరిత ఆఫర్లకు స్పందించవద్దని సూచించారు. ఓఎల్ఎక్స్,మ్యాజిక్ పిక్స్,99ఎకర్స్ లాంటి యాప్ లలో ఆర్మీ జవాన్లమని అధికారులమని ఎవరైనా సంప్రదిస్తే నమ్మి



మోసపోవద్దని తెలిపారు.ఈజీ రిటర్న్స్,కమిషన్ బేస్ సైట్లలో పెట్టుబడి పెట్టద్దని,పాస్వర్డ్,ఓటిపి పిన్ ,లాంటివి ఎవరికి ఎట్టి పరిస్థితుల్లో షేర్ చేయవద్దని ఆయన అన్నారు.సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930, 100, లేదా www.cybercrime.gov.in సైట్‌లో రిపోర్ట్ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్సై శ్యాం,ఎస్ ఓ కవిత,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్‌లో ప్రశాంతంగా సమ్మక్క సారలమ్మ జాతర

- అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులకు పేరుపేరునా కృతజ్ఞతలు
- సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ మూల హరీష్ గౌడ్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే తెలంగాణ ఆరాధ్య దేవత శ్రీ సమ్మక్కసారలమ్మ జాతరలో భా గంగా సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మలను ప్రజలు భక్తి శ్రద్ధలతో అమ్మవార్లను దర్శించుకొని ప్రశాం తంగా జాతర జరిగినందుకు ప్రజలకు పేరుపేరు నా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఉత్సాహ క మిటీ చైర్మన్ మూల హరీష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ప్రతి యేట సమ్మక్క సారలమ్మ జాతర ను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మండల ప్రజలను కోరా రు.అలాగే వివిధ ప్రాంతాల నుండి వచ్చి మొక్కు లు చెల్లించుకున్న భక్తులందరికీ సమ్మక్క సారల మ్మ



ఆశీర్వాదం మెండుగా ఉండాలని ప్రతి రెం డేళ్లకోసారి నిర్వహించే సమ్మక్కసారలమ్మ జాత రకు సహకారం అందించాలని చైర్మన్ మూల హ రీష్ గౌడ్ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఉ త్సాహకమిటీ సభ్యులు ఎడవేల్లి రామారావు ,పొన్నం తిరుపతి, పోల్సాని తిరుపతి రావు ,వెం కటేశం,సతీష్,శంకర్,ప్రభాకర్,జనార్దన్ రావు, గుడుగుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పత్తివిత్తనాల పాత నేరస్తుల బైండోవర్..

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
నెన్నెల పోలీస్ స్టేషన్ పరిధిలోని నకిలీ పత్తి విత్తనాల కేసులలోని11మంది పాత నేరస్తులకు సిఐ అఫ్జలొద్దీన్ సమక్షంలో శనివారం కౌన్సిలింగ్ నిర్వహించి,అనంతరం తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు బిజీ3 పత్తి విత్తనాలు అమ్మవద్దని వాటి వలన రైతులు వ్యవసాయ పరంగా నష్టపోతారని,అంతేకాకుండా భూ సాంద్రత తగ్గిపోయి పంటలు పాడైపోయే పరిస్థితులు ఏర్పడతాయని వివరించారు.అదేవిధంగా గ్లైపోసిట్ వాడకం వల్ల క్యాన్సర్ ముప్పు ఉందని,ప్రభుత్వం వీటిని నిషేధించిందని అందుకే ఈ నకిలీ పత్తి విత్తనాలు వాడడం,అమ్మడం నేరమని తెలిపారు.నిబంధనలు అతిక్రమించి ఎవరైనా ఈ బిజీ 3రకం విత్తనాలు అమ్మినా,కొన్నా పోలీసులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.నిబంధనలు అతిక్రమించి ఎవరైనా నకిలీ విత్తనాల వ్యాపారం చేసినట్లయితే అలాంటి వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా,పిడి యాక్టులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సై శ్యాం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్...

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ ము న్సిపల్ ప్రజ లకు పిలుపునిచ్చారు.ఈ మేరకు శనివారం మున్సిపల్ కేంద్రంలోని 5వ వార్డు శ్రీరాం పూర్ రోడ్డులో ప్లాస్టిక్ కవర్ల ఏరివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ ప్లాస్టిక్ పర్యావరణకు ముప్పు అని దానిని ప్రతి ఒక్కరు విడనాడాలని తద్వారా ప్లాస్టిక్ పూ ర్తిగా నిషేధం అవుతుందని ప్లాస్టిక్ ద్వారా అనేక రుగ్మతలు దరిచేరుతాయని ప్రజలు ఎవరు ప్లా స్టిక్ ను వినియోగించ కూడదని కూరగాయలకు వచ్చేవారు విధిగా జనపనార సంచులుతీసుకొా ని రావాలని కోరారు.రోడ్లపై మురుగు కాలువలలో ప్లాస్టిక్కు వేస్తే తద్వారా అనేక ఇబ్బందులు ఎ దురవుతున్నాయని విధిగా ప్లాస్టిక్కు ఇంట్లో ఒక సంచిలో నిలువ చేసి వార్డులోకి వచ్చిన పారిశు ధ్య సిబ్బందికి అందించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ మేనేజర్ అలీ మొ ద్దిన్,పాక మహేశ్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# గురుకులాల్లో ఆర్ఎల్సీలు, ఆర్సిఓలపై చర్యలు తీసుకోవాలి




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ తదితర గురుకులాల్లో ఆర్ఎల్సీలు ఆర్సిఓల పర్యవేక్షణ లోపం తో విద్యార్థుల మరణాలు జరుగుతున్నాయని,డి. వై. ఎఫ్. ఐ,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ,గెడం టీ కానంద్, గొడిసెల కార్తీక్ లు సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.గురుకులాల్లో విశ్రాంత ఉద్యోగులు ప్రిన్సిపల్ గా,విధులు నిర్వహిస్తున్నారు. అటువంటి వారినీ తొలగించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా గురుకులాల్లో ఏ ఎన్ ఎం లుగా విధులు నిర్వహిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.అర్. సి. ఓ .,అర్ .ఎల్. సి,లు పర్యవేక్షణ లేకపోవడంతో,గురుకులాల నిర్వహణ లోపభూయిష్టంగ కొనసాగుతున్నది,గురుకులాల్లో విధులు నిర్వర్తిస్తున్న ప్రిన్సి పాల్,ఉపాధ్యాయులు, ఏ ఎన్ ఎం లు ,సిబ్బంది ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా పోతుంది .దీనికి ప్రధాన కారణం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనని తెలిపారు.దూర ప్రాంతాల నుండి రాక పోకలుఈ సాగిస్తూ,విధులను నిర్వర్తించడం జరుగుతున్నదని అన్నారు.స్థానికంగా ఉండా కుండ,విధుల నిర్వహణ చేస్తున్నారు,ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందడం లేదని తెలిపారు,విశ్రాంత ఉద్యోగులను తొలగించి ,రెగ్యులర్ ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం,విద్య అందడం లేదని అన్నారు.ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులు సరిగా విధులు నిర్వహించుకుంటే,అలాంటి వారిని తొలగించాలి డిమాండ్ చేశారు.అవకతవకలకు ,అక్రమాలకు, పాల్పడిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని,లేని ఎడల ,కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యమాలు చేపడుతామని తెలిపారు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నిఖిల్,సహాయ కార్యదర్శి రాజ్కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## దొంగతుర్తి వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోరీ

**ధర్మారం, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
మండలంలోని దొంగతుర్తి గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి దొంగతనం జరిగిందని అలాగే ఈనెల 19వ తేదీ రోజున ప్రతిష్టాపన కార్యక్రమం ముగించుకుని దేవునికి కనీసం నెలరోజులు కూడా గర్వకముందే దొంగలు స్వామివారి హుండీలపై కన్నేయడం మండలంలో చర్చనీయంగా మారింది గ్రామానికి కొంత దూరంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో దొంగలు తలుపులను



పగలగొట్టి రెండు హుండీలను ఎత్తుకెళ్లినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చిన వెంటనే అక్కడికి చేరుకున్న పరిస్థితిని తెలుసుకొని ఎస్సై డాగ్స్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్స్ టీం లను రప్పించి దర్యాప్తు ప్రారంభించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నూతన కమిషనర్‌కు శుభా కాంక్షలు తెలిపిన మున్సిపల్ కౌన్సిలర్లు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
నూతన కమిషనర్‌కు మున్సి పల్ కౌన్సిలర్లు శాలువాతో సన్మానించి పూలబొకేనుఅందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా కట్ల వేణు మాధవ్ క రీంనగర్ కొత్తపల్లి నుండి బదిలీపై వచ్చిన వారిని మున్సిపల్ కౌన్సిలర్లు కూకట్ల గోపి, గుర్రాల శ్రీనివాస్, దున్నపోతుల రాజయ్య, రేవెల్లి తిరుపతి, అనమాల అరుణ బాబురావు, చింతల సునీత రాజులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి ఘనంగా శాలువాతో సన్మానించారు.

## మార్చి 3న అథ్లెటిక్స్ పోటీలు




**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
మార్చి 3న తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గైని అన్నపూర్ణ జ్ఞాపకార్థం ఉదయం 7గంటలకు అథ్లెటిక్స్ క్రీడాపోటీలు నిర్వహించినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు శనివారం తిలక్ స్టేడియం ఆవరణలో క్రీడా పోటీల వాల్ పోస్టర్లు వారు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పోటీల్లో 55సంవత్సరాలు వయసుగల క్రీడాకారులు సీనియర్ సిటిజన్ విభాగంలో పాల్గొనవచ్చని వారు తెలిపారు.ఈ పోటీల్లో 800మీటర్ల స్పీడు వాకింగ్,200,100 మీటర్ ల పరుగు పందెం,అదే విధంగా షార్ట్ పుట్ త్రో పోటీలు ఉంటాయని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.ఈ ఆటల పోటీల ముఖ్య ఉద్దేశ్యం అందరు ఆరోగ్యంగా ఉండాలని,ప్రతీరోజు ఉదయాన్నే వాకింగ్,వ్యాయామం చేస్తు నిత్యం ఆరోగ్యంగా ఉండాలని అవగాహన కల్పించేందుకే ఈ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కంటెవాడ నగేష్ కుమార్,గెల్లి జయరాం,రాజన్న,రామన్న తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



**మంథని, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్)**
ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బియ్యని శివకుమార్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, నోట్ బుక్స్, పెన్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా,బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, సీనియర్ నాయకులు బుచ్చం రావు, బక్కతట్ల కుమార్,ఆనంద్, లక్ష్మన్, విజయ్, రత్నాకర్, కుమార్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నినాదం
ఆదివారం | తెలంగాణ
25-2- 2024
www.ninadam.co.in

# నిజాం షుగర్స్ తెరిపించేందుకు కృతనిశ్చయంతో ఉన్నాం

- బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీని సందర్శించిన సబ్ కమిటీ
- రైతులతో ముఖాముఖిలో మంత్రి శ్రీధర్ బాబు
- ఈ నెల 27 న మరో రెండు హామీల అమలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం శక్కర్ నగర్‌లోని నిజాం చక్కెర కర్మాగారాన్ని శనివారం రాష్ట్ర ఐ.టీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలోని సబ్ కమిటీ సందర్శించింది. నిజాం చక్కెర ఫ్యాక్టరీల పునరుద్ధరణ కోసం క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన సబ్ కమిటీని నియమించిన విషయం విదితమే. ఈ మేరకు శనివారం చైర్మన్ శ్రీధర్ బాబు నేతృత్వంలో కమిటీ సభ్యులైన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డితో పాటు స్థానిక నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పి.భూపతి రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జయేష్ రంజన్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు బోధన్ లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని సందర్శించారు. కర్మాగారంలోని యంత్రాలను, డిస్టిల్లరీ యూనిట్ తదితర వాటిని పరిశీలించి, ఫ్యాక్టరీకి సంబంధించిన వివరాల గురించి స్థానిక అధికారులు, నాయకులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. గత 2015లో లే ఆఫ్‌గా ప్రకటించబడి మూతబడిన ఈ ఫ్యాక్టరీని తిరిగి పునరు ద్ధరించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులతో చర్చించారు. అనంతరం రైతులు, రైతు సంఘాల నాయకులతో ముఖాముఖిగా భేటీ అయిన కమిటీ సభ్యులు, వారి అభిప్రాయాలను సేకరించారు. ఫ్యాక్టరీని తిరిగి తెరిపించాలని ప్రభు త్వం నిర్ణయించడం పట్ల రైతులు హర్షం వెలిబుచ్చుతూ, కర్మాగారం పునరు ద్ధరిస్తే చెరుకు పంటను సాగు చేసేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామని కమిటీ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా సబ్ కమిటీ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి నిజాం చక్కర ఫ్యాక్టరీని తెరిపించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని వెల్లడిం చారు. ఇందులో భాగంగానే క్షేత్రస్థాయి పరిశీలన కోసం సబ్ కమిటీ హాజరు కావడం జరిగిందన్నారు. రైతులు, కార్మికుల శ్రేయస్సు కోసం నిజాం షుగర్స్‌ను తప్పనిసరిగా తెరిపించి, లాభాల బాటలో పయనించేలా స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తామని భరోసా కల్పించారు. రైతులకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ అభిమతమని, ఫ్యాక్టరీ పునరుద్ధరణతో పరిస్థితులు ఎలా ఉంటాయి, ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలేమిటీ అనే అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నామని, అవసరమైతే రైతులను హైదరాబాద్‌కు కూడా పిలిపించి చర్చిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే వ్యవసాయ, పారిశ్రామిక నిపుణులతోనూ చర్చిస్తున్నామని తెలిపారు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, పెట్టుబడి సాయం, వడ్డీ లేని రుణం వర్తింపజేసేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని భరోసా కల్పించారు. ఫ్యాక్టరీని తెరిపించించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అయితే రైతులు క్షేత్రస్థాయిలో నెలకొని ఉండే వాస్తవ పరిస్థితులను తెలుపుతూ పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు. ప్రజలు కోరుకున్న మార్పును చేసి చూపించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీలలో రెండు హామీలైన మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. ఈ నెల 27 న మరో రెండు హామీలైన రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు తరహాలోనే జిల్లాలు, ముఖ్య పట్టణాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్డును నిర్మించే దిశగా ముందుకెళ్తోందన్నారు. దీనివల్ల వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల విస్తృతికి అవకాశం ఏర్పడుతుందని, తద్వారా రైతులతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలకు మెరుగుపడతాయని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా చిన్న పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల స్థాపన కోసం మరో పది రోజుల్లోనే ప్రత్యేక పాలసీని తేనున్నామని మంత్రి వెల్లడించారు. సబ్ కమిటీ భేటీలో నిజాం షుగర్స్ ఎం.డీ డాక్టర్ మక్సూద్, మాజీ ఎమ్మెల్యేలు ఏనుగు రవీందర్ రెడ్డి, ఈరవత్రి అనిల్, మాజీ ఎమ్మెల్సీ అర్కల నర్సారెడ్డి, బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ పద్మశరత్ రెడ్డి, ఆర్డీఓ రాజాగౌడ్, రైతులు, రైతు నాయకులు, కార్మికులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు నిజామాబాద్ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్దకు చేరుకున్న మంత్రి శ్రీధర్ బాబును జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు బొకేలు అందించి స్వాగతం పలికారు. మంత్రి శ్రీధర్ బాబు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

# కేసులను పరిష్కరించేందుకే అదనపు కోర్టులు మంజూరు

**న్యాయవాదులు వృత్తికి వన్నెతేవాలి - న్యాయవాద వృత్తి గౌరవప్రదమైనది - హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే**



**కోదాడ, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** పెండింగ్ కేసులను తగ్గించేందుకే అదనపు కోర్టులను మంజూరు చేస్తున్నామని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే అన్నారు. శనివారం కోదాడ కోర్టులో సబ్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ల కోర్టుల ప్రారంభోత్సవంతోపాటు కోదాడ కోర్టు భవనానికి శంకుస్థాపన చేసి ఆయన మాట్లాడారు. కేసులు పెండింగ్లో ఉంచకుండా సామాన్య మానవునికి సత్వరం న్యాయం జరిగే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని అన్నారు. వివాహ సంబంధాల వివాదాలతో న్యాయం కోసం కోర్టు కోస్తున్న మహిళలను పదేపదే కోర్టులకు తిప్పకుండా సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. న్యాయవాదులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకొని న్యాయవ్యవస్థకు వన్నె తేవాలన్నారు. కోదాడ బార్ అసోసియేషన్ న్యాయవ్యవస్థ ప్రతిష్టతకు చేస్తున్న కృషిని అభినందించారు. హైకోర్టు జడ్జిలు వినోద్ కుమార్ లక్ష్మణ్, విజయ సేనా రెడ్డి, పుల్లా కార్తీక్ లు మాట్లాడుతూ... సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులకు వృత్తి నైపుణ్య విలువలను అందించాలని సూచించారు. భవిష్యత్ తరాలు న్యాయవాద వృత్తిని స్వీకరించే విధంగా ఆదర్శంగా నిలవాలన్నారు అదనపు కోర్టులు కేసుల సత్వర పరిష్కారానికి దోహదపడతాయన్నారు. నూతన భవన నిర్మాణాన్ని కోదాడ బార్ అసోసియేషన్ కాలయాపన చేయకుండా త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. కోదాడలో కోర్టుల భవన నిర్మాణాలు చారితాత్మకంగా నిలవాలన్నారు బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబతిని నాగార్జున మాట్లాడుతూ కోదాడ కోర్టు నిర్భవన నిర్మాణానికి 25 కోట్ల రూపాయలు మంజూరు చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కోదాడ బార్ అసోసియేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కోదాడకు అదనపు కోర్టులు మంజూరు చేయడం తో కక్షిదారులు దూరప్రాంతాలకు వెళ్లకుండా కోదాడలోనే న్యాయం పొందే అవకాశం కలిగిందన్నారు. కోదాడకు అడిషనల్ జిల్లా కోర్టును మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాలుగు దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో రాణిస్తున్న సుధాకర్ రెడ్డి, రాధాకృష్ణమూర్తిలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. జిల్లా జడ్జి రాంగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఎస్పీ రాహుల్ హెగ్డే హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లా నాగేశ్వరరావు ,కొల్లి సత్యనారాయణ, కోదాడ జూనియర్ సివిల్ జడ్జి భవ్య బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ నాయుడు, ప్రధాన కార్యదర్శి సాధు శరత్ బాబు జాయింట్ సెక్రటరీ సీతారామరాజు కోశాధికారి పాష,కార్యదర్శి రాజు, సూర్యాపేట డిఎస్పి రవి కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, మునిసిపల్ కమిషనర్ రమాదేవి సీనియర్ జూనియర్ న్యాయవాదులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

**అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు...**

కోదాడలో అదనపు కోర్టుల ప్రారంభానికి, కోర్టుకు నూతన భవన నిర్మాణ శంకుస్థాపనకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తో పాటు న్యాయమూర్తులులను కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వేదమంత్రాలతో పూర్ణకుంభాలతో వేద పండితుల మంత్రోచ్ఛారణలతో స్వాగతం పలికారు. కోర్టుల ప్రారంభోత్సవం అనంతరం వేదిక వద్ద హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి హైకోర్టు న్యాయమూర్తులకు పుష్పగుచ్చాలు అందజేసి సాదరంగా ఆహ్వానించారు అనంతరం సభ కార్యక్రమాలు ముగిసిన తర్వాత వేదికపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో పాటు న్యాయమూర్తులకు మెమెంటోలు అందజేసి పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ నాయుడు ప్రధాన కార్యదర్శి సాదు శరత్ బాబు కోశాధికారి పాషా, కార్యదర్శి రాజు అసోసియేషన్ సభ్యులు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలకు విరుద్ధంగా డబుల్ బెడ్ రూంలను ఎంపిక

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** గత ప్రభుత్వం తీసుకొచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిజామాబాద్ అర్బన్ కి 2,330 మంజూరు అయితే పూర్తి అయినవి 648 అని వీటి అభ్యర్థుల ఎంపిక కూడా జీవో కు వ్యతిరేకంగా జరిగిందని అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. శనివారం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ధన్ పాల్ విలేఖరులతో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వ జీవో ప్రకారం అర్బన్ లో కేటగిరి ప్రకారం ఎస్సీలకు -17%, ఎస్టీలకు -6%, మైనారిటీ -12% మిగతా వర్గాల వారిని సమానం చేస్తూ దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారికీ కేటాయింపు జరుగాలని కానీ గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా ఒక వర్గానికి 48% కేటాయించి మిగతా వర్గాల ప్రజలను మోసం చేసారని, కేటాయించిన వాటిలో కూడా బిఆర్ఎస్ నాయకుల అనుచరులకు, ఇల్లు ఉన్న వారికే ఇల్లు ఇచ్చారని ఆరోపించారు. జీవో ప్రకారం వార్డ్ సభ పెట్టి అభ్యర్థుల తుది జాబితా విడుదల చేయాలి కానీ అలా జరగలేదని అన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని అన్నారు. వెంటనే అర్హులైన పేదవారిని ఎంపిక చేసి, ఆ ఇళ్లను మరమత్తు చేసి ఇవ్వాలని, దానికి స్పెషల్ ఫండ్ కోటి ఇరవై ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలనీ డిమాండ్ చేసారు. అలాగే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో కోట్ల రూపాయలు వచ్చిన నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని, గత పాలకులు నిధులు స్వాహా చేసి పాలనను గాలికి వదిలేసారని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 కింద 162 కోట్ల రూపాయలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం విడుదల చేసిందని అన్నారు. అలాగే వాటర్ సప్లై కోసం 217 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని తప్పకుండ ఆ నిధులతో త్వరతగాతిన పనులు పూర్తి అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు, టియుఎప్ఐడిసి నిధులు 60 కోట్లు , 61 కోట్ల నిధులు

ఎస్ డిఎఫ్ 100 కోట్లు నిధులు గతంలో మంజూరు అయినవి వాటిని ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేయడం జరిగిందని, మా నియోజకవర్గ అభివృద్ధి కి వెంటనే వాటిని కూడా విడుదల చేయాలనీ జిల్లా ఇంచార్జ్ మంత్రి కి, ముఖ్యమంత్రి కి అసెంబ్లీ లో వినతిపత్రం ద్వారా కోరడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా సరైన మౌలిక సదుపాయలు లేవని వాటికీ కూడా నిధులు మంజూరు చేయాలనీ, వచ్చే విద్య సంవత్సరానికి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సౌకర్యల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మి నారాయణ, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,కార్పొరేటర్ మాస్టర్ శంకర్,మండల అధ్యక్షులు పుట్ట వీరేందర్, గడ్డం రాజు, రోషన్ లాల్ భోర, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సరిపోదా శనివారం.. నాని ఫస్ట్ లుక్





నానిహీరోగా నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకుడు. డి.వి.వి. ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై డి.వి.వి. దానయ్య నిర్మిస్తున్నారు. శనివారం నాని పుట్టినరోజు సంద ర్భంగా ఈ చిత్రం ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. నానికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ నిర్మాణ సంస్థ సమవర్తి.. సమవర్తి అంటూ ఇందులో నాని సూర్య అనే పాత్రలో నటిస్తున్నాడు. 'కోపాలు రకరకాలు. ఒక్కో మనిషిలో ఒక్కోలా ఉంటుంది. కానీ ఆ కోపాన్ని క్రమబద్ధంగా, ఓ పద్దతిగా వారంలో ఒక్కరోజు మాత్రమే చూపించే పిచ్చి నా కొడుకుని చూశారా? నేను చూశా... పేరు సూర్య... రోజు శనివారం' అంటే హీరో పాత్రను ప్రతినాయక పాత్ర పోషిస్తున్న ఎస్.జె.సూర్య పరిచయం చేశారు. గ్లింప్స్‌లో హీరో ఇంట్రడక్షన్ ఇచ్చిన తీరు బావుంది. నాని మాస్‌లుక్‌లో ఆకట్టుకుంటున్నారు. ప్రియాంక ఆరుళ్ మోహన కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజాయ్ సంగీతం అంది స్తున్నారు. చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది.

## ఆపరేషన్ వాలంటైన్ విజయం కోసం వరుణ్ ఎదురుచూపు

విజయం కోసం పరితపిస్తున్న యువనటుల్లో మెగా కుటుంబం నుండి వచ్చిన వరుణ్ తేజ్ ఒకరు. వరుణ్‌కి ఒక మంచి బ్రేక్ వచ్చి చాలా సంవత్సరాలు అయింది. ఐదేళ్ల క్రితం చేసిన 'గద్దలకొండ గణేష్' అనే సినిమా పరవాలేదు బాగానే ఆడింది అని అన్నారు, అంతే ఆ తరువాత వరుణ్ కొన్ని సినిమాలు చేసినా విజయం మాత్రం వరించలేదు. ఆ సినిమా తరువాత పాండెమిక్ రావటం, కొంచెం విరామం తీసుకోవటం జరిగింది. 'గద్దలకొండ గణేష్' చేసిన మూడేళ్ళ తరువాత 'ఘని' అని బాక్సింగ్ నేపథ్యంలో వచ్చిన సినిమా చేశారు, కానీ అది తీవ్ర నిరాశే మిగిల్చింది. విడుదలైన రెండో రోజుకే ఆ సినిమాని కొన్ని థియేటర్స్ నుండి తీసేసారు. ఆ తరువాత వరుణ్ ఎక్కువ సినిమాలు ఒప్పుకోలేదు అనే చెప్పాలి. ఆ తరువాత వచ్చిన 'ఈ3: ఫన్ అండ్ ఫ్రస్టేషన్' ముందు వచ్చిన 'ఎఫ్ 2' కి సీక్వెల్ గా వచ్చింది. ఇందులో వెంకటేష్ ఇంకో కథానాయకుడిగా వేశారు, కానీ ఈ సినిమా మొదటి సినిమా అంత విజయం సాధించలేదనే చెప్పాలి. గత సవంత్సరం 'గాండీవధారి అర్జున' అనే గూఢచారి, యాక్షన్ నేపధ్యం వున్న సినిమా చేశారు. ప్రవీణ్ సత్తారు దీనికి దర్శకుడు. అయినా ఈ సినిమా కూడా డిజాస్టర్‌గా నిలిచింది. గత సంవత్సరం తన సహచరి నటి లావణ్య త్రిపాఠి ని వివాహం చేసుకున్నారు. ఇప్పుడు 'ఆపరేషన్ వాలెంటైన్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఇది తెలుగు, హిందీ భాషల్లో విడుదలవుతోంది. ఇది ఎయిర్ ఫోర్స్ నేపథ్యంలో కొన్ని నిజ సంఘటనల ఆధారంగా మలిచిన చిత్రం అని చెపుతున్నారు. దీనికి హిందీ దర్శకుడు శక్తి ప్రతాప్ సింగ్ హడ దర్శకత్వం వహించారు. అయితే ఇది మరి తెలుగు ప్రేక్షకులకు ఆసక్తికరంగా ఉంటుందా అని ఒక చిన్న సందేహం అని పరిశ్రమలో టాక్. అలాగే ఈ సినిమా వార్ నేపధ్యం కూడా ఉంటుంది అని చెపుతున్నారు. ఇలాంటి నేపధ్యం వుండే సినిమాలు తీసేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి, ఇంతకు ముందు వరుణ్ తేజ్ 'అంతరిక్షం' అనే సినిమా ఒకటి చేశారు. అదీ కాకుండా ఈమధ్య పాన్ ఇండియా కథలంటూ తెలుగు నటులు చాలామంది ప్రయత్నాలు చేశారు, ఈ సినిమా మార్చి 1 న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమాకి ప్రచారాలు కూడా బాగానే చేస్తున్న వరుణ్ తేజ్ కి ఇప్పుడు ఒక మంచి విజయం కావాలి, అందుకోసం ఎదురుచూస్తున్నారు, ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' అతనికి ఆ బ్రేక్ ఇస్తుందని ఆశిద్దాం!


# అదరగొట్టిన సమంత


టాలీవుడ్ అగ్ర హీరోయిన్ సమంత మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తరుచూ తన రొటీన్ లైఫ్ ఫొటోలను అభిమానులతో పంచుకునే సమంత తాజాగా విడుదల చేసిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో పెద్ద రచ్చనే లేపుతున్నాయి. ప్రస్తుతం మలేసియాలో ఓ గ్రాండ్ రిసార్ట్‌లో వేకేషన్ ఎంజాయ్ చేస్తున్న సమంత అక్కడ ఓ చిన్న పాండ్‌లో బికీనిలో స్విమ్ చేస్తూ దిగిన ఫొటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయగా క్షణాల్లోనే తెగ వైరల్‌గా మారాయి. దీంతో చాలామంది హాలీడేస్ ఎంజాయ్ చేయండి అంటూ కామెంట్స్ పెడుతుండగా మరికొందరు సమంత ఏంటి విడాకుల తర్వాత రోజురోజుకు గ్లామర్ డోస్ పెంచుతుందంటూ నోరెళ్ల బెడుతున్నారు. ఇదిలాఉండగా అనారోగ్య సమస్యలతో ట్రీట్మెంట్ తీసుకున్న సమంత ప్రస్తుతం బయటి దేశాల్లో ఎక్కువగా గడుపుతూ విశ్రాంతి తీసుకుంటుంది. ఇక ఆమె తాజాగా నటించిన బాలీవుడ్ వెబ్ సిరీస్ సిటాడెల్ త్వరలో విడుదల కానుంది.



# ముగ్గురు భామల క్రూ

బాలీవుడ్ భామలు టబు, కరీనా కపూర్ ఖాన్, నేషనల్ అవార్డు విన్నర్ కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'క్రూ'. లూట్‌కేస్' ఫేమ్ రాజేష్ కృష్ణన్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను ఏక్తాకపూర్, రియాకపూర్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను మార్చి 29న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ముగ్గురు ఎయిర్ హోస్టెస్ గెటప్‌లో కనిపిస్తున్నారు. టబుతో ప్రమాదం అని, కరీనాను దొంగ అని, కృతి సనన్‌ను నకిలీ అని పోస్టర్స్‌కు క్యాప్షన్ ఇవ్వడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఎయిర్‌హోస్టెస్‌గా పనిచేస్తున్న ముగ్గురు మహిళల జీవితం ఆధారంగా రూపొందుతున్న చిత్రమిది. ఇక ఈ చిత్రంలో పంజాబీ యాక్టర్ దిల్జిజ్ దోసాంజ్, కపిల్ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.





సినిమా నినాదం



# టిల్లుస్క్వేర్‌లో అనుపమ అందాల ఆరబోత

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ అనుపమ పరమేశ్వరన్ హీరోహీరోయిన్లుగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తోన్న చిత్రం 'టిల్లు స్క్వేర్' మల్లిక్‌రామ్ దర్శకుడు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ సినిమా ఓటీటీ రైట్స్ రికార్డ్ ప్రైస్‌కు అమ్ముడయినట్లుగా తెలుస్తోంది. నెట్‌ఫ్లిక్స్ సంస్థ ఈ సినిమా ఓటీటీ హక్కులను రూ. 35 కోట్లకు సొంతం చేసుకున్నట్లుగా టాలీవుడ్ సర్కిల్స్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. ఇది నిజమైతే మాత్రం ఈ మధ్యకాలంలో ఏ యంగ్ హీరోకి లేని రికార్డ్‌ను సిద్ధు జొన్నలగడ్డ క్రియేట్ చేసినట్లే. ఎలా అంటే, ఈ మధ్య కాలంలో ఏ కుర్ర హీరో చిత్రానికీ ఈ రేంజ్‌లో హక్కులు అమ్ముడవలేదు. 'డీజే టిల్లు' సక్సెస్ తర్వాత వస్తున్న ఈ సీక్వెల్‌పై మంచి అంచనాలు అయితే ఉన్నాయి కానీ.. ఈ రేంజ్‌లో ఓటీటీ హక్కులు అమ్ముడవుతాయని మాత్రం ఎవరూ ఊహించి ఉండరు. అందుకు కారణం మాత్రం అనుపమ అందాలే అని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు పక్కింటి అమ్మాయిలా కనిపించిన అనుపమ.. ఈ సినిమా విషయంలో మాత్రం ఓ రేంజ్‌లో రెచ్చిపోయి కనిపిస్తోంది. ప్రేమికుల రోజున విడుదలైన ట్రైలర్‌లో ఆ విషయం స్పష్టంగా తెలిసిపోయింది. ట్రైలర్ తర్వాత ఈ సినిమా స్వరూపమే మారిపోయింది. అది ఇలా హక్కుల రూపంలో కనిపిస్తోంది. సిద్ధు జొన్నలగడ్డ కూడా తనదైన నటనతో మరోసారి సినిమాపై అంచనాలను పెంచేశారు. ట్రైలర్‌లో ఆయన చెప్పే ఒక్కో డైలాగ్.. కిర్రాక్ అన్నట్లుగా ఉంది. మొత్తంగా అయితే.. ఓటీటీ రైట్స్‌తో 'టిల్లు స్క్వేర్' మరోసారి వార్తలలో వైరల్ అవుతోంది. మార్చి 29న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మరి ట్రైలర్‌తో ఇంత హీట్ పుట్టించిన అనుపమ.. సినిమాలో ఇంకేం చేసి ఉంటుందో తెలియాలంటే మాత్రం.. మార్చి 29 వరకు వెయిట్ చేయక తప్పదు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741